

పసుపు మనకు
కొత్త పంట కాదు

# అఖండ భూమి

AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య సంచలన దినపత్రిక



పీపీపీ విధానంపై
వైసీపీ ధ్వంద వైఖరి

సంపుటి : 03 సంచిక : 305 ఎడిటర్ : ఈశ్వరయ్య పేజీలు : 08, శుక్రవారం 19-12-2025 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,


### నా దృష్టికి వచ్చింది..

# వెంటనే పరిష్కరిస్తాం

**భారతీయ ఇంజనీరింగ్ పట్ల గర్వంగా ఉంది**

ప్రైవేట్ విద్యాసంస్థలకు నిబంధనల సడలింపు

ఐదేళ్లకు ఒకసారి ఫైర్ ఎన్‌వోసీ సరిపోతుంది

ఇకపై పదేళ్లకు ఒకసారి స్కూల్స్ రెన్యూవల్

పాదయాత్ర హామీని నెరవేర్చిన మంత్రి లోకేశ్



ఇటీవల కాలంలో తెలుగురాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలు సింగిల్ డిజిట్‌కు పడిపోతున్నాయి. మిగతా 2లో

## డీఎంకే ఒక దుష్ట శక్తి



కరూర్ తొక్కిసలాట తర్వాత తమిళనాడులో విజయ్ తొలి సభ

స్టాలిన్ సర్కారుపై, శాంతిభద్రతల అంశంపై తీవ్ర విమర్శలు

భారీ భద్రత నడుమ ఈరోడ్‌లో విజయ్ బహిరంగ సభ

తమిళనాడు రాజకీయాల్లో వేడి రాజుకుంది. నటుడు, రాజకీయ నాయకుడు విజయ్.. అధికార డీఎంకే ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. మిగతా 2లో

### అది మా సంకల్పం..

# ప్రైవేట్ పరం చేయొద్దు

**ఇది పీపీపీ కాదు.. పెద్ద స్కామ్: సజ్జల**

రాష్ట్రంలో 17 మెడికల్ కాలేజీల ఏర్పాటు వైఎస్ జగన్ విజన్ అని వైసీపీ నేత సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు.

పేదలకు మేలు చేయాలని మెడికల్ కాలేజీ ఏర్పాటుకు శ్రీకారం చుట్టారని తెలిపారు.

నాలుగు మెడికల్ కాలేజీలు పూర్తి అయ్యాయని, మిగిలినవి నిర్మాణ దశలో ఉన్నాయని తెలిపారు.




రాష్ట్రంలో 17 మెడికల్ కాలేజీల ఏర్పాటు వైఎస్ జగన్ విజన్ అని వైసీపీ నేత సజ్జల మిగతా 2లో

## స్పీకర్ నిర్ణయం రాజ్యాంగ హత్య



- ఫిరాయింపు ఎమ్మెల్యేలపై శాసన సభ స్పీకర్ ప్రసాద్ కుమార్ తీసుకున్న నిర్ణయం రాజ్యాంగ హత్య, ప్రజాస్వామ్య హత్య అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు.
- రాజ్యాంగాన్ని కాపాడుతామని పదే పదే చెప్పుకునే కాంగ్రెస్ ప్రస్తుతం రాజ్యాంగ వ్యవస్థ అయిన స్పీకర్‌ను కూడా ప్రభావితం చేసి, రాజ్యాంగబద్ధంగా నిర్ణయం తీసుకోకుండా చేసిందన్నారు.
- ఒక ప్రకటనలో పేర్కొంటూ పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టాన్ని తీసుకువచ్చింది కాంగ్రెస్ పార్టీయేనని ఆ చట్టానికి రాజ్యాంగానికీ గౌరవం ఇవ్వకుండా వ్యవహరిస్తోందన్నారు.

ఫిరాయింపు ఎమ్మెల్యేలపై శాసన సభ స్పీకర్ ప్రసాద్ కుమార్ తీసుకున్న నిర్ణయం మిగతా 2లో

బీఆర్ఎస్ పార్టీ గుర్తుపై గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యేలపై విచారణ చేపట్టిన స్పీకర్ ప్రసాద్ కుమార్ ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా తీర్పును వెలువరించడం దురదృష్టకరమని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు.

పది మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరినట్లుగా స్పష్టమైన ఆధారాలు ఉన్నా పార్టీ మారలేదని స్పీకర్ చెప్పడం విచారకరమని అన్నారు.

భారత రాజ్యాంగం, చట్టాలపై కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు ఏమాత్రం గౌరవం లేదన్నారు.

నాడు బీఆర్ఎస్.. నేడు కాంగ్రెస్ పార్టీలు ఫిరాయింపు చట్టానికి నిలువునా తూట్లు పొడిచాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.

రాహుల్ గాంధీకి రాజ్యాంగంపై గౌరవం ఉంటే ఎమ్మెల్యేలపై అనర్హత వేయాలన్నారు.

అదేవిధంగా స్పీకర్ చట్టబద్ధంగా నిర్ణయం తీసుకోవాలని కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు.

తెలంగాణకు విద్యుత్ ఉత్పత్తి విషయంలో అన్ని రకాలుగా సహకరించేందుకు కేంద్రం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు.

విద్యుత్ రంగంపై రాష్ట్ర ప్రభుత్వం శ్వేత పత్రాన్ని విడుదల చేసిందని.. రూ.30 వేల కోట్లకు పైగా అప్పు ఉందని చెప్పారని కేంద్రమంత్రి తెలిపారు.

### ఆధారాలు ఉన్నా పార్టీ

# మారలేదనడం ఘోరం

**మీ బడ్జెట్ విద్యుత్ బకాయిలకు కూడా సరిపోదు**

**గత, ప్రస్తుత ప్రభుత్వాల అప్పులు తడిసి మోపెడయ్యాయి**

**విద్యుత్ డిమాండ్ రోజు రోజుకు పెరుగుతోంది**




ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ.. పది మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరినట్లుగా స్పష్టమైన ఆధారాలు ఉన్నా పార్టీ మారలేదని స్పీకర్ చెప్పడం విచారకరమని అన్నారు. భారత రాజ్యాంగం, చట్టాలపై కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు ఏమాత్రం గౌరవం లేదన్నారు. నాడు బీఆర్ఎస్.. నేడు కాంగ్రెస్

బీఆర్ఎస్ పార్టీ గుర్తుపై గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యేలపై విచారణ చేపట్టిన స్పీకర్ ప్రసాద్ కుమార్ ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా తీర్పును వెలువరించడం దురదృష్టకరమని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు.ఆయన పార్టీలు ఫిరాయింపు చట్టానికి నిలువునా తూట్లు పొడిచాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీకి రాజ్యాంగంపై గౌరవం ఉంటే మిగతా 2లో

## రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమే



- రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ విమర్శించారు.
- ఈ ప్రభుత్వంతో రాష్ట్ర ప్రజలు విసిగిపోయారని మండిపడ్డారు.
- మహబూబ్‌నగర్‌లో పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచ్, వార్డు మెంబర్లను మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డితో కలిసి ఆయన సన్మానించారు.

రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ విమర్శించారు. ఈ ప్రభుత్వంతో రాష్ట్ర ప్రజలు విసిగిపోయారని మండిపడ్డారు. మహబూబ్‌నగర్‌లో మిగతా 2లో

## గడ్డు దశ ముగిసింది.. కార్యకలాపాలు యథాతథం

తిరిగి సాధారణ స్థితికి ఇండిగో కార్యకలాపాలు

రోజుకు 2,200 విమాన సర్వీసులు నడుపుతున్నట్లు ప్రకటన

గడ్డు కాలం ముగిసిందని తెలిపిన సీఈఓ పీటర్ ఎల్బర్స్

పునర్నిర్మాణంపై దృష్టి సారిస్తామని వెల్లడి



దేశీయ విమానయాన సంస్థ ఇండిగో కార్యకలాపాలు తిరిగి సాధారణ స్థితికి చేరుకున్నాయని, సంస్థ ఎదుర్కొన్న గడ్డు దశ ముగిసిందని సీఈఓ పీటర్ ఎల్బర్స్ గురువారం ప్రకటించారు. ప్రస్తుతం రోజుకు మిగతా 2లో

## ఉగ్రవాద శక్తులపై పోరాటానికి అన్ని దేశాలు కలిసి రావాలి

ప్రపంచమంతా ఏకమై ర్యాడికల్ ఇస్లామిక్ ఉగ్రవాదంపై పోరాడాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పిలుపునిచ్చారు.



ప్రపంచమంతా ఏకమై ర్యాడికల్ ఇస్లామిక్ ఉగ్రవాదంపై పోరాడాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పిలుపునిచ్చారు. వైట్‌హౌస్‌లో జరిగిన యూదుల పండుగ మిగతా 2లో

## పాక్ మరో దుశ్చర్య.. 40 ఏళ్ల ఆఫ్ఘన్ శిబిరాల మూసివేత

పాకిస్తాన్ ప్రభుత్వం ఆఫ్ఘన్ శరణార్థులపై ఉక్కుపాదం మోపింది.



పెషావర్: పాకిస్తాన్ ప్రభుత్వం ఆఫ్ఘన్ శరణార్థులపై ఉక్కుపాదం మోపింది. గత నాలుగు దశాబ్దాలుగా ఆఫ్ఘన్ శరణార్థులకు ఆశ్రయమిస్తున్న 42 శరణార్థి శిబిరాలను మూసివేస్తున్నట్లు ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్స్ అధికారికంగా ప్రకటించింది. 1979లో సోవియట్ యూనియన్.. ఆఫ్ఘనిస్తాన్‌పై దాడి చేసిన మిగతా 2లో

### పోలవరం.. మళ్లీ అదే

## తప్పు చేస్తున్న చంద్రబాబు!



- కూటమి ప్రభుత్వంలో కూడా పోలవరం పరిస్థితి మారలేదన్న ఉండవల్లి
- సీఎం, మంత్రుల పర్యటనలతో పనుల్లో జాప్యం జరుగుతోందని వ్యాఖ్య
- విఫలమైన కంపెనీకే మళ్ళీ దయాధ్రం వాల్ పనులు అప్పగించారని విమర్శ

కూటమి ప్రభుత్వంలో పోలవరం పనులు నత్తనడకనే సాగుతున్నాయని మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ అన్నారు. సీఎం చంద్రబాబు, మంత్రులు తరచూ అక్కడ మిగతా 2లో

కూటమి ప్రభుత్వ లక్ష్యాల సాధనకు కలెక్టర్లు నిబద్ధతతో పనిచేయాలన్న పవన్

గిరిజన గ్రామాలకు రహదారి కల్పించే 'అడవి తల్లి బాట'కు అధిక ప్రాధాన్యం

'పల్లె పండుగ 1.0' ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో వేల కిలోమీటర్ల రోడ్ల నిర్మాణం

పంచాయతీరాజ్ సిబ్బంది శిక్షణలో దేశంలోనే ఏపీకి ప్రథమ స్థానం

చంద్రబాబుకు ప్రతిష్టాత్మక బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్' పురస్కారం

ది ఎకనామిక్ టైమ్స్ అవార్డుపై అభినందనలు తెలిపిన పవన్ కల్యాణ్

చంద్రబాబును దార్శనిక నేతగా అభివర్ణించిన ఏపీ డిప్యూటీ సీఎం

ప్రముఖ ఆంగ్ల దినపత్రిక 'ది ఎకనామిక్ టైమ్స్' అందించే ప్రతిష్ఠాత్మక 'బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్' పురస్కారం ఏపీ సీఎం చంద్రబాబుకు లభించడం పట్ల డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హర్షం వ్యక్తం చేశారు.

చంద్రబాబుకు ఆయన హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

చంద్రబాబును ఒక దార్శనిక నేతగా పవన్ కల్యాణ్ అభివర్ణించారు.

### చంద్రబాబుకి పురస్కారం..

# రాష్ట్రానికి గర్వ కారణం

**స్వచ్ఛ రథం సత్ఫలితాలనిస్తోంది**

**ఆయన కృషితోనే స్వర్ణాంధ్ర 2047 సాధ్యం**

**ఉపాధి హామీ పథకం ద్వారా లక్షలాది కుటుంబాలకు ఆర్థిక చేయూత**




రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించడం, ఐటీ, గ్రీన్ ఎనర్జీ రంగాలను ప్రోత్సహించడం, పాలనలో సంస్కరణలు తీసుకురావడంలో ఆయన చూపిన చొరవ, కృషి ఎంతో స్ఫూర్తిదాయకమని కొనియాడారు.

ప్రముఖ ఆంగ్ల దినపత్రిక 'ది ఎకనామిక్ టైమ్స్' అందించే ప్రతిష్ఠాత్మక 'బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్' పురస్కారం ఏపీ సీఎం చంద్రబాబుకు లభించడం పట్ల మిగతా 2లో

### అందుకే మేయర్‌పై

## అవిశ్వాస తీర్మానం పెట్టాం



- సంఖ్యా బలం ఉండటంతో మేయర్ స్రవంతిపై అవిశ్వాస తీర్మానం పెట్టామని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తెలిపారు.
- గురువారం నాడు మున్సిపల్ కార్పొరేషన్ ఇన్‌ఛార్జ్ మేయర్‌గా డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ బాధ్యతలు చేపట్టారు.

సంఖ్యా బలం ఉండటంతో మేయర్ స్రవంతిపై అవిశ్వాస తీర్మానం పెట్టామని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తెలిపారు. గురువారం నాడు మున్సిపల్ కార్పొరేషన్ ఇన్‌ఛార్జ్ మేయర్‌గా మిగతా 2లో

## గడ్డు దశ ముగిసింది.. కార్యకలాపాలు యథాతథం

2,200 విమాన సర్వీసులను పునరుద్ధరించినట్లు ఆయన ఒక వీడియో సందేశంలో వెల్లడించారు. ఇటీవల విమాన సర్వీసుల్లో ఏర్పడిన అంతరాయాల నుంచి సంస్థ పూర్తిగా కోలుకుందని స్పష్టం చేశారు.ఈ క్లిష్ట సమయంలో ఇండిగో బృందాలు ఐక్యంగా నిలిచి, కార్యకలాపాలను తిరిగి గాడిలో పెట్టేందుకు ఎంతో కృషి చేశాయని పీటర్ ఎల్బర్స్ ప్రశంసించారు. పైలట్లు, క్యాబిన్ సిబ్బంది, ఎయిర్‌పోర్ట్ సిబ్బంది, కస్టమర్ సర్వీస్ విభాగాలతో పాటు ప్రతి ఒక్కరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఇంత తక్కువ సమయంలోనే సమస్యలను అధిగమించడం తమ బృంద స్ఫూర్తికి నిదర్శనమని అన్నారు.ప్రస్తుతం తాము మూడు కీలక అంశాలపై దృష్టి సారించామని సీఈఓ వివరించారు. భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా చూడటం, సమస్యకు గల మూల కారణాలను విశ్లేషించడం, వ్యవస్థలను పునర్నిర్మించి మరింత పటిష్ఠంగా మారడంపై పనిచేస్తున్నట్లు తెలిపారు. ఈ ఘటనపై వస్తున్న వదంతులను నమ్మవద్దని, ఉద్యోగులందరూ తమ విధులను ప్రశాంతంగా నిర్వర్తించాలని కోరారు.సమస్యపై సమగ్ర విశ్లేషణ కోసం బోర్డు ఒక బయటి ఏవియేషన్ నిపుణుడిని నియమించిందని ఎల్బర్స్ వెల్లడించారు. ప్రపంచంలోని ఇతర పెద్ద విమానయాన సంస్థలు కూడా ఇలాంటి సవాళ్లను ఎదుర్కొన్నాయని, వారి అనుభవాల నుంచి పాఠాలు నేర్చుకుని ఇండిగోను మరింత బలోపేతం చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఉద్యోగుల అభిప్రాయాలను తెలుసుకునేందుకు తాను, ఇతర ఉన్నతాధికారులు దేశవ్యాప్తంగా పర్యటిస్తామని తెలిపారు.

## ఉగ్రవాద శక్తులపై పోరాటానికి అన్ని దేశాలు కలిసి రావాలి

'హనుక్కా' వేడుకల్లో పాల్గొన్న ట్రంప్..ఇటీవల ఆస్ట్రేలియాలో యూదులపై కాల్పులు జరిపిన ఘటనపై సంతాపం తెలిపారు. 'దుర్మార్గమైన రాడికల్ ఇస్లామిక్ ఉగ్రవాదానికి వ్యతిరేకంగా అన్ని దేశాలు కలిసి ఐక్యంగా నిలబడాలి. మేం అదే చేస్తున్నాం' అని ఆయన చెప్పారు. తాను ఎప్పుడూ యూదులకు స్నేహితుడిగానే ఉంటానని ఆయన హామీ ఇచ్చారు.యూఎస్ కాంగ్రెస్ ఇటీవల కాలంలో యాంటీ-సెమిటిక్‌గా మారుతోందంటూ పరోక్షంగా ఇల్హాన్ ఒమర్ తదితరులపై విమర్శలు చేశారు. వీళ్లంతా యూదులను ద్వేషిస్తారని, ఈ పరిస్థితి మరింత దారుణంగా మారుతోందని, సెనేట్‌లో పరిస్థితి అంత దిగజారకున్నా.. అది కూడా మారుతోందని ఆందోళన వ్యక్తంచేశారు.

## పాక్ మరో దుశ్చర్య.. 40 ఏళ్ల ఆఫ్ఘన్ శిబిరాల మూసివేత

దరిమిలా లక్షలాది మంది శరణార్థులు పాకిస్తాన్‌కు వలస వచ్చారు. సరిహద్దు ప్రాంతమైన ఖైబర్ పఖ్తూన్ఖ్వా దశాబ్దాలుగా ఈ వలసదారులకు ప్రధాన ఆశ్రయ కేంద్రంగా ఉంటూ వస్తోంది.దాదాపు 45 ఏళ్ల చరిత్ర కలిగిన ఈ శిబిరాలను మూసివేయడం వెనుక నిర్దిష్టమైన లక్ష్యాలు ఉన్నాయని అధికారులు వెల్లడించారు. ప్రావిన్స్‌లో శరణార్థుల నివాస వ్యవస్థను, రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తిస్థాయిలో క్రమబద్ధీకరించడమే ఈ నిర్ణయంలోని ప్రధాన ఉద్దేశ్యం. ఈ క్రమంలో చట్టవిరుద్ధంగా, ఎటువంటి పత్రాలు లేకుండా నివసిస్తున్న వారిని గుర్తించి, శిబిరాల నుంచి తొలగించే ప్రక్రియను వేగవంతం చేయాలని ప్రభుత్వం భావిస్తోంది.శిబిరాల మూసివేత ప్రక్రియను ప్రభుత్వం అత్యంత వ్యూహాత్మకంగా రెండు దశల్లో నిర్వహించనున్నట్లు అధికారిక వర్గాలు పేర్కొన్నాయి. మొదటి దశలో భాగంగా వలసదారుల వివరాలను సేకరించి, రెండో దశలో శిబిరాల ఖాళీ ప్రక్రియను పూర్తి చేసేలా తెలుస్తోంది. అయితే, దశాబ్దాలుగా అక్కడ నివసిస్తున్న వారికి ఈ హఠాత్ నిర్ణయం పెను సవాలుగా మారింది. క్రమబద్ధీకరణ పేరుతో తీసుకున్న ఈ చర్యలు ఇప్పుడు అంతర్జాతీయ స్థాయిలో చర్చనీయాంశమయ్యాయి.మరోవైపు ఈ నిర్ణయం పట్ల అంతర్జాతీయ సహాయ సంస్థలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. శిబిరాల మూసివేత కారణంగా నిరాశ్రయులయ్యే వారికి తక్షణ సహాయం అందించాల్సిన అవసరం ఉందని ఈ సంస్థలు పేర్కొంటున్నాయి. క్షేత్రస్థాయిలో ఉన్న పరిస్థితులను గమనిస్తే, శరణార్థుల పునరావాసం, కనీస అవసరాల విషయంలో తక్షణ చర్యలు తీసుకోకపోతే మానవతా సంక్షోభం ఏర్పడే అవకాశం ఉందని పలు స్వచ్ఛంద సంస్థలు హెచ్చరిస్తున్నాయి.

## స్పీకర్ నిర్ణయం రాజ్యాంగ హత్య

రాజ్యాంగ హత్య, ప్రజాస్వామ్య హత్య అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు.రాజ్యాంగాన్ని కాపాడుతామని పదే పదే చెప్పుకునే కాంగ్రెస్ ప్రస్తుతం రాజ్యాంగ వ్యవస్థ అయిన స్పీకర్‌ను కూడా ప్రభావితం చేసి, రాజ్యాంగబద్ధంగా నిర్ణయం తీసుకోకుండా చేసిందన్నారు.ఒక ప్రకటనలో పేర్కొంటూ పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టాన్ని తీసుకువచ్చింది కాంగ్రెస్ పార్టీయేనిని ఆ చట్టానికి రాజ్యాంగానికీ గౌరవం ఇవ్వకుండా వ్యవహరిస్తోందన్నారు. చేతుల్లో రాజ్యాంగ పుస్తకాన్ని పట్టుకుని దేశమంతా తిరుగుతున్న నాయకులే, రాజ్యాంగానికి కట్టుబడి ఉండాల్సిన స్పీకర్‌పై ప్రభావం చూపి ఈ తరహా నిర్ణయం తీసుకునేలా చేశారని ఆరోపించారు. స్పీకర్ పదవి స్వతంత్రంగా, రాజ్యాంగబద్ధంగా పనిచేయాల్సిన పదవి అన్నారు.

## రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమే

పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచ్, వార్డు మెంబర్లను మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డితో కలిసి ఆయన సన్మానించారు. అనంతరం మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నపుడు కాంగ్రెస్ పార్టీ ఒకటి, రెండు మించి సర్పంచ్ స్థానాలను గెలవ లేదన్నారు.తమ పార్టీ అభ్యర్థులకు సింబల్ ఉంటే అధిక స్థానాలు కైవసం చేసుకునే వాళ్లమని చెప్పారు. గ్రామాలకు వచ్చే నిధులు ఎవ్వరు ఆపలేరని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులు ఓటమి పాలయ్యే సరికి.. ఆ పార్టీ ఎమ్మెల్యేలు బెదిరింపులకు దిగారన్నారు. ఎమ్మెల్యేలు చెప్పే మాటలు అబద్ధమని పేర్కొన్నారు.రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ఆయన జోస్యం చెప్పారు.

## పోలవరం.. మళ్లీ అదే తప్పు చేస్తున్న చంద్రబాబు!

పర్యటిస్తుండడం వల్ల మొత్తం అధికార యంత్రాగం వాళ్ల చుట్టే తిరుగుతోందని.. తద్వారా పనులు త్వరగతిన సాగడం లేదని ఆయన అభిప్రాయపడ్డారు. రాజమండ్రిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఉండవల్లి మాట్లాడుతూ.. పోలవరంలో డయాగ్రమ్ వాల్ మళ్ళీ కడుతున్నారు. పనులు ఎలా జరుగుతున్నాయో మీడియం తీసుకెళ్లి చూపించాలి అనుకున్నాను. కాఫర్ డ్యామ్ ఫెయిల్యూర్‌కు గత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి సంబంధమే లేదు. తెలుగు దేశం హయాంలో జరిగిన తప్పు వల్లే దయాఫ్రమ్ వాల్ కొట్టుకుపోయిందని జగన్ స్పష్టం చేశారు. రూ.440 కోట్ల దయాఫ్రమ్ వాల్ ఫెయిల్ అయినా కూడా అదే కంపెనీ మళ్లీ పనులు చేస్తోంది.. ఇప్పుడు రూ.990 కోట్లతో అదే బావర్ కంపెనీ కొత్త డయాఫ్రమ్ వాల్ కడుతోంది. దీనిపై ఎందుకు ఎంక్వయిరీ జరగడం లేదు. పోలవరానికి సంబంధించి ప్యానల్ అఫ్ ఎక్స్‌పర్ట్స్(%ూాజు%) ఇచ్చిన రిపోర్ట్ ఎక్కడ ఉంది?. అసలు ఆ కమిటీ ఇచ్చిన నివేదికలో ఏముంది??.. రైట్ టు ఇన్ఫర్మేషన్ లో ప్రభుత్వాన్ని అడిగితే కాపీ రైట్ వర్తిస్తుందని చెప్పటం దారుణం. వాల్ కొట్టుకుపోవడం మానవ తప్పిదమా?.. ఫ్లడ్ భారీగా రావటం వల్ల జరిగిన సమస్యా? అనే విషయాన్ని స్పష్టం చేయాలి. ధయాఫ్రం వాల్ మళ్ళీ కడుతున్నారు.. ఇదే ప్రమాదం ఎదురైతే ఏం చేస్తారో స్పష్టం చేయాలి. పోలవరంలో తరచూ చంద్రబాబు, మంత్రులు చేసే విజిట్లు వల్ల పనులు త్వరితగతిన సాగడం లేదనిపిస్తోంది. మొత్తం యంత్రాంగం అంతా వీరి చుట్టూనే తిరుగుతోంది. గత పుష్కరాల్లో జనం చనిపోవటానికి ముహూర్తం మూఢనమ్మకమే కారణమని కమిషన్ చెప్పేసింది. అప్పట్లో టిడిపితో బీజేపీ కలిసి ఉండటం వల్ల ఏం మాట్లాడలేదు. ముహూర్తం మూఢనమ్మకమా?.. అదే అనుకుంటే అన్ని మూఢనమ్మకాలే!" అని ఉండవల్లి అన్నారు.

## అందుకే మేయర్‌పై అవిశ్వాస తీర్మానం పెట్టాం

డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా రూప్‌కుమార్‌కు ఎమ్మెల్యే కోటంరెడ్డి, కార్పొరేటర్లు, నేతలు అభినందనలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అవిశ్వాసం పెట్టిన తర్వాత స్రవంతి రాజీనామా చేశారని.. రాజీనామాను ప్రభుత్వం ఆమోదించిందని తెలిపారు. కౌన్సిల్ మీటింగ్‌లో కూడా సభ్యులు ఆమె రాజీనామాను ఆమోదించారన్నారు.కొత్త మేయర్ వచ్చే వరకు ఇన్‌ఛార్జి మేయర్‌గా రూప్ కుమార్ ఉంటారని... ఆయన కార్పొరేషన్‌ను అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలని కోరారు. రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో నూటికి నూరు శాతం గెలిచేలా పనిచేస్తామని ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

## పసుపు మనకు కొత్త పంట కాదు

దేశంలో పండే పసుపును ప్రపంచ మార్కెట్లలో పోటీ పడే స్థాయికి తీసుకెళ్లేందుకు సమిష్టి చర్యలు అవసరమని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.హైదరాబాద్‌లో **CII** తెలంగాణ మరియు నేషనల్ టర్మరిక్ బోర్డు సంయుక్తంగా నిర్వహించిన టర్మరిక్ వాల్యు చైన్ సమ్మిట్ – 2025లో పాల్గొన్న మంత్రి, పసుపు రైతుల సంక్షేమం, విలువ జోడింపు, ఎగుమతుల అవకాశాలపై విస్తృతంగా మాట్లాడారు.ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన **Telangana Rising Global Summit** లో **Agri Vision** 2047ను ప్రకటించిన విషయాన్ని మంత్రి ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఈ విజన్‌లో వ్యవసాయాన్ని కేవలం సంక్షేమ రంగంగా కాకుండా, రాష్ట్ర ఆర్థిక వృద్ధికి ప్రధాన ఇంజన్‌గా చూస్తున్నామని తెలిపారు.

## పీపీపీ విధానంపై వైసీపీ ద్వంద వైఖరి

అమరావతి : ప్రభుత్వ మెడికల్ కళాశాలలను పీపీపీ ( పబ్లిక్, ప్రైవేట్, పార్టనర్‌షిప్) విధానంలో కొనసాగించాలని నాడు పార్లమెంట్ కమిటీలో సంతకాలు చేసిన వైసీపీ సభ్యులు నేడు వ్యతిరేకిస్తున్నారని టీడీపీ నాయకుడు పట్టాభిరామ్ మండిపడ్డారు. గురువారం మంగళగిరి టీడీపీ కార్యాలయంలో మీడియా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా పీపీపీ విధానానికి మద్దతు తెలుపుతూ కమిటీలో పలు జాతీయ పార్టీలతో పాటు వైసీపీ సభ్యులు గురుమూర్తి కూడా విషయాన్ని ఆయన స్క్రీన్‌లో ప్రదర్శించారు. పట్టాభిరామ్ మాట్లాడుతూ అధికారంలో ఉన్నప్పుడు ఒకమాట లేనప్పుడు మరో మాట మాట్లాడడం జగన్‌కు అలవాటుగా మారిందని దుయ్యబట్టారు.17 మెడికల్ కళాశాల నిర్మాణానికి సుమారు 8 వేల కోట్లు మంజూరు చేశారని, దురదృష్టవ శాత్తు ప్రభుత్వం కోల్పోవడంతో ఆ నిధులు కాజేయడానికి అవకాశం లేకపోవడంతో కూటమి ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు.

# ఆధారాలు ఉన్నా పార్టీ మారలేదనడం ఘోరం

ఎమ్మెల్యేలపై అనర్హత వేయాలన్నారు. అదేవిధంగా స్పీకర్ చట్టబద్ధంగా నిర్ణయం తీసుకోవాలని కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు.కాగా, ఎమ్మెల్యేల అనర్హత వ్యవహారంలో దాఖలైన పిటిషన్లపై తెలంగాణ స్పీకర్ ప్రసాద్ కుమార్ తీర్పు వెలువరించిన విషయం తెలిసిందే. తెల్లం వెంకట్రావు, బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, గూడెం మహిపాల్‌రెడ్డి, ప్రకాశ్‌గౌడ్, అరికెపూడి గాంధీపై దాఖలైన అనర్హత పిటిషన్లను కొట్టివేస్తూ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఐదుగురు ఎమ్మెల్యేలు పార్టీ మారినట్టు ఆధారాలు చూపలేకపోయారని తీర్పులో పేర్కొన్నారు. అనర్హత వేటుకు తగిన ఆధారాలు లేవని, సాంకేతికంగా ఆ ఐదుగురు ఎమ్మెల్యేలు భారత రాష్ట్ర సమితిలోనే ఉన్నట్లుగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ స్పష్టం చేశారు.తెలంగాణ విద్యుత్ రంగం ఆర్థికంగా సంక్షోభంలో ఉందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. గత, ప్రస్తుత ప్రభుత్వాల అప్పులు తడిసి మోపెడయ్యాయని వ్యాఖ్యలు చేశారు. తెలంగాణకు విద్యుత్ ఉత్పత్తి విషయంలో అన్ని రకాలుగా సహకరించేందుకు కేంద్రం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. తెలంగాణలోని విద్యుత్ ఉత్పత్తి సంస్థలు, పంపిణీ సంస్థలు.. అప్పుల బాటలో, నష్టాల ఊబిలో పేరుకుపోయాయని.. వేలకోట్ల రూపాయల అప్పుల భారాన్ని మోయలేక నడ్డి విరుగుతోందని అన్నారు. విద్యుత్ సంస్థలు ఎప్పుడు కూలుతాయో తెలియని పరిస్థితి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యుత్ రంగంపై రాష్ట్ర ప్రభుత్వం శ్వేత పత్రాన్ని విడుదల చేసిందని.. రూ.30 వేల కోట్లకు పైగా అప్పు ఉందని చెప్పారని కేంద్రమంత్రి తెలిపారు.తెలంగాణ ప్రభుత్వం సింగరేణి కంపెనీకి 47 వేల కోట్ల రూపాయలు అప్పు ఉందన్నారు. విద్యుత్ డిమాండ్ రోజు రోజుకు పెరుగుతోందని.. విద్యుత్ సంస్థల అప్పుల పరిస్థితి కూడా పెరుగుతోందని తెలిపారు. ఒకపూట వర్షాలు, గాలులు వస్తే హైదరాబాద్ సహా ఇతర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఆగిపోతుందన్నారు. కంపెనీలను ఆహ్వానిస్తున్న తెలంగాణ ప్రభుత్వం విద్యుత్ ఉత్పత్తిపై దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు. విద్యుత్ లేకపోతే కంపెనీలు రావన్నారు. పాత బకాయిల విషయంలోనూ ఎటువంటి ఆలోచన చెయ్యడం లేదని విమర్శించారు. నిధులు లేక ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉందంటూ వ్యాఖ్యలు చేశారు.గ్లోబల్ హబ్‌గా మారాలంటే విద్యుత్ చాలా కీలకమని చెప్పుకొచ్చారు. కొత్త డిస్కంల ఏర్పాటుపై కాకుండా.. విద్యుత్ ఉత్పత్తిపై దృష్టి పెట్టాలన్నారు. మనిషి మనుగడ, వ్యవస్థ మనుగడకు విద్యుత్ అత్యంత కీలకమని చెప్పుకొచ్చారు. విద్యుత్ ప్రాథమిక అవసరంగా మారిందన్నారు. ప్రపంచవ్యాప్తంగా విద్యుత్ డిమాండ్ పెరుగుతోందని తెలిపారు. 74 శాతం విద్యుత్ థర్మల్‌తోనే జరుగుతోందని అన్నారు. గతంలో ఏపీ, తెలంగాణలో విద్యుత్ కోతలు ఉండేవని గుర్తుచేశారు. మోదీ పీఎం కాకముందే విద్యుత్ కోసం ఆందోళనలు జరిగాయన్నారు. ఇపుడు 24/7 విద్యుత్ సరఫరా జరుగుతోందన్నారు. ఇప్పుడు వన్ నేషన్ – వన్ గ్రిడ్‌తో అనుసంధానం జరిగిందని చెప్పారు. తెలంగాణలో విద్యుత్ కేబుల్స్ వ్యవస్థ బలోపేతం కోసం కొత్త టెక్నాలజీ అందించామన్నారు. కేంద్రం తెలంగాణాకు అనేక రకాలుగా సహకారం అందించిందని తెలిపారు. ఎన్టీపీసీ ఆధ్వర్యంలో 4 వేల మెగావాట్ల పవర్ జనరేషన్ చెయ్యాలని కేంద్రం నిర్ణయం తీసుకుందన్నారు. సింగరేణి కంపెనీ డీఎమ్ఎఫ్ కింద నిధులు కూడా ఇవ్వలేని దుస్థితిలో ఉందని కేంద్రమంత్రిపేర్కొన్నారు.ఎమ్మెల్యేల విషయంలో తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ నిర్ణయం దురదృష్టకరమని కేంద్రమంత్రి అన్నారు. ఎమ్మెల్యేల విషయంలో స్పీకర్ ఇచ్చిన తీర్పును పునరాలోచన చేయాలని కోరారు. పార్టీలు మారినట్టు ఎమ్మెల్యేలు, పత్రికలు ప్రకటించాయని తెలిపారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా ప్రచారం చేశారన్నారు. రాజ్యాంగంపై కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు గౌరవం లేదని విమర్శించారు. గతంలో బీఆర్ఎస్ పార్టీ.. ఇతర పార్టీల నుంచి వచ్చిన వారికి మంత్రి పదవులు ఇచ్చారని.. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ కూడా అదే పని చేస్తోందన్నారు. సర్పంచ్ ఎన్నికల్లో గతం కంటే బీజేపీకి చాలా బలం పెరిగిందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడించారు. తెలంగాణలో విద్యుత్ ఉత్పత్తిపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. బడ్జెట్ లో విద్యుత్ కు రూ.21 వేల కోట్లు మాత్రమే కేటాయించారని ఈ బడ్జెట్ తో విద్యుత్ బకాయిలు తీర్చే పరిస్థితి లేదన్నారు.ఢిల్లీలో మీడియాతో మాట్లాడిన కిషన్ రెడ్డి.. విద్యుత్ ఉచిత పథకాలకు కూడా బడ్జెట్ ఏమాత్రం సరిపోదని విమర్శించారు. విద్యుత్ కు సంబంధించి పాత బకాయిలపై దృష్టి పెట్టలేదని, విద్యుత్ ప్రాజెక్టుల పరిస్థితి ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్లు ఉందన్నారు. విద్యుత్ ఉద్యోగుల జీతభత్యాల పరిస్థితి దయనీయంగా ఉందని విమర్శించారు. క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీలో భాగంగా లక్ష్యాలు ఘనంగా 2030 నాటికి 20 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యమన్నారు. 2035 నాటికి 40 వేల మెగావాట్ల విద్యుదుత్పత్తి లక్ష్యమన్నారు.ప్రధాని మోదీతో తెలంగాణ ఎంపీల భేటీకి సంబంధించిన వివరాలు బయటకు పొక్కడంపై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి సీరియస్ అయ్యారు. భేటీ వివరాలను లీకు చేసినోళ్లు మెంటల్ గాళ్లు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశ వివరాలను బయటకు చెప్పొద్దని స్వయంగా ప్రధాని మోదీ ఆదేశించినప్పటికీ.. పట్టించుకోకపోవడం విచారకరమన్నారు. ఢిల్లీలోని అధికారిక నివాసంలో మంగళవారం కిషన్‌రెడ్డి మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. లీకులు ఇచ్చిన ఎంపీలెవరో మీడియా ప్రతినిధులు చెప్తే.. వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. మోదీతో భేటీ సందర్భంగా రాష్ట్రంలో పార్టీ బలోపేతం గురించి చర్చించామని తెలిపారు. సాధారణంగా ఏ యాజమాన్యమైనా.. సంస్థ ప్రతినిధులతో సమావేశమైనప్పుడు అభివృద్ధి గురించి ఎంత సీరియస్‌గా చర్చిస్తుందో.. తమ భేటీ సైతం అలాగే జరిగిందని ఒక మీడియా సంస్థ పని తీరును ఉదహరిస్తూ చెప్పారు.

# నా దృష్టికి వచ్చింది.. వెంటనే పరిష్కరిస్తాం

దీంతో పలుచోట్ల తీవ్ర చలి తీవ్రంగా ఉంటుంది.అంతేకాకుండా మంచు కూడా కురుస్తోంది. ఇటీవల కాలంలో తెలుగురాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలు సింగిల్ డిజిట్‌కు పడిపోతున్నాయి. దీంతో పలుచోట్ల తీవ్ర చలి తీవ్రంగా ఉంటుంది.అంతేకాకుండా మంచు కూడా కురుస్తోంది. అయితే అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు ఏజెన్సీ ప్రాంతంలోని గురుకుల, **KGBV** విద్యార్థులు సైతం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఉదయం పూట చలికి తట్టుకోలేకపోతున్నారు. పైగా హాస్టల్‌లో సరైన వసతులు లేవు. దీంతో విద్యార్థులు అవస్థలు మరింతమయ్యాయి. ఈ మేరకు విద్యార్థులు తమ సమస్యలను బయటకు చెప్పుకుని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.అయితే ఈ విషయం మంత్రి నారా లోకేశ్‌కు తెలిసింది. దీంతో ఆయన వెంటనే స్పందించారు. గురుకు విద్యార్థులు అవస్థలు తమ దృష్టికి వచ్చిందని, వెంటనే పరిష్కరిస్తామని మంత్రి లోకేశ్ ఎక్స్ ద్వారా ట్వీట్ చేశారు. పాడేరు ఏజెన్సీలో చదువుతున్న గురుకుల, కేజీబీవీ విద్యార్థులు ఈ శీతాకాలంలో ఎదుర్కొంటున్న సమస్యలు తమ దృష్టికి వచ్చాయని చెప్పారు. విద్యార్థుల ఆరోగ్యానికే తన మొదటి ప్రాధాన్యత అని చెప్పారు. చిన్నారులకు తగిన వసతులు కల్పించి వెంటనే సమస్యను పరిష్కరించాలని అల్లూరి జిల్లా కలెక్టర్‌ను మంత్రి లోకేశ్ ఆదేశించారు.ఆంధ్రప్రదేశ్‌లోని ప్రైవేట్ విద్యాసంస్థలకు కూటమి ప్రభుత్వం భారీ ఊరటనిచ్చింది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో తీసుకొచ్చిన కఠిన నిబంధనలను సడలిస్తూ కీలక ఉత్తర్వులు జారీ చేసింది. ముఖ్యంగా, ఏటా ఫైర్ సేఫ్టీ నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ (%చీూజ%) తీసుకోవాలన్న నిబంధనను సవరిస్తూ విద్యాశాఖ జీవో విడుదల చేసింది.కొత్త ఉత్తర్వుల ప్రకారం, 30 మీటర్ల లోపు ఎత్తు ఉన్న విద్యాసంస్థల భవనాలు ఇకపై ప్రతి ఐదేళ్లకు ఒకసారి ఫైర్ ఎన్‌వోసీ తీసుకుంటే సరిపోతుంది. అదేవిధంగా, పాఠశాలల రిజిస్ట్రేషన్ పునరుద్ధరణ (రెన్యూవల్) గడువును పదేళ్లకు ఒకసారిగా పెంచుతూ నిర్ణయం తీసుకుంది.మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేశ్ తన పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు ఈ మార్పులు చేసినట్టు అధికార వర్గాలు తెలిపాయి. ప్రతి ఏటా ఎన్‌వోసీ తీసుకోవాలన్న నిబంధన ప్రైవేట్ పాఠశాలల నిర్వాహకులకు తీవ్ర ఇబ్బందిగా మారిందని, దీన్ని మార్చాలని పలువురు టీడీపీ ఎమ్మెల్యేలు మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. వారి అభ్యర్థనను పరిగణనలోకి తీసుకుని, పాదయాత్రలో ఇచ్చిన మాట ప్రకారం మంత్రి లోకేశ్ ఈ ఫైల్‌పై చర్యలు తీసుకున్నారు.గత ప్రభుత్వ నిబంధనల కారణంగా ఎదురవుతున్న ఇబ్బందుల నుంచి ఉపశమనం లభించడంతో రాష్ట్రంలోని ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. సందర్శించారు. ఆ సంస్థ సహకారంతో తయారు చేసిన టీవీఎస్ 450సీసీ బైక్ సహా లేటెస్ట్ మోడల్ కార్లు, రోల్స్ రాయిస్, ఇటాలియన్–ప్రేరేపిత వింటేజ్ బీఎండబ్ల్యూ ఇసెట్టా, మ్యాక్సీ బైక్‌లను రాహుల్ పరిశీలించారు. అనంతరం అక్కడి సిబ్బందితో కాసేపు ముచ్చటించి.. కొత్త మోడల్స్ వివరాలు తెలుసుకున్నాడు. అనంతరం భారత తయారీ రంగం గురించి మాట్లాడుతూ.. మన దేశంలో ఉత్పత్తి మరింత పెరగాల్సిన అవసరం ఉందన్నారు.' మ్యూనిచ్‌లోని బీఎండబ్ల్యూ ప్లాంట్‌ను సందర్శించాను. అద్భుతంగా ఉంది. ముఖ్యంగా వాళ్ల దగ్గర ఉన్న టీవీఎస్ 450సీసీ బైక్ చాలా అద్భుతంగా ఉంది. దీన్ని ద్వారా భారతీయ ఇంజినీరింగ్‌ను ప్రదర్శించడం గర్వంగా ఉంది. ఇక్కడి వాహనాల తయారీ రంగంలో భారత జెండా ఎగురుతుండటం ఆనందంగా ఉంది. ఏ దేశ విజయానికైనా తయారీ రంగమే వెన్నెముకలాంటిది. ఇండియాలో తయారీ రంగం దెబ్బతింటోంది. వాస్తవానికి ఇంకా అభివృద్ధి చెందాల్సి ఉంది. మన ఉత్పత్తిని మరింత పెంచాల్సిన అవసరం ఉంది' అని రాహుల్ పేర్కొన్నారు. లేటెస్ట్ కార్లు, బైకులను నడుపుతూ.. రాహుల్ గాంధీ కాసేపు సందడి చేశారు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.రాహుల్ గాంధీ తమిళనాడులోని హొసూర్ ప్లాంట్‌లో టీవీఎస్‌తో కలిసి అభివృద్ధి చేసిన బీఎండబ్ల్యూ జీ–450జీఎస్ బైక్ ను పరిశీలిస్తున్నట్లు ఆయన వీడియోలో కనిపించారు. ఈ బైక్ ఇంకా భారత్‌లో విడుదల కాలేదు.

# అది మా సంకల్పం.. ప్రైవేట్ పరం చేయొద్దు

రామకృష్ణారెడ్డి అన్నారు.పేదలకు మేలు చేయాలని మెడికల్ కాలేజీ ఏర్పాటుకు శ్రీకారం చుట్టారని తెలిపారు. నాలుగు మెడికల్ కాలేజీలు పూర్తి అయ్యాయని, మిగిలినవి నిర్మాణ దశలో ఉన్నాయని తెలిపారు. ప్రతి పార్లమెంట్ నియోజకవర్గంలో మెడికల్ కాలేజీ ఉండాలనే సంకల్పంతో పనులు చేపట్టమన్నారు. అయితే ఆ కాలేజీలను ప్రైవేటు పరం చేస్తే ఏం లాభం వస్తుందని ఆయన ప్రశ్నించారు.ప్రభుత్వం తీసుకున్న పీపీపీ నిర్ణయంతో విద్య, వైద్యం మొత్తం ప్రైవేటు పరం అయిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీలు వస్తే ఆరోగ్య శ్రీ ఖర్చులు తగ్గుతాయని తెలిపారు. చంద్రబాబు తీసుకున్న పీపీపీ విధానం పెద్ద స్కామ్ అని ఆరోపించారు. తమ హయాంలో మెడికల్ కాలేజీలకు అనుమతి తీసుకురావడానికి చాలా కష్టపడ్డామన్నారు.ఉత్తమ మెడికల్ హబ్‌గా రాష్ట్రాన్ని మార్చాలని అనుకున్నామని చెప్పారు. ప్రైవేటు పరం చేస్తే ఉచితంగా వైద్యం అందిస్తారా...? అని నిలదీశారు. రాష్ట్ర ప్రజలకు సీఎం చంద్రబాబు తీరని ద్రోహం చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రం కోసం చేసిన అప్పుల్లో కొంత పెట్టినా మెడికల్ కాలేజీలు పూర్తి అవతాయని సజ్జల రామకృష్ణారావు వ్యాఖ్యానించారు. జిల్లాల నుంచి వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయానికి చేరుకున్న కోటి సంతకాల ప్రతులను బుధవారం.. ఆ పార్టీ పార్టీ స్టేట్ కో–ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. విద్య, వైద్యం పూర్తిగా ప్రైవేట్ పరం అయితే ప్రభుత్వం ఉండి ఏం లాభం అంటూ ప్రశ్నించారు.మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ చేయడం ద్వారా చంద్రబాబు ప్రభుత్వం అతిపెద్ద స్కామ్‌కు పాల్పడుతుందని సజ్జల రామకృష్ణారెడ్డి స్పష్టం చేశారు. ప్రైవేటీకరణ పేరుతో చంద్రబాబు ప్రజల ఉసురు తీస్తున్నారని మండిపడ్డారు. కోటిమందికి పైగా చేసిన సంతకాలే.. ప్రైవేటీకరణ నిర్ణయంపై వెల్లువెత్తిన ప్రజా నిరసనకు నిదర్శనమని, ప్రభుత్వ నిర్ణయంపై ఇది కచ్చితంగా రెఫరెండమే అని ఆయన తేల్చి చెప్పారు. ఏపీని మెడికల్ హబ్ గా మార్చాలని కలగన్నవైఎస్ జగన్ అందులో భాగంగానే 17 మెడికల్ కాలేజీల నిర్మాణాలకు శ్రీకారం చుట్టారని స్పష్టం చేశారు.అయితే అధికారంలోకి రాగానే కాలేజీల నిర్మాణాలను నిలిపివేసిన చంద్రబాబు.. కమిషన్ల కక్కుర్తితోనే మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది ముమ్మాటికీ ముందస్తు కుట్రేనని.. . ప్రజల ప్రాణాలతో చంద్రబాబు చెలగాటమాడుతున్నారని ఆక్షేపించారు. కాలేజీల ప్రైవేటీకరణతో పాటు అప్పనంగా ఆస్తులు అప్పగిస్తున్న చంద్రబాబు.. అదనంగా 2 ఏళ్ల పాటు రూ.1400 కోట్లు జీతాలు ప్రభుత్వం నుంచి చెల్లించాలన్న నిర్ణయం.. మరో భారీ కుంభకోణమని స్పష్టం చేశారు.చంద్రబాబు తీరుకు నిరసనగా రేపు సాయంత్రం(డిసెంబర్ 18, గురువారం) వైఎస్ జగన్ ఆధ్వర్యంలో ప్రతినిధుల బృందం గౌరవ గవర్నర్‌కు కోటి సంతకాల ప్రతులు సమర్పిస్తారని తెలిపారు. ఇప్పటికైనా చంద్రబాబు మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేసిన ఆయన... లేనిపక్షంలో వైఎస్సార్‌సీపీ అధికారంలోకి రాగానే వీటిపై సమీక్షించి, బాధ్యులను బోనెక్కిస్తామని స్పష్టం చేశారు. ఇంకా ఆయన ఏమన్నారంటే..ప్రభుత్వ రంగంలో మెడికల్ కాలేజీలకు పర్మిషన్ తీసుకుని రావటమే కష్టం, అలాంటి అనుమతులన్నీ వైఎస్ జగన్ సాధించి 17 మెడికల్ కాలేజీలు తెచ్చారు. పేద, మధ్య తరగతి ప్రజలకు మెరుగైన వైద్యం అందాలని కాలేజీలు తెచ్చారు. దేశంలోనే ఉత్తమ మెడికల్ హబ్‌గా ఏపీని మార్చాలని జగన్ కలలు కన్నారు. ఆ మేరకు కింది స్థాయి నుండి పటిష్ఠం చేసుకుంటూ వచ్చారు.తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే.. ప్రభుత్వ మెడికల్ కాలేజీల నిర్మాణాన్ని తక్షణమే నిలిపివేసింది. అనంతరం ప్రైవేటీకరణకు సిద్ధమైంది. ప్రైవేటు రంగంలోనే అత్యుత్తమ సేవలందుతాయని తాను నమ్ముతున్న సిద్ధాంతాన్ని అమలు చేయడం ప్రారంభించాడు. తాను అధికారంలో లేనప్పుడు ఎప్పుడూ ప్రైవేటు రంగం గురించి నోరెత్తని చంద్రబాబు.. గెలిచిన తర్వాత ప్రైవేటు రంగంలో మంచి సేవలు అందుతాయని చెప్పడం అలవాటు.వైఎస్ జగన్ ప్రభుత్వ వైద్య కళాశాలను పూర్తి చేయకుండానే, కేవలం కాలేజీలని నిర్మించాలని లక్ష్యంగా మాత్రమే చెబితే.. అప్పుడు చంద్రబాబు ప్రభుత్వ మెడికల్ కాలేజీలు పూర్తి చేయడం కష్టమని చెప్పడంలో అర్ధముంది. కానీ ఐదు మెడికల్ కాలేజీలను వైఎస్ జగన్ పూర్తి చేసి, ఆ కాలేజీల్లో అడ్మిషన్లు జరిగి, విజయవంతంగా కాలేజీలు నడుస్తున్నాయి.

# చంద్రబాబుకి పురస్కారం.. రాష్ట్రానికి గర్వ కారణం

డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబుకు ఆయన హృదయపూర్వక అభినందనలు తెలిపారు.చంద్రబాబును ఒక దార్శనిక నేతగా పవన్ కల్యాణ్ అభివర్ణించారు. రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించడం, ఐటీ, గ్రీన్ ఎనర్జీ రంగాలను ప్రోత్సహించడం, పాలనలో సంస్కరణలు తీసుకురావడంలో ఆయన చూపిన చొరవ, కృషి ఎంతో స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ఆయన చేపట్టిన కార్యక్రమాలు 'స్వర్ణాంధ్ర 2047' లక్ష్య సాధనకు మార్గం సుగమం చేస్తున్నాయని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.రాష్ట్రం, దేశం అభివృద్ధి పథంలో పయనించేందుకు చంద్రబాబు చేస్తున్న కృషికి మరింత శక్తి చేకూరాలని ఆకాంక్షిస్తున్నట్లు పవన్ కల్యాణ్ తన సందేశంలో తెలిపారు. ఆయన మరిన్ని విజయాలు సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు చెప్పారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ఎకనమిక్ టైమ్స్ సంస్థ 'బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ద ఇయర్' పురస్కారాన్ని ప్రకటించడం సంతోషదాయకమని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హర్షం వ్యక్తం చేశారు.ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా పవన్ కల్యాణ్‌విడుదల చేశారు. చంద్రబాబు నాయుడు నాయకత్వ శైలి ఎంతో స్ఫూర్తినిస్తుందని పేర్కొన్నారు. రాష్ట్రాభివృద్ధి కోసం, నవతరం భవిష్యత్తు కోసం ఆయన అమలు చేస్తున్న పాలన విధానాలు, పారిశ్రామికవృద్ధికి చేపడుతున్న సంస్కరణలు కచ్చితంగా సత్ఫలితాలనిస్తాయని అభిప్రాయపడ్డారు. ఆయనకు దక్కిన ఈ అవార్డు రాష్ట్రమంతటికీ గర్వ కారణంగా భావిస్తున్నట్లు తెలిపారు. ఈ పురస్కారం ద్వారా రాష్ట్రానికి ఒక బ్రాండ్ ఇమేజ్ వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.కాగా, అంతకుముందు నారా లోకేష్ కూడా చంద్రబాబు వచ్చిన అవార్డుపై స్పందించారు. చంద్రబాబుకు ఈ అవార్డు రావడం రాష్ట్రానికి గర్వకారణం. రాష్ట్రంతో పాటు మా కుటుంబానికి ఇది ఎంతో ప్రతిష్ఠాత్మకం. సంస్కరణలను చంద్రబాబు ధైర్యంగా ముందుకు తీసుకెళ్లారని ప్రశంసించారు. రాష్ట్రాభివృద్ధికి చంద్రబాబు నాయకత్వం దేశవ్యాప్తంగా ఆదర్శంగా నిలుస్తోంది అని లోకేశ్ పేర్కొన్నారు.కూటమి ప్రభుత్వ లక్ష్యాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు చేరవేసేందుకు జిల్లా కలెక్టర్లు నిబద్ధతతో పనిచేయాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు. గ్రామీణ, గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని, ఈ దిశగా అధికారులు మరింత ఉత్సాహంగా పనిచేయాలని సూచించారు. సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన 5వ కలెక్టర్ల సదస్సులో పవన్ కల్యాణ్ పాల్గొన్నారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, అటవీ పర్యావరణ శాఖల మంత్రిగా ఆయన పలు కీలక అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, "గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా చేపట్టిన 'పల్లె పండుగ 1.0' పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయడంపై కలెక్టర్లకు అభినందనలు. ఈ కార్యక్రమం కింద గ్రామాల్లో 4,000 కిలోమీటర్ల సిమెంట్ రోడ్లు, రైతులకు అండగా 22,500 మినీ గోకులాలు, 15,000 నీటి తొట్టెలు, 1.2 లక్షల ఫామ్ పాండ్స్‌ను విజయవంతంగా నిర్మించాం" అని తెలిపారు.ఉపాధి హామీ పథకం (నరేగా) ద్వారా 2025–26 ఆర్థిక సంవత్సరంలో 41.12 లక్షల కుటుంబాలకు ఉపాధి కల్పించి, రూ.4,330 కోట్ల వేతనాలు చెల్లించామని, ఇది గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఎంతో చేయూతనిచ్చిందని వివరించారు.మారుమూల గిరిజన గ్రామాలకు రహదారి సౌకర్యం కల్పించేందుకు చేపట్టిన 'అడవి తల్లి బాట' కార్యక్రమానికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టుకు అవసరమైన అటవీ అనుమతుల విషయంలో పార్వతీపురం మన్యం, అల్లూరి జిల్లాల కలెక్టర్లు అద్భుతమైన పనితీరు కనబరిచారని అభినందించారు.

# డీఎంకే ఒక దుష్ట శక్తి

డీఎంకే ఒక దుష్ట శక్తి అని, తన తమిళగ వెట్రి కళగం (టీవీకే) స్వచ్ఛమైన శక్తి అని వ్యాఖ్యానించారు. ఈరోడ్ జిల్లాలో ఈరోజు నిర్వహించిన భారీ బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. గత సెప్టెంబర్ 27న కరూర్ సభలో జరిగిన తొక్కిసలాటలో 41 మంది మరణించిన తర్వాత, తమిళనాడులో విజయ్ నిర్వహించిన తొలి భారీ బహిరంగ సభ ఇదే."నేను మళ్లీ చెబుతున్నా.. డీఎంకే ఒక దుష్ట శక్తి, టీవీకే స్వచ్ఛమైన శక్తి. ఈ పోరాటం ఈ రెండింటి మధ్యే జరుగుతుంది" అని విజయ్ తన ప్రసంగంలో స్పష్టం చేశారు. శాంతిభద్రతలు, నీట్ పరీక్ష మినహాయింపు వంటి అంశాలపై స్టాలిన్ సర్కారును లక్ష్యంగా చేసుకున్నారు. "డీఎంకేకు, సమస్యలకు ఫెవికాల్‌తో అంటించినంత సంబంధం ఉంది. వాటిని వేరు చేయలేం" అంటూ ఎద్దేవా చేశారు. సభ ముగిశాక ప్రజలందరూ సురక్షితంగా ఇళ్లకు వెళ్లాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ సభకు రాజకీయంగానూ ప్రాధాన్యత ఏర్పడింది. ఇటీవల అన్నాడీఎంకే నుంచి బహిష్కరణకు గురై టీవీకేలో చేరిన సీనియర్ నేత, ఎన్నికల వ్యూహకర్త కేఏ సెంగొట్టయ్యన్ సొంత ప్రాంతమైన విజయమంగళం సమీపంలో ఈ సభను నిర్వహించడం గమనార్హం. ద్రవిడ ఉద్యమాలకు బలమైన పట్టున్న పశ్చిమ తమిళనాడులో తన ఉనికిని చాటుకునేందుకు విజయ్ ఈ ప్రాంతాన్ని ఎంచుకున్నట్లు విశ్లేషకులు భావిస్తున్నారు.కరూర్ విషాదం పునరావృతం కాకుండా ఈ సభకు పోలీసులు కనీవినీ ఎరుగని రీతిలో భద్రతా ఏర్పాట్లు చేశారు. సుమారు 35,000 మంది హాజరవుతారని అంచనా వేసి, 1300 మందికి పైగా పోలీసులను మోహరించారు. సభా ప్రాంగణాన్ని 72 బాక్సులుగా విభజించి, ఒక్కో బాక్సులో 500 మందికి మించి ఉండకుండా చర్యలు తీసుకున్నారు. గర్భిణులు, చిన్న పిల్లలతో వచ్చే వారికి అనుమతి నిరాకరించారు.వచ్చే ఏడాది జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో టీవీకే పోటీ చేయనుంది. ఎంజీఆర్, జయలలిత మాదిరిగా రాజకీయాల్లో విజయం సాధించాలని విజయ్ భావిస్తున్నప్పటికీ, దశాబ్దాలుగా పాతుకుపోయిన డీఎంకే, అన్నాడీఎంకేల ఆధిపత్యాన్ని అధిగమించడం ఆయనకు పెద్ద సవాలుగా మారనుంది.

## మోటూరు నూతన సర్పంచులు సన్మానించిన పలువురు



**మోట కొండూరు డిసెంబర్ 18. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా మొట్టకొండూరు మండలంలోని మాసూర్ గ్రామ నూతన సర్పంచుగా మూడో విడతలో ఎన్నికైన సిద్ధులు కురుమను గురువారం నాడు వివిధ రాజకీయ పార్టీలు, సామాజిక సంఘాల నేతలు ఆయన నివాసానికి వెళ్లి, శుభాకాంక్షలు తెలిపి, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మంగ నరసింహులు, బండి నాగయ్య, బహదూర్ పేట మాజీ సర్పంచ్ కూళ్ల నరసింహులు, ఎగ్గిడి రవి, కోళ్ల సిద్ధులు, కొల్లూరు మాజీ ఎంపీటీసీ సభ్యులు కోటగిరి ఆంజనేయులు, బుగ్గ నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## చదువు చదువుజి చతికిల బడింది

చిరిగిన ప్యాంట్ల ఫ్యాషన్ లో చింపిరి జుట్టు మోజులో మత్తుపానీయాల తూగులో ఆకర్షణ వ్యామోహంలో చదువు చతికిలబడింది. తల్లీ తండ్రి గురువు ఎవరైతేనేం, ఏమైతేనేం అందరూ భాళాదూరే. సాంకేతిక అందిపుచ్చుకోవాలి అని ఒక వైపు ప్లాన్ ల మీద ప్లాన్లు.సృజనాత్మకత నషాళానికి అంటాలని ఏలికల ప్రయత్నం. ఉన్న పళంగా ఏదో సాధించాలని కలలు కంటున్న యంత్రాంగం. మంత్రాలకు చింతకాయలు రాలవని తెలిసినా ! ఏదో ఓ విషమ ప్రయత్నం, వింత ప్రయోగాలు . హృదయ ఫలకం మీద దిద్దుకున్న అక్షరమే ఇప్పటికీ నిలిచి నడిపిస్తుంది మా తరాన్ని. స్మార్ట్ బోర్డ్ దిద్దే అక్షరం అంతే స్మార్ట్ గా మాయమై పోతుంది నేటి తరంలో. చదువు,సంస్కారం జమిలిగా మసక బారుతున్నాయి. విలువల వలువలుపలుచ బడుతూ సమాజ చిత్రాన్ని ప్రతిబింబిస్తున్నాయి. తన పైత్యాన్ని తలా ఇంత రుద్దుతూ అసలుకే ఎసరు తెస్తున్నారు ప్రబుద్ధులు కొందరు. పది దాటుతున్నా పది ఎక్కాలు హుళక్కి. పది వాక్యాలూ వంకర టింకరే. అయినా గొంగడిలో కూర్చొని అన్న చందంగా బంతిని ఆవలి కోర్టులోకి నెట్టే ప్రయత్నమే ప్రతీ చోట అంత కడివెడు పాలపైఒకింత మీగడ పేరినట్లు అన్నట్టుగా... సంప్రదాయ పద్ధతులు పూర్తిగా పాత చింతకాయ పచ్చడేమీ కాదు! అందులోను ఉంటాయి అనర్ఘరత్నాలు. చూపులో కొత్తదనం ఉండటం తప్పేమీ కాదు. నువ్వు ధరించిన రంగు అద్దాలు మార్చి చూడు ఒక్కసారి వాస్తవ దృశ్యం కంట నిలుస్తుంది.

## ప్రజలకు బిగ్ అలర్ట్: రెండు, మూడు రోజులు కోల్డ్ వేవ్స్...!

చలి ప్రభావం దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : సి.ఐ ఆది రెడ్డి

నల్గొండ జిల్లా ప్రతినిధి కురుపాటి గణేష్



**చండూరు మండలం డిసెంబర్ 18 (అఖండ భూమి న్యూస్):** రాబోయే రెండు, మూడు రోజుల పాటు రాష్ట్రంలో కోల్డ్ వేవ్స్ ఉంటాయని రాష్ట్ర వాతావరణ %ఞ% సూచించారు. హెచ్చరించింది. దీని కారణంగా తీవ్రమైన చలి, పొగమంచు ఏర్పడే అవకాశం ఉన్నది. కావున ప్రజలు జాగ్రత్తగా ఉండాలని బుధ వారం చండూరు సీ.ఐ ఆది రెడ్డి మీడియాతో మాట్లాడుతూ... దట్టమైన పొగమంచు, కోల్డ్ వేవ్స్ దృష్ట్యా ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని ఉదయపు సమయాల్లో రోడ్లపై ప్రయాణించే వారు జాగ్రత్తలు పాటించాల్సిందిగా కోరారు. తెల్లవారుజామున ప్రయాణాలు చేయడం వాయిదా వేసుకోవడం మంచిది సూచించారు. వాహనాలకు మంచి లైటింగ్ కడిషన్ ఉండాలని అన్నారు, ఇండికేటర్స్ అని ఉపయోగించాలి. రోడ్డుపై ఒక వరసలో వెళ్ళాలి అని కోరారు. తక్కువ వేగంతో డ్రైవ్ చేయాలి. పాటలు మ్యూజిక్ పెట్టుకోవద్దు, ఓవర్ టేక్ చేయొద్దు. కచ్చితమైన మార్గంలో ఒకే లైన్ లో వాహనం నడపాలి. పదే పదే లైన్ క్రాస్ చేయొద్దు, ఇండికేటర్ ను వెయ్యాలి, వాహనాల మధ్యలో దూరం పాటించాలి. వాహన శబ్దాలను గుర్తించాలి ఇతర వాహన డ్రైవర్ లను ఇబ్బంది పెట్టకుండా అనుసరించాలి. రోడ్లపై పరిస్థితులు గమనించాలి. కోరారు. ప్రజలు సురక్షితంగా ప్రయాణించి గమ్యం చేరుకోవాలని అని సి.ఐ ఆది రెడ్డి విజ్ఞప్తి చేశారు...

## డిసెంబర్ 21న జరిగే జిల్లా కబడ్డీ క్రీడాకారుల ఎంపిక సద్వినియోగం చేసుకోవాలి....

**ఆలేరు డిసెంబర్ 18. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు క్రీడా మైదానంలో 72వ పురుషుల జిల్లా స్థాయి కబడ్డీ క్రీడాకారుల ఎంపిక డిసెంబర్ 21న నిర్వహిస్తున్నట్లు జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయులు పూల నాగయ్య చెప్పారు. ఈ ఎంపికలో పాల్గొనే క్రీడాకారులు 85 కిలోల లోపు బరువు కలిగి ఉండి, తమ ఆధార్ కార్డుతో ఎంపికకు రావాలని సూచించారు. ఈ ఎంపికలో ఎన్నికైన క్రీడాకారులు డిసెంబర్ 25 నుండి 28 వరకు కరీంనగర్ లోని అంబేద్కర్ స్టేడియంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని చెప్పారు. ఈ అవకాశాన్ని క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు....

## కేటీఆర్ చే సన్మానం చేయించుకున్న మంజుల....



**ఆలేరు డిసెంబర్ 18. (అఖండభూమి న్యూస్):** ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని గుండ్లగూడం గ్రామ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి, విజయం సాధించిన ఏసిరెడ్డి మంజుల మహేందర్ రెడ్డిని గురువారం నాడు జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ కార్యనిర్వహక అధ్యక్షులు కల్వకుంట్ల తారక రామారావు చేతులమీదుగా సన్మానం పొందారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ఎదురు నిలిచి గత రెండు పర్యాయాలుగా గ్రామంలో సర్పంచ్గా గెలవడం గొప్ప విషయంగా అభివర్ణించారు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమ సమయంలో ఏసిరెడ్డి దంపతులు చేసిన పోరాటం ఆ గ్రామ ప్రజల హృదయాలలో ఎప్పటికీ చెదిరిపోదని అన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యపేట ఎమ్మెల్యే గుంతకంట్ల జగదీశ్వర్ రెడ్డి, ఆలేరు మాజీ ఎమ్మెల్యేలు గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి, బూడిద బిక్షమయ్య గౌడ్, భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైల్ల శేఖర్ రెడ్డి, మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు....

## రేషన్ కార్డు లబ్ధిదారులు ఈ కేవైసీ తప్పనిసరి



**హైదరాబాద్ డిసెంబర్ 18. (అఖండభూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలోని ఆహార భద్రత కార్డు (రేషన్ కార్డు) లబ్ధిదారులు తప్పనిసరిగా ఈ కేవైసీ చేయించుకోవాలని పౌర సంబంధాల శాఖ అధికారులు స్పష్టం చేశారు. డిసెంబర్ 31లోగా ఈ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని సూచించారు. లేకుంటే నూతన సంవత్సరంలో సన్న బియ్యం కోట నిలిపివేస్తామని ఆదేశాలు జారీ చేశారు. ఆహార భద్రత కార్డులలో పేరు ఉన్నవారు రేషన్ దుకాణాలలో ఈపాస్ యంత్రంలో వేలిముద్రలు చేసి కేవైసీ పూర్తి చేసుకోవాలని చెప్పారు. ఆహార భద్రత కార్డులో ఐదు సంవత్సరాలకు ఉన్న పిల్లలకు ఈ కేవైసీ నుండి మినహాయింపు ఇస్తున్నట్లు తెలిపారు. లబ్ధిదారులు ఈ కేవైసీ పూర్తి చేసుకుని తమ కోటబియ్యాన్ని తీసుకోవాలని సూచించారు....

## ఎరువుల కొనుగోలుపై రైతులకు అవగాహన కల్పించిన వ్యవసాయ శాఖ అధికారులు....







**ఆలేరు డిసెంబర్ 18.(అఖండభూమి న్యూస్):** గత వ్యవసాయ సీజన్లో యూరియా కోసం రైతులు ఎదుర్కొన్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఫర్టిలైజర్ యాప్ ను రూపొందించిందని వ్యవసాయ శాఖ డైరెక్టర్ గోపి అన్నారు. గురువారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కొలనుపాక గ్రామంలో గల రైతు వేదికలో వ్యవసాయ శాఖ అధికారులకు, ఎరువుల డీలర్లకు ఎరువుల పంపిణీలో పారదర్శకం కోసం, యూరియా పంపిణీలో గత సీజన్లో ఎదురైన ఇబ్బందులపై రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన ప్రత్యేక ఫెర్టిలైజర్ 50 రాష్ట్రస్థాయిలో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో మండల వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ డిసెంబర్ 20 నుండి పట్టి లేజర్ యాప్ రైతులకు అందుబాటులోకి వస్తుందని చెప్పారు. డిసెంబర్ 20 నుండి యూరియా అమ్మకాలు పూర్తిగా యాప్ ద్వారానే జరుగుతాయని తెలిపారు. రైతులు, డీలరు ఈ యాప్ ద్వారా క్రయవిక్రయాలు జరిపేందుకు అధికారులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ ఏవో సుజాత, ఆలేరు మండల ఏఈవోలు, రైతులు, ఎరువుల దుకాణాల డీలర్లు, తదితరులు పాల్గొన్నారు.....

# రాహుల్ గాంధీ, సోనియా గాంధీ లపై కేంద్ర ప్రభుత్వ కక్ష సాధింపు చర్యలు విరమించుకోవాలి



జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల డిమాండ్....







**భువనగిరి డిసెంబర్ 18. (అఖండభూమి న్యూస్):** కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక, ప్రజాస్వామ్య వ్యతిరేక విధానాలను నిరంతరం ఎండగడుతూ, ప్రజలకు వివరిస్తున్న కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ, సోనియా గాంధీ లపై కేంద్రంలోని బిజెపి సంకీర్ణ ప్రభుత్వానికి సారథ్యం వహిస్తున్న నరేంద్ర మోడీ, అమిత్ షాల కక్ష సాధింపు చర్యలను వెంటనే విరమించుకోవాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య డిమాండ్ చేశారు. గురువారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని ప్రిన్స్ చౌరస్తాలో కేంద్ర ప్రభుత్వ విధానాలను తప్పుపడుతూ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ పిలుపుమేరకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాలలో నిర్వహించిన నిరసనలో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించినట్లు ఆయన చెప్పారు. అనంతరం మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అందించిన రాజ్యాంగాన్ని ఖూనీ చేస్తూ, స్వతంత్ర ప్రతిపత్తి గల సంస్థలను తమ చెప్పు చేతుల్లో పెట్టుకుని, ప్రతిపక్షాలపై అసత్యపు కేసులు నమోదు చేస్తూ భయభ్రాంతులకు గురిచేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. తమకు కేంద్రంలో బలం అధికారం) ఉందని కక్ష సాధింపు చర్యలకు పాల్పడితే ప్రజలు సహించారని హెచ్చరించారు. గాంధీ కుటుంబం దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలను అర్పించి, దేశంలో ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని రక్షించేందుకు చేసిన పోరాటాలను ఈ సందర్భంగా గుర్తు చేశారు. అంతటి త్యాగ కుటుంబంపై బీజేపీ ప్రభుత్వం కుట్రలు చేస్తూ, అక్రమ కేసులు బనాయించి, ప్రజలలో అబాస్ పాలు చేసేందుకు చేస్తున్న కుట్రలను తిప్పికొట్టారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మతం, కులం పేరుతో ప్రజలను విడగొట్టి తమ పదం కదుపుకునేందుకు ఇలాంటి నీచపు రాజకీయాలు చేయడం సమంజసం కాదని అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ విధానాలను ప్రజాక్షేత్రంలో నిలిపి, తగిన బుద్ధి చెప్పి, గద్ద దింపే వరకు కాంగ్రెస్ శ్రేణులు విశ్రమించకూడదని పిలుపునిచ్చారు. గాంధీ కుటుంబానికి కాంగ్రెస్ శ్రేణులు నిరంతరం అండదండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పోలీసులు ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలయ్యతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులను, కార్యకర్తలను అదుపులోకి తీసుకునేందుకు ప్రయత్నించగా కాంగ్రెస్ శ్రేణులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా పోలీసులు డౌన్లోడ్ అంటూ నినాదాలు చేశారు. అనంతరం పోలీసులు ఆందోళనకారులను అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్కు తరలించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, టిపిసిసి కార్యదర్శి తంగళ్ళపల్లి రవికుమార్, భువనగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ కుక్కదువ్వు సోమయ్య, ఆలేరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొండ్రాజు వెంకటేశ్వరరాజు, మాజీ ఎంపీపీ గంధమల్ల అశోక్, రాజపేట మండల అధ్యక్షులు నిమిలే మహేందర్, తుర్కపల్లి మండల అధ్యక్షులు ననవత్ శంకర్ నాయక్, నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు....

# నల్గొండ డిసిసి అధ్యక్షులు పున్నా కైలాష్ నేత అధ్వర్యం లో నేడు జరిగిన బీజేపీ కార్యాలయం ముట్టడివిజయవంతం...!




**నల్గొండ పట్టణం డిసెంబర్ 18 (అఖండ భూమి న్యూస్):** నేషనల్ హెరాల్డ్ కేసులో గత పదేళ్లుగా అక్రమ కేసులతో సోనియా గాంధీ రాహుల్ గాంధీ లను వేధించిన బీజేపీ కేంద్ర ప్రభుత్వం. గౌరవ కోర్టు తప్పు పట్టడం తో బీజేపీ కేంద్ర ప్రభుత్వ అరాచకాలకు వ్యతిరేకం గా ఈ రోజు నల్గొండ జిల్లా బీజేపీ కార్యాలయం ముట్టడికి 500మంది కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి డీసీసీ అధ్యక్షులు పున్నా కైలాష్ నేత ముట్టడి సందర్భంగా ఆయనతో పాటు 500 వందల మందిని కాంగ్రెస్ కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేసి నల్గొండ టూ టోన్ పోలీస్ స్టేషన్ కి తరలించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పున్నా కైలాష్ నేత మాట్లాడుతూ కేంద్రం లో ని బీజేపీ ప్రభుత్వం గాంధీ కుటుంబ గౌరవం తగ్గించడం కోసం గాంధీ కుటుంబం పై నేషనల్ హెరాల్డ్ పేరు తో అక్రమ కేసులు పెట్టి గత పది సంవత్సరాలు గా వేదించె ప్రయత్నం చేసింది.మోడీ ప్రభుత్వం పరిపాలించడం చేత కాక ప్రతిపక్షాన్ని ఎదుర్కొనే ధైర్యం లేక ఇడి సిబిఐ వంటి సంస్థల ని ఉపయోగించి ప్రతిపక్షాలని అణచి వేయాలని చూస్తోందని మండిపడ్డారు. దేశానికి స్వాతంత్రం తీసుకొచ్చిన కాంగ్రెస్ పార్టీని గాంధేయ సిద్ధాంతాలను ధ్వంసం చేయడానికి బిజెపి మోడి కుట్రలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ప్రజాస్వామ్యంపై నమ్మకం లేని మోడీ రాజ్యాంగ సంస్థలైన సిబిఐ ఈడి ఐటి లాంటి సంస్థలను ఉపయోగించి సోనియా గాంధీ రాహుల్ గాంధీ లను ఇబ్బంది పెడుతున్నారని మండిపడ్డారు.నేషనల్ హెడ్ కేస్ పై ఢిల్లీ హైకోర్టులో సోనియా రాహుల్ పై క్లీన్ షీట్ లభించిందని ఈ కేసు వెనక బిజెపి హస్తముందని ఇది గాంధీ కుటుంబాన్ని వేధించడానికి అన్నారు. దేశ సంపదను అంబానీ ఆదానిలకు దారా దత్తం చేస్తున్న మోడీ కుట్రలను ప్రశ్నిస్తున్న రాహుల్ గాంధీ పై కక్షపూరిత చర్యలకు పాల్పడుతున్న బిజెపి ఆటలు సాగమన్నారు. గాడ్సే సిద్ధాంతాలను అనుసరిస్తున్న బిజెపికి కాలం చెల్లిందని గాంధీ సిద్ధాంతాలను అనుసరిస్తున్న రాహుల్ గాంధీ 2029 లో ప్రధాని అవుతాడని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ బోడ స్వామి,మాజీ ఎంపీపీ చామల శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి మరల చంద్రారెడ్డి, కాశిరెడ్డి నరేష్, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షుడు అంబటి సోమన్న, చిరుమర్రి కృష్ణయ్య, కన్నారావు, పోకల దేవదాసు, గాజుల శ్రీనివాస్ చిలుకూరి బాలు, ముంతాజ్ అలీ, ఎండీ ఆరిఫ్ మల్లేష్ గౌడ్ రాజేందర్ రెడ్డి బట్టు జగన్ యాదవ్, పారిజాత సుజాత, ఏసు పాదం లక్ష్మీనారాయణ, సుధాకర్ ముదిరాజ్ ముచ్చపోతుల శ్రీనివాసులు బొల్లం ఎంకన్న, ఆరెళ్ళ సైదులు,నాయకులు, వివిధ మండల పార్టీ అధ్యక్షులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మాజీ కౌన్సిలర్లు,యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్.ఎస్.యు.ఐ, ఐ.ఎన్.టి.యు.సి,సేవాదళ్,మహిళా కాంగ్రెస్, ఎస్టీ సెల్,ఎస్సీ సెల్ మైనార్టీ, సేవాదళ్ సర్పంచులు, కార్యకర్తలు తదితరులు పాల్గొనారు...

# బెల్లంపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నూతనంగ ఎన్నికైన సర్పంచ్లకు ఘన సన్మానం







**బెల్లంపల్లి డిసెంబర్ 18(అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజకవర్గంలో ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజల విశ్వాసంతో గెలుపొందిన బెల్లంపల్లి,నెన్నల్, తాండూర్,కాసిపేట్,వేమనపల్లి,భీమిని, కన్నెపల్లి మండలాల నుండి నూతనంగ ఎన్నికైన సర్పంచ్లను బెల్లంపల్లి శాసనసభ్యులు గడ్డం వినోద్ వెంకటస్వామి గురువారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్యానికి,గ్రామ స్వయంపాలనకు ఎప్పుడూ పెద్దపీట వేస్తుందని,ముఖ్యంగా సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో గ్రామపంచాయతీల బలోపేతానికి చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. గ్రామపంచాయతీలే రాష్ట్ర అభివృద్ధికి పునాది అని,ప్రజలు ఇచ్చిన బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తిస్తూ ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని సర్పంచ్లకు సూచించారు.తాగునీరు, పారిశుధ్యం,రోడ్లు,విద్యుత్,విద్య, ఆరోగ్యం వంటి మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారించి గ్రామాల్లో సర్వతోముఖాభివృద్ధి సాధించాల్సిన బాధ్యత సర్పంచ్లదేనని అన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తూ,ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేయాలని,కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలతో గ్రామీణ ప్రజల జీవన ప్రమాణం మెరుగుపడుతుందని ఎమ్మెల్యే తెలిపారు.పార్టీ,ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తేనే గ్రామాల అభివృద్ధి వేగవంతం అవుతుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు పిన్నింటి రఘునాథ్ రెడ్డి,ఏడు మండలాల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు,ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు...

## శ్రీశ్రీశ్రీ శిరిడి పుష్కర ద్వారక సాయిబాబా మందిరంలో ప్రత్యేక పూజలు,అన్న ప్రసాద వితరణ కార్యక్రమం



- నూతన సర్పంచులను ఆహ్వానించిన ఆలయ కమిటీ
- బాబా వారిని దర్శించుకున్న నూతన సర్పంచులు గుమ్మడి కృష్ణవేణి, కుంజా కొండమ్మ
- నూతన సర్పంచులకు వేద ఆశీర్వాదం,శాలువాలు, పూలదండలతో సన్మానించిన ఆలయ కమిటీ
- అన్న ప్రసాద వితరణ కార్యక్రమంనకు సహకరించిన దాతలు నిఖిల్ రెడ్డి,ప్రీతి దంపతులు

**సారపాక, డిసెంబర్ 18 (అఖండ భూమి న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక లోని శ్రీశ్రీశ్రీ శిరిడి పుష్కర ద్వారకా సాయిబాబా వారి మందిరంలో గురువారం సందర్భంగా ప్రత్యేక పూజలు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.ఆలయ కమిటీ వారి ఆహ్వానం మేరకు కోయగూడెం సర్పంచ్ కుంజా కొండమ్మ ,తాళగుమ్మూరు సర్పంచి గుమ్మడి కృష్ణవేణి పూజా కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.నూతన సర్పంచులకు ఆలయ కమిటీ వారు వేద ఆశీర్వాదం,శాలువా పూలదండలతో సన్మానించి సత్కరించారు.ఈ సందర్భంగా నూతన సర్పంచులు మాట్లాడుతూ...బాబా అనుగ్రహంతో ప్రజలకు సేవ చేసే అవకాశం లభించిందని,మమ్మల్ని గెలిపించిన ప్రజలకు ఎప్పుడూ అండగా ఉంటామన్నారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారు మాట్లాడుతూ...నూతనంగా ఎన్నికైన సర్పంచులు కుంజా కొండమ్మ,గుమ్మడి కృష్ణవేణిలకు శుభాకాంక్షలు తెలియజేశారు. బాబా దయవల్ల గ్రామంలోనే సమస్యలన్నిటిని తీర్చి,ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించే శక్తిని నూతన సర్పంచులకు సాయిబాబా వారు అనుగ్రహించాలని కోరుకుంటున్నామన్నారు. భవిష్యత్తులో సాయిబాబా వారి అనుగ్రహంతో మీరు ఉన్నత పదవులు పొందాలని కోరుకుంటున్నామన్నారు. అన్నప్రసాద వితరణ కార్యక్రమంనకు సహాయం అందించిన దాతలు మారం నిఖిల్ రెడ్డి,ప్రీతి దంపతులు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు,ఆలయ కమిటీ వారు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గతంలో భార్య ఎంపీటీసీ సభ్యురాలు, ప్రస్తుతం భర్త వార్డు సభ్యులుగా ప్రజాసేవ



**ఆలేరు డిసెంబర్ 18. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కొలనుపాక గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీలో గతంలో బొంకూరి భాగ్యలక్ష్మి మల్లేశం భార్య ఎంపీటీసీ సభ్యురాలుగా, ప్రస్తుతం ఆమె భర్త బొంకూరి మల్లేశం వార్డు సభ్యులుగా గెలుపొంది ప్రజాసేవలో నిమగ్నం అయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఎంపీటీసీ సభ్యురాలుగా బొంకూరి భాగ్యలక్ష్మి మల్లేశం చేసిన సేవలను గుర్తించి, ప్రస్తుత గ్రామపంచాయతీ ఎన్నికలలో తనను ప్రజలు వార్డు సభ్యులుగా గెలుపొందించాలని అన్నారు. తమ కుటుంబం ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి కష్టసుఖాలలో భాగస్వామ్యం అవుతూ, ప్రజలతో మమేకమై ప్రజల మొన్ననాలను పొందుతున్నామని చెప్పారు. తమ సేవలను గుర్తించి, తమను ప్రజా ప్రతినిధులుగా చేసిన ప్రజల ఆశలను వమ్ము చేయకుండా గ్రామ అభివృద్ధిలో భాగస్వామ్యం అవుతామని హామీ ఇచ్చారు.



అఖండ భూమి

శుక్రవారం 19-12-2025

# జనవరిలో మునిసిపల్ ఎన్నికలు?!

పంచాయతీ' జోష్లో కాంగ్రెస్

పట్టణాల్లోనూ పట్టు చాటుకునే యోచన

క్యాబినెట్ భేటీలో బీసీ రిజర్వేషన్లపై చర్చ

పార్టీ పరంగా 42% సీట్లపై తుది నిర్ణయం

మునిసిపోల్స్ తర్వాత పరిషత్ ఎన్నికలు




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 18 (అఖండ భూమి న్యూస్):** పంచాయతీ ఎన్నికల్లో మెజారిటీ సీట్లు దక్కించు కున్న అధికార కాంగ్రెస్ పార్టీ.. ఇదే వేడిలో మునిసి పల్ ఎన్నికలను నిర్వహించాలని యోచిస్తోంది. గ్రామీణ ప్రాంతాలే కాదు.. పట్టణ ప్రాంతాల్లోనూ పార్టీకి, ప్రభుత్వానికి పట్టు ఉందని చాటేందుకు ఇదే మంచి అవకాశమని భావిస్తోంది. అన్నీ కుదిరితే.. జనవరిలోనే మునిసిపల్ ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉందని పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. అయితే, పార్టీ పరంగా జరిగే మునిసిపల్ ఎన్నికలకు ముందే బీసీ రిజర్వేషన్పై ఎలాంటి నిర్ణయం తీసుకోవాలన్న అంశంపై కసరత్తు చేస్తోంది. వాస్తవానికి పంచాయతీ ఎన్నికల్లోనే బీసీలకు 42 శాతం రిజర్వేషన్ను అమలు చేసేందుకు రేవంత్రెడ్డి ప్రభుత్వం అన్ని రకాలుగా ప్రయత్నించింది. ఇందుకోసం ప్రత్యేకంగా జీవో 9 జారీ చేసింది. అయితే, మొత్తం రిజర్వేషన్లు 50 శాతం మించరాదని, పాత రిజర్వేషన్ ప్రకారమే స్థానిక ఎన్నికలను నిర్వహించుకోవచ్చని స్పష్టం చేసిన కోర్టులు.. ప్రభుత్వం తీసుకొచ్చిన జీవోను నిలిపేశాయి. మరోవైపు.. పంచాయతీలకు పాలక వర్గాలు లేకపోవడంతో కేంద్రం నుంచి రావాల్సిన రూ.3వేల కోట్లు ఆగిపోయాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగిసేలోగా ఆ నిధులు రాబట్టుకోవాలని నిర్ణయించిన ప్రభుత్వం.. పాత రిజర్వేషన్ ప్రకారమే పంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు వీలుగా మరో జీవో విడుదల చేసింది. మునిసిపల్, పరిషత్ ఎన్నికలు పార్టీ గుర్తుపై నిర్వహించే ఎన్నికలు కావడంతో బీసీ రిజర్వేషన్లపై ప్రభుత్వం ఒక నిర్ణయానికి రావాల్సి ఉంటుందని చెబుతున్నారు. మొత్తం రిజర్వేషన్లు 50శాతానికి మించకూడదని కోర్టులు ఇప్పటికే స్పష్టం చేసిన నేపథ్యంలో బీసీలకు పార్టీ పరంగా 42 శాతం సీట్లు ఇచ్చి ఎన్నికలకు వెళ్లాలన్న ఆలోచనలో కాంగ్రెస్ ఉంది. వచ్చే క్యాబినెట్ సమావేశంలో ఈ అంశంపై చర్చించి ఒక నిర్ణయానికి వచ్చే ఆస్కారం ఉన్నట్లు తెలిసింది. ముందుగా మునిసిపల్ ఎన్నికలు, ఆ తర్వాత పరిషత్ ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉన్నట్లు పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది.

# ఉపాధి హామీ పథకంలో భారీ మార్పులు కొత్త బిల్లు వివరాలు...

**కామారెడ్డి జిల్లా ప్రతినిధిబీ డిసెంబర్ 18 (అఖండ భూమి న్యూస్):** ఇప్పటి వరకు కొనసాగుతున్న ఎంజిఎన్ఆర్ఇజిఏ స్థానంలో "వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్గార్ %ఢ% ఆజీవిక మిషన్ (గ్రామీణ్)"

అనే కొత్త బిల్లును కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించింది..

ముఖ్య మార్పులు: పని దినాలు: 100 , 125 రోజులు..

అయితే ఏడాదిలో 60 రోజులు బ్రేక్ (వ్యవసాయ సీజన్లో) ఉంటుంది

కొత్త జాబ్ కార్డ్: గ్రామీణ్ రోజ్ గార్ గ్రాంటెడ్ కార్డ్ వాలిడిటీ 3 సంవత్సరాలు మాత్రమే ప్రత్యేక వర్గాలకు స్పెషల్ కార్డ్స్..

నిధుల విధానం మార్పు: ఇప్పటివరకు వేతనం 100% కేంద్రం ఇకపై

ఎన్ ఈ / హిల్ రాష్ట్రాలు: 90% కేంద్రం %-% 10% రాష్ట్రం

ఇతర రాష్ట్రాలు (ఏపీ, తెలంగాణ సహా): 60% కేంద్రం %-% 40% రాష్ట్రం

రాష్ట్రాలపై అదనంగా ?30,000 కోట్లు భారం..

ప్లానింగ్ విధానం: రాష్ట్రాల లేబర్ బడ్జెట్ ఇక ఉండదు. కేంద్రం ముందే నిధులు ఫిక్స్ చేస్తుంది (నర్మటీ అలోక్షన్ ) కరువు/డిమాండ్ పెరిగితే అదనపు ఖర్చు రాష్ట్రాలదే..

పనుల ఎంపిక: వికసిట్ గ్రామపంచాయతీ ప్లాంట్స్ పీఎం ఘాటి శక్తి %అ% తో అనుసంధానం.. నీటి భద్రత, గ్రామీణ మౌలిక సదుపాయాలు, ఉపాధి, వాతావరణ చర్యలపై ఫోకస్..

జరిమానాలు:

పాతది: ?1,000

కొత్తది: ?10,000 వరకు..

మొత్తం బడ్జెట్ అవసరం:



సుమారు ?1.51 లక్షల కోట్లు / సంవత్సరం..

మొత్తం మీద: పని రోజులు పెరిగినా, రాష్ట్రాలపై ఆర్థిక భారం భారీగా పెరిగే అవకాశం..

## 82 మంది హాస్పిటల్ సిబ్బందికి షోకాస్ నోటీసులు జారీ చేసిన జిల్లా కలెక్టర్....



**భువనగిరి డిసెంబర్ 18. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ హాస్పిటల్లో పనిచేస్తున్న 82 మంది ఇబ్బందికి గురువారం నాడు జిల్లా కలెక్టర్ హనుమంతరావు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ఆయన హాస్పిటల్ ను దాదాపు మూడు గంటల పాటు క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా సమయపాటలను పాటించని 69 మందికి, విధులకు గౌరవాధ్యక్షులు అయిన 19 మందికి షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ఆయన ఆకస్మిక తనిఖీలు భాగంగా షానిటెషన్ పనులు సరిగా లేవని ఆగ్రహం వ్యక్తం చేశారు. వివిధ వార్డులలో ఉన్న రోగులతో ఆయన ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన వారితో వైద్య సేవలపై ఆరా తీశారు. వారు పొందుతున్న వైద్యంపై అడిగి తెలుసుకున్నారు. హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న పేషెంట్లకు అందిస్తున్న ఆహారం నాణ్యతను పరిశీలించారు. హాస్పిటల్ అభివృద్ధి, ఇతర మౌలిక సదుపాయాల పనులను ప్రత్యక్షంగా పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హాస్పిటల్లో నాణ్యమైన వైద్యం అందించి, ప్రజల మన్ననాలను పొందాలని సూచించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించే వారిని ఉపేక్షించే ప్రసక్తే లేదని అన్నారు....

## ఎమ్మెల్యే రాజ్ గోపాల్ రెడ్డి కి, మరియు వైన్స్ యజమానులకు, కృతజ్ఞతలు తెలిపిన : కాలనీవాసులు...!

నల్గొండ జిల్లా ప్రతినిధి కురుపాటి గణేష్




**చండూరు డిసెంబర్ 18 (అఖండ భూమి న్యూస్):** మునుగోడు అభివృద్ధి ప్రదాత,మునుగోడు నియోజకవర్గ శాసనసభ్యులు ఎమ్మెల్యే శ్రీ కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ఆదేశానుసారం ఇండ్ల మధ్యలో ఉండే వైన్సుని ఊరి బయట తరలించే విషయంలో బస్టాండ్ సమీపంలో ఇండ్ల మధ్య ఉన్న స్వాగత్ వైన్స్ ని తరలించే విషయంలో అక్కడ స్థానికంగా ఉండే ప్రజలు ధర్నా చేసిన విషయం అందరికీ తెలిసిందే..కానీ స్వర్ణ వైన్స్ యజమాన్యం ఎల్లారెడ్డి వెంకటేశ్వరరావు,వైన్సు తరలించే విషయంలో పది రోజులు గడువు కోరడమైనది..అందుకు కాలనీవాసులు సమతించి అధికారులతో మాట్లాడిన తర్వాత సమయం ఇవ్వడం జరిగింది.మా సమస్యను అర్థం చేసుకొని ఇక్కడినుండి వైన్ షాప్ ను తరలిస్తున్న వైన్స్ యజమానియానికి పెండ్యాల వెంకటేశ్వరరావు,పబ్బతు రెడ్డి ఎల్లారెడ్డి,అధికారులకు కాలనీవాసులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నారు...

## నూతన సర్పంచ్, పాలకవర్గాన్ని సన్మానించిన ఆర్టిఐ కమిషనర్ అయోధ్య రెడ్డి...



**తుర్కపల్లి డిసెంబర్ 18. (అఖండభూమి న్యూస్):** ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలంలోని దత్తాయపల్లి గ్రామ సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీ సహకారంతో విజయం సాధించిన జేరిపోతుల కరుణాకర్, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు గురువారం నాడు హైదరాబాదులో తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన నూతన సర్పంచ్ తో పాటు పాలకవర్గ సభ్యులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. గ్రామ అభివృద్ధి కోసం తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు....

## బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్లో చేరిన నూతన సర్పంచ్.



**భువనగిరి డిసెంబర్ 18. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా పర్యటనలో ఆ పార్టీ కార్యనిర్వహక అధ్యక్షులు కల్వకుంట్ల తారక రామారావు పర్యటన నేపథ్యంలో పార్టీ శ్రేణులు హడావిడి సృష్టిస్తుండగా భువనగిరి మండలంలోని హనుమపురం గ్రామ నూతన సర్పంచిగా బిఆర్ఎస్ పార్టీ మద్దతుతో గెలిచిన నాగపురి సువర్ణ కృష్ణ భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు మెడలో ప్రతి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. గ్రామ అభివృద్ధి కోసం సహకరిస్తానని హామీ ఇచ్చారు....

## అధికార బలంతో రీకౌంటింగ్ పెట్టి ఓడించారు

బిఆర్ఎస్ కార్య నిర్వాహక అధ్యక్షులు కేటీఆర్ ఆరోపణ...







**భువనగిరి డిసెంబర్ 18. (అఖండభూమి న్యూస్):** తెలంగాణ గ్రామ పంచాయతీ ఎన్నికలలో బిఆర్ఎస్ మద్దతుదారులు ప్రజల మద్దతుతో విజయం సాధించినప్పటికీ కాంగ్రెస్ పార్టీ అధికార బలంతో రీ కౌంటింగ్ పెట్టి ఓడించారని బిఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు, మాజీమంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు ఆరోపించారు. గురువారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన సర్పంచుల సన్మాన కార్యక్రమానికి భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైల్ల శేఖర్ రెడ్డి అధ్యక్షత వహించగా ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ దాదాపు 150 గ్రామాలలో ఇదే పరిస్థితిలో ఉన్నాయని చెప్పారు. వీటిపై తప్పకుండా న్యాయస్థానాలను ఆశ్రయించి, విజయం వచ్చేదాకా పోరాడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి, భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ ఇంచార్జి, కురుమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు క్యామ మల్లేశం, ఆలేరు మాజీ ఎమ్మెల్యే సునీత మహేందర్ రెడ్డి, తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్, నగరికల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ కు పార్టీ శ్రేణులు గజమాలతో ఘన స్వాగతం పలికారు.

## బిఆర్ఎస్ పార్టీ కి అతిపెద్ద నాయకత్వం గ్రామీణ ప్రాంతంలోనే ఉంది

మాజీ ఎమ్మెల్యే బిక్షమయ్య...





**భువనగిరి డిసెంబర్ 18. (అఖండభూమి న్యూస్):** గత శాసనసభ ఎన్నికలు, పార్లమెంటు ఎన్నికలు, అసెంబ్లీ ఉపాధి కలలో ఎంతో నష్టపోయిన బిఆర్ఎస్ పార్టీకి ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికలలో గ్రామీణ స్థాయి నాయకత్వం పటిష్టంగా నిలబడి, రాష్ట్ర ప్రభుత్వానికి ఎదు రెడ్డి భారీ విజయాలను సాధించడం గొప్ప విషయం అని ఆలేరు మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్య గౌడ్ అన్నారు. గురువారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జిల్లా వ్యాప్తంగా గ్రామపంచాయతీ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులుగా విజయం సాధించిన వారిని ఆయన బిఆర్ఎస్ పార్టీ కార్యనిర్వహక అధ్యక్షులు కల్వకుంట్ల తారక రామారావు తో కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్ట కాలంలో పార్టీ పక్షాన నిలబడి విజయం సాధించిన వీరుల పోరాటాన్ని ఆదర్శంగా తీసుకొని రానున్న ఎంపిటిసి, జడ్పిటిసి స్థానాలలో మరిన్ని విజయాలను సాధించి, పార్టీకి పునర్ వైభవం తీసుకువచ్చేందుకు పార్టీ శ్రేణులు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సూర్యపేట ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి, భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి, ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు....

## మహేందర్ ను సన్మానించిన కేటీఆర్



**యాదగిరిగుట్ట డిసెంబర్ 18. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలంలోని బాహుపేట గ్రామ సర్పంచ్ గా బిఆర్ఎస్ పార్టీ పక్షాన గెలిచిన కవిడే మహేందర్ ను గురువారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీమంత్రి, బిఆర్ఎస్ పార్టీ కార్యనిర్వహక అధ్యక్షులు కల్వకుంట్ల తారక రామారావు సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో ప్రముఖునిగా వెలుగొందిన వ్యక్తిపై విజయం సాధించడం గొప్ప విషయం అని అన్నారు. అనేక ఇబ్బందులను సైతం ఎదుర్కొని పార్టీ కోసం పనిచేసిన మహేందర్ సేవలను గుర్తించిన ప్రజలు ఆయనను సర్పంచిగా ఎన్నుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు....

## బెల్లంపల్లిలో మొదలుపెట్టిన రోడ్డు పనులను వెంటనే పూర్తి చేయాలి

దుమ్ము ధూళితో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు

వాటర్ ట్యాంకర్ తో మున్సిపల్ అధికారులు దుమ్ము లేవకుండా నీరు చల్లే విధంగా చర్యలు తీసుకోవాలి

ఎంసిపిఐ(యూ)పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ డిమాండ్



**బెల్లంపల్లి డిసెంబర్ 18(అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో గురువారం ఎంసిపిఐ(యూ) పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎంసిపిఐ(యూ)పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ మాట్లాడుతూ..బెల్లంపల్లి పట్టణంలో కాంటానుండి మొదలుకొని ఏరియా ఆసుపత్రి వరకు కొనసాగిస్తున్న రోడ్ల పనులను వెంటనే పూర్తి చేయాలని రోడ్ల పనులు పూర్తికాక బస్సులు బైపాస్ నుండి వెళ్లడం వల్ల ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. అదేవిధంగా బెల్లంపల్లి కాంటా నుండి మొదలుకొని ఏరియా ఆసుపత్రి వరకు దుమ్ము దులితో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారన్నారు.ప్రజలు పడుతున్న అవస్థలను దృష్టిలో పెట్టుకొని వెంటనే మున్సిపల్ అధికారులు చొరవ తీసుకొని రోడ్డు పనులు వేగవంతంగా అయ్యేటట్లు చూడగలని ఎంసిపిఐ(యూ)పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ఎంసిపిఐ(యూ)పార్టీ పట్టణ కార్యదర్శి ఆరేపల్లి రమేష్,ఎం సిపిఐ(యూ)పార్టీ మండల కార్యదర్శి ఆరెపల్లి సతీష్,చింటూ,ఆకాష్,వంశీ, తదితరులు పాల్గొన్నారు...

## ఓడిపోయి హత్యాకాండకు పాల్పడుతున్న తహసీల్దార్ పై చర్యలు తీసుకోవాలి



**సూర్యాపేట, డిసెంబర్ 18 (అఖండ భూమి న్యూస్):** గ్రామ సర్పంచ్ ఎన్నికల్లో ఓడిపోయి ప్రత్యర్థి గెలుపుకు సహకరించిన వారిపై దాడులకు పాల్పడుతూ గ్రామంలో హత్యాకాండను సృష్టిస్తున్న తహసీల్దార్ పై చర్యలు తీసుకోవాలని నూతనకల్ మండలం సోమ్లాతండ సర్పంచ్ గుగులోతు దీపాశంకర్ నాయక్ అన్నారు. సోమ్లాతండ గ్రామంలో సర్పంచ్ ఎన్నికల్లో ఓడిపోయిన తహసీల్దార్ రజిత దేశ్యానాయక్ తన అనుచరులతో కలసి గ్రామానికి చెందిన గుగులోతు విజయ్ పై గోడ్డళ్ళు కర్రలతో దాడి చేయగా పరిస్థితి విషమంగా ఉండడంతో గురువారం సూర్యాపేట జనరల్ ఆసుపత్రిలో ప్రథమ చికిత్స అనంతరం హైద్రాబాద్ కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాము ఎంపీటీసీగా, ఐదేళ్ళు సర్పంచ్ గా పని చేసినా గ్రామంలో ఎలాంటి దాడులు, దౌర్జన్యాలు జరగలేదన్నారు. తహసీల్దార్ దేశ్యానాయక్ తన భార్య రజితను సోమ్లాతండ సర్పంచ్ పోటీలో ఉంచి అధికారం, డబ్బుతో గెలిచేందుకు చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయని గ్రామస్తులు సర్పంచ్ గా తమకే పట్టం కట్టారన్నారు. దీన్ని జీర్ణించుకోలేని తహసీల్దార్ దేశ్యానాయక్ అనుచరులు తమ గెలుపుకు సహకరించిన గుగులోతు విజయ్ పాటు మరి కొందరిపై దాడికి పాల్పడగా విజ య్ కి తీవ్ర గాయాలయ్యాయన్నారు. తహసీల్దార్ అక్రమార్జనకు పాల్పడుతూ ఐదుసార్లు సస్పెండ్ అయ్యాడని అయినా ఆయన ఆగడాలు ఆగడం లేదన్నారు. తన అనుచరులతో గ్రామంలో దాడులకు పాల్పడుతున్న తహసీల్దార్, ఆయన అనచరులపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేశారు. ఆయన వెంట రమేష్, సురేందర్, శ్రీను, వినోద్, శేఖర్ తదితరులు ఉన్నార

## ప్రశాంతంగా ముగిసిన గ్రామ పంచాయతీ ఎన్నికలు





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 18 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లాలో ప్రశాంతంగా నిర్వహించిన పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగస్వామ్యం అయిన అన్ని శాఖల అధికారులకు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ గురువారం అభినందించారు. మూడు దశల్లో నిర్వహించిన గ్రామ పంచాయతీ ఎన్నికలు జిల్లా లో ప్రశాంతంగా ముగిశాయని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ తెలిపారు ఎన్నికల నిర్వహణ లో బాధ్యత గా పని చేసిన వివిధ శాఖల అధికారులను కలెక్టర్ అభినందించారు. ఈ సందర్భంగా గురువారం ఎంపిడిఓ లు, వివిధ ఎన్నికల సిబ్బంది కలెక్టర్ ను శాలువాతో సన్మానించారు.

# 574 హైవే ప్రాజెక్టుల్లో జాప్యం...



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 18 (అఖండ భూమి న్యూస్):** దేశవ్యాప్తంగా 574 జాతీయ రహదారుల ప్రాజెక్టులు ఆలస్యంగా నడుస్తున్నాయని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. వీటిలో 300 ప్రాజెక్టులు ఏడాది, 253 ప్రాజెక్టులు 1-3 ఏండ్లు, 21 ప్రాజెక్టులు మూడేండ్లకుపైగా ఆలస్యమయ్యాయని కేంద్ర రవాణా శాఖ మంత్రి లినితిన్ గడ్కరీ వివరించారు.

## భారతమ్మ మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటు

భారతమ్మ పార్థివ దేహం పై పార్టీ జెండాను కప్పి, పూలమాలలు వేసి నివాళు లు అర్పించిన సిపిఎం శ్రేణులు....



**ఆలేరు డిసెంబర్ 18. (అఖండభూమి న్యూస్):** భారతమ్మ మరణం సిపిఎం పార్టీకి, ప్రజా ఉద్యమాలకు తీరని లోటు అని సిపిఎం జిల్లా నాయకులు ఎంఏ ఇక్బాల్ అన్నారు. గురువారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కొంద గ్రామానికి చెందిన వంగాల భారతమ్మ మరణించిన విషయం తెలుసుకున్న ఆయన పార్టీ నాయకులకు కలిసి హుటాహుటిన భారతమ్మ నివాసానికి వెళ్లి ఆమె పార్థవ దేహం పై సిపిఎం పార్టీ జెండాను కప్పి, పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఎం పార్టీ అభివృద్ధి కోసం భారతమ్మ చేసిన కృషిని వివరించారు. ఆమె మరణం సిపిఎం పార్టీతో పాటు ప్రజా ఉద్యమాలకు తీరని లోటు అని అన్నారు. భారతమ్మ ఆశయాలను నిజం చేసేందుకు పార్టీ శ్రేణులు పాలక ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమించి, దేశంలో దోపిడి రహిత సమసమాజ నిర్మాణం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు జూకంటి పౌలు, తీగల వెంకటేష్, సంగి రాజు, మద్దేబోయిన ఉప్పలయ్య, శివ, మోరిగాడి రమేష్, భారతమ్మ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు....

## తప్పిపోయిన చిన్నారిని తల్లి ఒడికి చేర్చిన గ్రామపంచాయతీ వార్డు సభ్యురాలు....



**వలిగొండ డిసెంబర్ 18. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని మారమ్మ వాడకు తప్పిపోయి వచ్చిన పాప ఏడ్చు కుంటూ తిరుగుతుండగా గమనించిన వార్డు సభ్యురాలు అరుంధతి వివిధ కాలనీలలో తిరుగుతూ పాప ఆచూకీ కోసం కృషి చేశారు. చివరకు పాప తల్లి చిన్నారిని గుర్తించి మన పాప అని చెప్పడంతో ఆమె వివోఏ పద్మ, అంగన్వాడి ఉపాధ్యాయురాలు వసంత, పోలీసుల సమక్షంలో చిన్నారిని ఆమె మాతృమూర్తికి అప్పగించారు. ఈ విషయం తెలుసుకున్న పలువులు అరుంధతి చేసిన కృషిని కొనియాడారు....

అఖండ భూమి
శుక్రవారం 19-12-2025

## 10 గంటల ముందే చార్ట్ ప్రిపరేషన్: రైల్వే శాఖ



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 18 (అఖండ భూమి న్యూస్):** రైలు ప్రయాణాల్లో అనిశ్చితిని తగ్గించేందుకు రైల్వే శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం రైలు బయల్దేరడానికి 4 గంటల ముందు తయారుచేసే రిజర్వేషన్ చార్టును ఇకపై దాదాపు 10 గంటల ముందుగానే ఖరారు చేయాలని నిర్ణయించింది. దీనివల్ల ప్రయాణికులు తమ టికెట్ స్టేటస్ ను ముందుగానే చెక్ చేసుకుని, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవడానికి వీలు కలుగుతుంది. కొత్త టైమింగ్స్ ప్రకారం, ఉదయం 5 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు బయల్దేరే రైళ్లకు తొలి చార్టును ముందు రోజు రాత్రి 8 గంటలకల్లా, మిగిలిన రైళ్లకు కనీసం 10 గంటల ముందుగా రూపొందించాలని రైల్వే బోర్డు తెలిపింది.

## రోడ్డు ప్రమాద బాధితులకు సహాయం చేస్తే 25వేల రూపాయల పారితోషకం

కేంద్రమంత్రి గడ్కరి...



**హైదరాబాద్ డిసెంబర్ 18. (అఖండభూమి న్యూస్):** దేశవ్యాప్తంగా రోడ్డు ప్రమాద బాధితులకు సహాయం చేసిన వారికి 25 వేల రూపాయల రివార్డు అందజేస్తామని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ కీలక ప్రకటన విడుదల చేశారు. రోడ్డు ప్రమాద బాధితులను వైద్య సహాయం కోసం హాస్పిటల్ కు తీసుకు వెళ్లిన వారిని రాహువీర్ (హీరో ఆఫ్ ది రోడ్డు) గుర్తించి, 25వేల రివార్డు ఇస్తామని స్పష్టం చేశారు. పోలీసులు, లీగల్ భయాలు లేకుండా బాధితులకు సహాయం చేయాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారికి సకాలంలో వైద్యం అందిస్తే ప్రతి సంవత్సరం దాదాపు 50 వేల మందిని రక్షించుకోవచ్చునని అన్నారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన బాధితులకు ఏడు రోజులపాటు 1,50,000 వరకు ప్రభుత్వమే వైద్యం కోసం అందిస్తుందని వివరించారు....

## తాటి గడ్డ తండ అయ్యప్ప స్వాములకు అల్పాహారం బిక్ష కార్యక్రమం చేసిన గిరాయి గుట్ట తండ సర్పంచ్ కృష్ణవేణి హరి నాయక్



**రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం డిసెంబర్ 18 (అఖండ భూమి న్యూస్):** షాద్ నగర్ నియోజకవర్గం లో తాటి గడ్డ తాండ లో అయ్యప్ప స్వాముల కు అల్పాహార వితరణ బిక్ష చేసిన కృష్ణవేణి హరి నాయక్ కార్యక్రమం ఘనంగా జరిగింది తొలి అల్పాహార బిక్ష దత్తగా కృష్ణవేణి హరి నాయక్ దపతులు చేతుల మీది గ ఈ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమం లో పాల్గొన్న వారు జకరం లక్ష్మణ్ గురు స్వామి పేంటు నాయక్ పూజారి మరియు గురు స్వామి వస్త్రం నాయక్ హనుమంతు స్వామి లచ్చిరాం స్వామి రాజు నాయక్ స్వామి అఖిల్ స్వామి శ్రీరామ్ స్వామి చరణ్ స్వామి చరణ్ స్వామి యశ్వంత్ స్వామి తదితరులు పాల్గొన్నారు

## వార్డ్ నెంబర్ కు శుభాకాంక్షలు తెలియజేసిన మంత్రి



**కొత్తగూడెం డిసెంబర్ 18 (అఖండ భూమి న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెంలో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా రాష్ట్ర మంత్రిని కలిసిన సందర్భంగా భద్రాచలం గ్రామ పంచాయతీ 12వ వార్డు మెంబర్ కారం దుర్గారావు శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ఆశీస్సులతో గ్రామ పంచాయతీ అభివృద్ధిలో పాల్గొన్నాలని సూచించారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ గాడి విజయ్,రాజేష్,ఆర్.జి సోషల్ మీడియా అసెంబ్లీ కో ఆర్డినేటర్ కొత్త శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన సర్పంచులను సన్మానించిన నరసింహులు





**మోటకొండూర్ డిసెంబర్ 18. (అఖండభూమి న్యూస్):** బుధవారం నాడు జరిగిన గ్రామపంచాయతీ మూడో విడుదల యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూర్ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ సర్పంచ్ గా విజయం సాధించిన భూమండ్ల జయమ్మ శ్రీనివాస్, దిలావర్ పూర్ సర్పంచ్ అంజయ్యలను భారత్ హుమెన్ రైట్స్ జిల్లా కార్యదర్శి మంగ నరసింహులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పరిపాలన చేసి, ప్రజల మన్ననలను పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు బండి నాగయ్య, కూళ్ల నరసింహులు, కోటగిరి ఆంజనేయులు, బుగ్గ నవీన్, కూళ్ల సిద్ధులు తదితరులు పాల్గొన్నారు...

## జగ్గంపేట ప్రీమియర్ లీగ్(జె పి ఎల్) సీజన్ 6 క్రికెట్ పోటీలను ప్రారంభించిన మండల టిడిపి అధ్యక్షులు జీనుమణి బాబు



**కాకినాడ జిల్లా జగ్గంపేట డిసెంబర్ 18 అఖండ భూమి ప్రతినిధి:** శ్రీనివాస్ స్థానిక గుర్రంపాలెం రోడ్ లోని బాలాజీ రైస్ మిల్ ఎదురుగా ఉన్న గ్రౌండ్ లో జగ్గంపేట ప్రీమియర్ లీగ్ (జె పి ఎల్) సీజన్ 6 క్రికెట్ పోటీలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ క్రికెట్ పోటీలను జగ్గంపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జీనుమణి బాబు ప్రారంభించి క్రీడాకారులతో కాసేపు క్రికెట్ ఆడి అలరించారు. జగ్గంపేట టౌన్ నుండి ఆరు టీములు ఈ పోటీలలో పాల్గొంటారని వారం రోజులపాటు ఈ పోటీలు కొనసాగుతాయని ప్రథమ బహుమతి 10,000 రూపాయలు జీను మణిబాబు, రెండో బహుమతి 8000 రూపాయలు దేవరపల్లి మూర్తి, మూడో బహుమతి 7000 పాలచర్ల నాగేంద్ర చౌదరి, విన్నర్స్ కప్పు ఆశీర్వాద్ రియల్ ఎస్టేట్ కేఎస్ రాజు, రన్నర్స్ కప్పు ముక్క సింగరయ్య అందిస్తున్నారని క్రీడాకారులకు భోజన వసతి పాలిక వెంకటరమణ, కాళహస్తి అంజని వరప్రసాద్, గట్టి అయ్యప్ప, గట్టి సాయిరాం సమకూరుస్తున్నారని, టోర్నమెంట్ అంతటికీ బాల్స్ గద్దె కిషోర్, పిలా మణికంఠ అందిస్తున్నారని, వాటర్ మీసేవ శ్రీను అందిస్తున్నారని మెమెంటోస్ స్పాన్సర్ లావేటి నాయుడు, ఫ్రూట్స్ స్పాన్సర్ మహేష్ జ్యూస్ జ్యూస్ షాప్ వారు అందిస్తున్నారని నిర్వాహకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జీను మణిబాబు, దేవరపల్లి మూర్తి, పాలచర్ల నాగేంద్ర చౌదరి, ఆశీర్వాద్ రియల్ ఎస్టేట్ రాజు, రాయి సాయి, పీలా మహేష్, నడ్ల చిరంజీవి, నలమాటి ఆనంద్, బండారు నాని, హరి గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

## పశు గరకోశ వ్యాధి చికిత్స శిబిరం...



**నందికొట్కూరు డిసెంబర్ 18 (అఖండ భూమి న్యూస్):** నందికొట్కూరు నియోజకవర్గం కొణిదెల గ్రామంలో రాష్ట్రీయ గోకుల్ మిషన్ నిధులతో పశుగణాభివృద్ధి సంఘం , కర్నూలు వారి ఆధ్వర్యంలో పశువులలో వచ్చే గరకోశ వ్యాధి చికిత్స శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ శిబిరంలో 53 పశువులు మరియు 32 మంది రైతులు పాల్గొన్నారు. పశు వైద్యులు రైతులకు పాల ఉత్పత్తి , ఆరోగ్యం ఎద లక్షణాల నట్టల నివారణ మరియు లింగ నిర్ధారిత వీర్యం పట్ల అవగాహన కల్పించి పశువులకు చికిత్స చేయడం జరిగింది. ఈ శిబిరానికి డిడి డాక్టర్ రాజశేఖర్ నందికొట్కూరు ఏడి డాక్టర్ వరప్రసాద్, డాక్టర్ పుష్పలత ఇతర పశు వైద్యులు మరియు పశు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# జాతీయ లోక్ అదాలత్ ను విజయవంతం చేయండి

– జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం.రాజేందర్



**కొత్తగూడెం, డిసెంబర్ 18 (అఖండ భూమి న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అన్ని కోర్ట్ లలో డిసెంబర్ 21న (ఆదివారం) తారీకున జరిగే జాతీయ లోక్ అదాలత్ ను విజయవంతం చేయాలనీ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం.రాజేందర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.కాబట్టి మీ మీద కానీ,మీకు తెలిసిన వాళ్ల మీద కానీ,మీ బంధువుల మీద కాని ఏమైనా కేసులు ఉన్నట్లైతే వాటిని (కాంప్రమైజ్ )రాజీ చేసుకోవచ్చని అన్నారు.కక్షిదారులు తమ కేసులను రాజీమార్గంలో పరిష్కరించుకోవడం వలన సమయం,డబ్బు అదా అవుతుందని అన్నారు.పెండింగ్ కేసుల పరిష్కారం కొరకై ఈ లోక్ అదాలత్ ను నిర్వహిస్తున్నామని తెలిపారు.కావున అత్యధిక కేసులను పరిష్కరించడం కొరకు పోలీసు అధికారులు, న్యాయవాదులు,కోర్టు సిబ్బంది కృషి చేయాలని తెలిపారు.

1.యాక్సిడెంట్ కేసులు
2.సివిల్ కేసులు
3.చీటింగ్ కేసులు
4.చిట్ ఫండ్ కేసులు
5.భూతగాదాలు కు సంబంధించిన కేసులు
6.వివాహ బంధానికి సంబంధించిన కేసులు
7.చిన్నచిన్న దొంగతనం కేసులు
8.డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు
9. కుటుంబ తగాదాలు
10. బ్యాంకు లావాదేవీల కేసులు11. టెలిఫోన్ బకాయిల కేసులు
12. కొట్టుకున్న కేసులు
13. సైబర్ క్రైమ్ కేసులు
14. చెక్ బౌన్స్ కేసులు

ఈ లోకదాలత్ లో రాజీ చేసుకుని, కేసును పూర్తిగా క్లోజ్ చేసుకునే అవకాశాన్ని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## వేణుగోపాల స్వామి దేవస్థానంలో అయ్యప్ప నామస్మరణతో మారుమోగే





**చెరుకుపల్లి డిసెంబర్ 18 (అఖండ భూమి న్యూస్):** మండల పరిధిలోని చెరుకుపల్లి గ్రామంలోని శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి దేవస్థానం ప్రాంతం గురువారం అయ్యప్ప నామస్మరణతో మారుమోగింది. నవంబర్ 7వ తేదీ నుండి డిసెంబర్ 18వ తేదీ వరకు శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి చెరుకుపల్లి కమిటీ ఆధ్వర్యంలో ఇక్కడ ఆలయంలో మాల ధారణ స్వాములకు నిత్యం చద్ది కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.. 41 రోజులపాటు మండల దీక్ష కాలంలో స్వాములందరికీ ఎటువంటి లోటు లేకుండా రోజు చద్ది నైవేద్యాలను స్వాములకు అందజేశారు. శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి కమిటీ సభ్యులు, గ్రామస్తులు, దాతలు, మాల ధారణ స్వాముల సహాయ సహకారాలతో నిత్య చద్ది కార్యక్రమాన్ని ఈ ఆలయంలో ఏర్పాటు చేశారు. రోజువారీ 200 నుండి 300 మంది స్వాములు ఇక్కడ చద్ది చేయడం విశేషంగా చెప్పవచ్చు. ఎంతమంది స్వాములు వచ్చిన లేదు.... అనకుండా ...వండిమరి వడ్డించడం గత 18 సంవత్సరాలుగా ఇక్కడ జరుగుతుంది. ఇక్కడ ఆలయంలో చద్ది చేయడానికి చెరుకుపల్లి మండలంలోని గ్రామాల నుండే కాకుండా మండలం చుట్టుప్రక్కల గ్రామాల నుండి సైతం మాలాధారణ స్వాములు ఇక్కడికి వచ్చి చద్ది స్వీకరించడం విశేషం. గురువారంతో 41 రోజుల మండల దీక్ష కాలం పూర్తయిన సందరరేగా స్వామివారికి గణపతి హెూమాన్ని నిర్వహించి మాల ధారణ స్వాములతో పాటు భక్తులకు సైతం విశేష రీతిలో చద్ది, అన్నదానాన్ని నిర్వహించారు. గురువారం విఘ్నేశ్వరుని హెూమాన్ని కమిటీ అధ్యక్షులు కందుల వెంకటేశ్వరరావు దంపతులు నిర్వహించారు.ఈ సందరరేగా విఘ్నేశ్వరునికి- సుబ్రహ్మణ్య స్వామికి- అయ్యప్ప స్వామికి విశేష పూజా కార్యక్రమాలను నిర్వహించి అనంతరం 18 మెట్లు పడిపూజ కార్యక్రమాన్ని అయ్యప్ప స్వామి నామస్మరణతో వైభవంగా నిర్వహించారు. అనంతరం వందలమంది మాలధారణ స్వాములకు, భక్తులకు చద్ది, అన్నదాన కార్యక్రమంలో నిర్వహించారు. కార్యక్రమంలో కమిటీ ఉపాధ్యక్షులు కంచి శ్రీనివాసరావు, కార్యదర్శి ఉయ్యూరు రవీంద్రబాబు, కట్టా శ్రీనివాస్ రావు, ఏవీఎస్ ఆంజనేయ శర్మ , పులిపాక లక్ష్మీనారాయణ,రాధా గురుస్వామి, నాగరాజు స్వామి, రాచంశెట్టి నాగాంజనేయులు, ఉప్పలపాటి వెంకటసుబ్బయ్య, బెల్లంకొండ వెంకటసుబ్బమ్మ, కమిటీ సభ్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నంద్యాల పార్లమెంట్ కు ఒకే సారి 20 బి ఎస్ ఎన్ ఎల్ టవర్లు మంజూరు చేయించి చరిత్ర సృష్టించిన నంద్యాలఎంపీ డాక్టర్ బైరెడ్డి. శబరి

**నందికొట్కూరు డిసెంబర్ 18 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల పార్లమెంట్ నియోజకవర్గానికి కేంద్ర ప్రభుత్వం ద్వారా ఒకే సారి 20 బి ఎస్ ఎన్ ఎల్ ( కేంద్ర ప్రభుత్వ రంగ టెలికామ్ సంస్థ) సెల్ టవర్లు మంజూరు చేయించి చరిత్ర స ృష్టించిన నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి నంద్యాల జిల్లా ప్రజలచే శబాష్ అనిపించుకున్నారు. ఆవిష్కరణలకు నాయకత్వం వహించడానికి భారతదేశం యొక్క నిబద్ధతను కమ్యూనికేషన్, అభివ ృద్ధి చెందుతున్న కమ్యూనికేషన్ టెక్నాలజీలలో భారతదేశాన్ని అగ్రగామిగా మార్చడానికి కేంద్ర ప్రభుత్వం క ృషి చేస్తోంది. అందులో భాగంగా నంద్యాల జిల్లా ప్రజల సెల్ ఫోన్ సిగ్నల్ వ్యవస్థను మెరుగు పరిచి వారి సమస్య పరిష్కరించాలని పార్లమెంట్ లో నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కేంద్ర కమ్యూనికేషన్ శాఖ మంత్రి జ్యోతి రాదిత్య సిందియాను కోరడంతో కేంద్ర కమ్యూనికేష్ శాఖ మంత్రి వెంటనే స్పందించి ఒకే సారి నంద్యాల జిల్లాకు 20 %దీూచీూ% సెల్ టవర్లు ప్రకటించి అందరిని ఆశ్చర్య పరిచారు.

నంద్యాల పార్లమెంట్ నియోజకవర్గం
బనగానపల్లె మండలం చెర్లోకొత్తూరుకు 4%+% కవరేజ్,
బనగానపల్లె మండలం, జ్వాలాపురంకు 4%+% కవరేజ్, బనగానపల్లె మండలం
నిలువుగొండ్లకు, 4%+% కవరేజ్,
బనగానపల్లె మండలం, తమ్మడపల్లెకు,
కల్లూరు మండలం, యాపర్లపాడుకు, కొత్తపల్లె మండలం, ఎర్రమఠంకు, మిద్తూరు మండలం, దేవనూరు కు, 4%+% కవరేజ్ టవర్లు, మిద్తూరు మండలం, జలకనూరుకు, 4%+% కవరేజ్, మిద్తూరు మండలం, రోళ్లపాడుకు 4%+% కవరేజ్, ఓర్వకల్లు మండలం, కేతవరంకు, 4%+% కవరేజ్, ఓర్వకల్లు మండలం, కొమరోల్ కు
4%+% కవరేజ్, ఓర్వకల్లు మండలం,
%చీ%.కొంతలపాడుకు, 4%+% కవరేజ్, అవుకు మండలం, సంగపట్నంకు
4%+% కవరేజ్, మునిమడుగుకు
4 జీ కవరేజ్, నేరేడుచెర్లకు 4%+% కవరేజ్, ఎస్ నల్లబల్లె, 4%+% కవరేజ్,
ఎస్. రంగాపురంకు, సంజామల మండలం, నట్ల కొత్తూరుకు
4%+% కవరేజ్, ఉయ్యాలవాడ మండలం వెల్దాం కు, వెలుగోడు మండలం, గట్టుతండాకు 4 జీ కవరేజ్ బి ఎస్ ఎన్ ఎల్ కొత్త టవర్లు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మంజూరు చేయించి చరిత్ర తిరగ రాచారు. ఆవిష్కరణలను వేగవంతం చేయడానికి కేంద్ర ప్రభుత్వం యొక్క అచంచలమైన నిబద్ధతను కమ్యూనికేషన్ల మంత్రి జ్యోతిరాదిత్య సింధియా అనుచరించి మంజూరు చేసినందుకు, తన నంద్యాల పార్లమెంట్ నియోజకవర్గం ప్రజల సెల్ ఫోన్ సిగ్నల్ కష్టాల పరిష్కారం కోసం ప్రత్యేకంగా క ృషి చేసిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కి బి ఎస్ ఎన్ ఎల్ ( టెలికామ్ కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ ) సలహా కమిటీ సభ్యులు కురువ రమేష్, పెరుమాళ్ళ విజయకుమార్, మధు, చిట్టిబోయిన శ్రీనివాసయాదవ్ లు ధన్యవాదములు తెలిపి, భారత దేశంలో ఒకే సారి, ఒక పార్లమెంట్ కు 20 బి ఎస్ ఎన్ ఎల్ టవర్లు మంజూరు కావడం, నంద్యాల పార్లమెంట్ చరిత్రలో ఒకే సారి 20 సెల్ టవర్లు మంజూరు చేయించడం ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పని విధానంకు నిదర్శనం




అన్నారు.

# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వ్యతిరేకిస్తూ, పాడేరు మెడికల్ కళాశాలలో సిపిఐ పార్టీ ఆందోళన






సిపిఐ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ

**డిసెంబర్ 18 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్రంలో 17 ప్రభుత్వ మెడికల్ కళాశాలలు పిపిపి విధానాన్ని జివో నెం: 590, 107 108లు రద్దు చేయాలని కోరుతూ గురువారం పాడేరు ప్రభుత్వ మెడికల్ కళాశాలలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఐ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వ నూతన వైద్య కళాశాలల్లో పబ్లిక్-ప్రైవేట్ పార్ట్నర్షిప్ (పిపిపి) విధానాన్ని అమలు చేయాలని చంద్రబాబు ప్రభుత్వం తీసుకున్న నిర?యం అత్యంత ప్రమాదకరమైనది. ఈ విధానం సామాజిక న్యాయం, విద్యార్థుల హక్కులు, ఉపాధి భద్రత, పేద, మధ్యతరగతి వర్గాల భవిష్యత్తుపై తీవ్రమైన ప్రతికూల ప్రభావాలు చూపుతుంది. ఇది రాజ్యాంగంలోని మౌలిక సూత్రాలకు విరుద్ధమై, సామాజిక వర్గాల అభ్యున్నతికి భంగం కలిగించే చర్య. రాష్ట్రంలోని 10 నూతన ప్రభుత్వ వైద్య కళాశాలలను పిపిపి విధానంలో ప్రైవేటీకరించాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం జీవో నంబర్ 590ని జారీ చేయడం తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. ఇది కేవలం వైద్య విద్య వెనుక ఉన్న సామాజిక లక్ష్యాన్ని కాకుండా, ఆ విద్యకు అనుబంధమైన ప్రభుత్వ ఆసుపత్రుల్లో చికిత్స పొందే పేద ప్రజల వైద్య సేవలకు కూడా దూరం కలిగిస్తుంది. ప్రభుత్వ రంగంలోని స్థిరమైన ఉద్యోగ అవకాశాలు నిరుద్యోగ యువతకి అందకుండా పోతాయి. ప్రజల ఆరోగ్య హక్కులు, ప్రభుత్వ వైద్య విద్యా వ్యవస్థలు విఛిన్నమవుతాయి. ఈ ఏడాది సెప్టెంబర్ 9న రాష్ట్ర ప్రభుత్వం జివో నెం: 590 విడుదల చేయడం ద్వారా మార్కాపురం, మదనపల్లి, ఆదోని, పులివెందుల, పెనుగొండ, పాలకొల్లు, అమలాపురం, నర్సీపట్నం, బాపట్ల, పార్వతీపురం పాడేరు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన నూతన ప్రభుత్వ వైద్య కళాశాలలను పిపిపి పరిధిలోకి తీసుకురావడం దుర్మార్గం. గత వైసిపి ప్రభుత్వం కొత్తగా 17 వైద్య కళాశాలల ఏర్పాటుతో రాష్ట్రంలో వైద్య సీట్ల సంఖ్య పెరుగుతుందని, వేలాది యువతకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ఆశించడం జరిగింది. కాని గత ప్రభుత్వం జివో నెం: 107, 108లు తీసుకొచ్చి సెల్ఫ్ ఫైనాన్స్ ద్వారా ఆయా మెడికల్ కాలేజీలలో సీట్లను భర్తీ చేయాలని నిర?యించింది. జివో నెం: 107, 108 రద్దు చేయాలని వామపక్ష, విద్యార్థి, యువజన సంఘాలు తీవ్రంగా ఉద్యమించాయి. యాజమాన్య కోటా సీటుకు రూ.12 లక్షలు, ఎన్ఆర్ కోటా సీటుకు రూ.20 లక్షలు వసూలు చేస్తున్నారంటూ ఆనాడు ప్రతిపక్షంలో ఉన్న తెలుగుదేశం, జనసేన పార్టీలు తీవ్రంగా విమర్శించాయి. కాని అధికారం చేపట్టాక అదే కూటమి పార్టీలు జివోలు 107, 108ను రద్దు చేయకపోగా వైద్య విద్యను పిపిపి విధానంలో పూర్తిగా ప్రైవేటుకు అప్పగించేందుకు నిర?యం తీసుకోవడం అన్యాయం. మెడికల్ కాలేజీల పిపిపి విధానం వలన ప్రభుత్వ భూములు, భవనాలు, వసతులు, కాలేజీల ఆసుపత్రులు దాదాపు 60 ఏళ్లపాటు ప్రైవేటు సంస్థల చేతులల్లోకి వెళ్ళిపోతాయి. మొత్తం 1,500 సీట్లు త్వరగా అందుబాటులోకి వస్తాయని, అందులో 75 శాతం సీట్లు కన్వీనర్ కోటా కింద పేదలకు లభిస్తాయని ప్రభుత్వం చెబుతున్నా, 25 శాతం యాజమాన్య కోటా సీట్లను (375 సీట్లు) ఒకొక్కటి రూ.50 లక్షల నుంచి రూ.60 లక్షల వరకు విక్రయించే అవకాశం ఉంది. దీంతో పేద, మధ్యతరగతి వర్గాలకి వైద్య విద్య అందని ద్రాక్షగా మారడమేగాక వైద్యవిద్యలో నాణ్యత, పారదర్శకత లోపించే ప్రమాదముంది. ప్రభుత్వ ఆస్పత్రుల్లో 70 శాతం పడకలు ఉచిత వైద్యసేవల కోసం అందుబాటులో ఉంటాయని ప్రభుత్వం చెబుతున్నా, మిగిలిన 30 శాతం చెల్లింపు పడకల కారణంగా అత్యవసర పరిస్థితులలో పేదలకు చికిత్స అవకాశాలు తగ్గే ప్రమాదముంది. ప్రజలకు ఆరోగ్య సేవ లోపిస్తుంది. పేద, రిజర్వేషన్ వర్గాలకు వైద్య విద్య సీట్లు అందకుండా పోతాయి. ఇది ప్రభుత్వ ఉద్యోగ భద్రతను, రిజర్వేషన్ హక్కులను బలహీనపరచడమే. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ప్రజల అభిప్రాయాన్ని గౌరవించి జివో నెం: 590 తక్షణమే ఉపసంహరించాలి. గత ప్రభుత్వం తీసుకొచ్చిన జివోలు 107, 108లను రద్దుచేయాలి. నూతన వైద్య కళాశాలలను పూర్తిగా ప్రభుత్వ ఆధీనంలోనే నిర్మించి, నిర్వహించాలి. వాటిని శాశ్వత ప్రభుత్వ, ప్రజా ఆస్తులుగా నిలిపి, పేద ప్రజల వైద్య విద్య హక్కును, సామాజిక న్యాయాన్ని, భవిష్యత్ తరాల అవకాశాలను కాపాడాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. ఈ నేపథ్యంలో వైద్యవిద్యను ప్రైవేటు శక్తుల కబంధ హస్తాల నుండి కాపాడుకునేందుకు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నిరంతరం పోరాటం చేస్తుందని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నాయకులు కూడ రాధాక ృష?, పెట్ల పోతురాజు, సింహాచలం, ఉల్లి సూరిబాబు, అమర్, దేవుళ్ళు తదితరులు పాల్గొన్నారు.

అభివందనములతో...
భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) – అల్లూరి సీతారామరాజు సమితి

# వినుత్న ఆలోచనా ధోరణిమార్గమే వైజ్ఞానిక ప్రదర్శనలు : యంఇఓ లు ఆంజనేయులు, మల్లు నాయక్

**యర్రగొండపాలెం: డిసెంబర్ 18 (అఖండ భూమి న్యూస్):** ప్రభుత్వ ఉన్నత పాఠశాల యర్రగొండపాలెం లో జరిగిన మండలస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలను ఆంజనేయులు పాఠశాలలోని 10 వ తరగతి టాపర్ విద్యార్థిని యస్ కె.అర్షియా తో కలిసి ప్రారంభింపచేసి విద్యార్థులలో స్ఫూర్తి నింపారు.యంఇఓ ఆంజనేయులు మాట్లాడుతూ ప్రతీ విద్యార్థిలో ఏదో ఒక క్రొత్త ఆలోచన విధానం స్ఫురిస్తూ వుంటుందనీ దానిని సక్రమమైన మార్గంలో పదును పెట్టాల్సిన అవసరం ఉపాధ్యాయులపై వుంటుందన్నారు.పాఠశాల స్థాయిలో విద్యార్థులను వినూత్నంగా ఆలోచింప చేయాలనీ ఎక్కువగా విద్యార్థులు సమస్యలు అడిగే ఆలోచనా ధోరణి పెంపొందించాలన్నారు.కృత్యాధారిత బోధన ద్వారా , నేడు డిజిటల్ విధానంలో ప్రతీ వ్యవస్థనూ చక్కగా బోధించవచ్చునీ , ఉన్న వనరులను చక్కగా సద్వినియోగం చేసుకోవాలన్నారు.విద్యార్థులకు ఆట పాటలతో పాటు సైన్స్ , గణితం , సాంఘీక శాస్త్ర విషయిలలో ప్రయోగాలు చేయించటం వారిని శాస్త్రీయదృక్పధానికి ప్రేరణగా నిలుస్తుందనీ , సులభంగా అర్ధమవ్వటంతో పాటు చక్కగా గుర్తుంచుకోగలుగుతారన్నారు.విద్యార్థులు తయారుచేసుకు వచ్చిన మోడల్స్ పరిశీలించి వారితో వాటి గురించి అడిగి , వారు చక్కని వివరణ ను ప్రశంసించారు. యంఇఓ2 మల్లూనాయక్



మాట్లాడుతూ విద్యార్థులు మంచి లక్ష్యాలు పెట్టుకుని శాస్త్రీయ దృక్పధంతో చదివినట్లయితే మంచి శాస్త్రవేత్తలుగా అవతరిస్తారనీ , ప ఠశాల స్థాయిలోనే తల్లిదండ్రులు ఉపాధ్యాయులు చక్కని ప్రోత్సాహం అందించి పిల్లలలో వున్న సృజనాత్మకతను వెలికితీయాలన్నారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాదరయ్య మాట్లాడుతూ మారుతున్న కాలాలకనుగుణంగా విద్యా విధానంలో మార్పులు వస్తుంటాయనీ విద్యార్థులు వాటిని అందిపుచ్చుకోవాలనీ , విద్యార్థులు వారికి ఉత్సుకత గల విభాగంలో పాఠశాల స్థాయిలోనే నైపుణ్యం దిశగా అడుగులు వేయాలనీ ఉపాధ్యాయులందరూ అలాంటి విద్యార్థులను ఎప్పుడూ ప్రోత్సహిస్తూ వుంటామన్నారు.కార్యక్రమంలో ముందుగా సర్ సివి



రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.పోటీలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వీరభద్రాపురం ప్రధమ బహుమతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గంజివారి పల్లి ద్వితీయ బహుమతి ప్రభుత్వ ఉన్నత పాఠశాల యర్రగొండపాలెం %ఽ% ఎపిటిడబ్ల్యు ఆర్ యస్ పిటిజీ బాలురు రెండూ పాఠశాలలు సంయుక్తంగా తృతీయబహుమతి గెలుపొందాయి.గెలుపొందిన పాఠశాలల విద్యార్థులకు బహుమతి , ప్రశంసా పత్రం అందజేశారు.కార్యక్రమంలో న్యాయ నిర్ణేతలుగా %యతీ% కాలేజీ అధ్యాపకులు వెంకట నారాయణ, రాజశేఖర్ రెడ్డి, శ్రీనివాస్ రావు వ్యవహరించారు. హరియ నాయక్, శాఖమూరి శ్రీనివాస్, రాంబాబు, శ్యామ్, శివ శంకర్ నాయక్, జ్యోతి తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రత్తిపాడులో భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా కమిటీ సమావేశం

జనవరి 5, 2026 న జిల్లా కలెక్టరేట్ల వద్ద జరిగే నిరసనకు అధిక సంఖ్యలో రైతులు తరలిరావాలని పిలుపు

విద్యుత్ సమస్యలపై సంబంధిత అధికారులకు వినతిపత్రం

మొంథా తుఫాను బాధిత రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్

**ప్రత్తిపాడు, డిసెంబర్ 18 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా నియోజకవర్గ కేంద్రమైన ప్రత్తిపాడు మునిసిబు వారి రామాలయంలో భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా కమిటీ సమావేశం



జిల్లా అధ్యక్షుడు రాసంశెట్టి రాజా అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యల్లపు సూర్యనారాయణ వ ం ం ఖ్య అ తి ది: ౧౼ వ౼జ ర య్యా ర ం . ఆ య ం న మాట్లాడుతూ జనవరి 5,2026 వ తేదిన అన్ని జిల్లాల కలెక్టరేట్ల వద్ద రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న నిరసనల్లో భాగంగా కాకినాడ జిల్లా నుండి కూడా అధిక సంఖ్యలో రైతులు పాల్గొని నిరసన తెలియజేయాలని కోరారు.జిల్లా ఉపాధ్యక్షుడు నీలగిరి చిట్టిబాబు మాట్లాడుతూ ఇటీవల భీభత్సం సృష్టించిన మొంథా తుఫాను ప్రభావంతో నష్టపోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం అందించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు.కోశాధికారి కంపరపు నాగేశ్వరరావు మాట్లాడుతూ జిల్లాలో అనేక చోట్ల రైతుల పొలాల్లో విద్యుత్ స్తంభాలు ఒరిగిపోయి తీగలు మనుషులకు తగిలే ఉన్న సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదని ఆవేదన చెందారు.జరగకూడనిది ఏమైనా జరిగితే సంబంధిత అధికారులే బాధ్యత వహించాలని,ఉదాహరణకు పెదశంకర్లపూడిలో 122-2 సర్వే నంబర్లో అలాగే లంపకలోవ 9- 1 మరియు 9-2 సర్వే నంబర్లలో వేలాడుతున్న కరెంట్ తీగలే అన్నారు.జిల్లా అధ్యక్షుడు రాసంశెట్టి రాజా మాట్లాడుతూ ప్రత్తిపాడు మండలంలో ప్రధాన జలాశయం అయిన సుబ్బారెడ్డి సాగర్ మదుం(తూము)ల షట్టర్లు పనిచేయక నీరు వృధాగా పోతోందని,అలాగే పెదశంకర్లపూడిలో వెంకన్న దొర చెరువు తూముల పరిస్థితి మరీ దారుణంగా ఉందని,మెరక మదుం షట్టర్ విరిగిపోయి ఏడాది గడుస్తున్న సంబంధిత అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదన్నారు.రైతులు మదుం తీయాలన్నా,కట్టాలన్నా అనేక వ్యయప్రయాసలకు గురికావాల్సి వస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు కాకిలేటి వీర్రాజు,కందా వీరవెంకట సత్యన్నారాయణ,కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షుడు కందా వీరాస్వామి, బిజెపి సీనియర్ నాయకులు సింగిలిదేవి సత్తిరాజు తదితరులు పాల్గొన్నారు.అనంతరం విద్యుత్ సమస్యలపై ప్రత్తిపాడు ఎడిఇకి వినతి పత్రం ఇచ్చి పై సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరారు.

# హైందవ కుటుంబ వ్యవస్థలో నైతిక విలువలు రావాలి

**దేవనకొండ డిసెంబర్ 18 (అఖండ భూమి న్యూస్):** హైందవ కుటుంబ వ్యవస్థలో నైతిక విలువలు తీసుకుని రావాలని లలితా పీఠం మేడ సుబ్రహ్మణ్యం స్వామి అన్నారు. గురువారం తిక్క స్వామి దగ్గర గల కళ్యాణమంటపములో హిందూ ధర్మ సమ్మేళన సమావేశం ఘనంగా జరిగినది. ఈ సమావేశానికి ఆర్ఎస్ఎస్ కర్నూలు జిల్లా ప్రచారక్ వెంకట శేషు అధ్యక్షత వహించారు. భారతదేశ పౌరుడు దేశభక్తిని కలిగి ఉండాలని అప్పుడే భారతదేశం ప్రపంచ దేశాల ముందు నిలబడగలుగుతుందని అన్నారు. నేడు కుటుంబ వ్యవస్థలో నైతిక విలువలు దిగజారి పోవడానికి ప్రధాన కారణము కుటుంబంలోని వ్యక్తులేనని దీనిని సరిదిద్దుకోవడానికి కుటుంబంలోని తల్లిదండ్రులు పిల్లలకు నైతిక విలువల గురించి, క్రమశిక్షణ గురించి నేర్పాల్సిన అవసరం ఎంతైనా ఉన్నానని ఆయన అన్నారు. ఈ సమావేశంలో వెల్దుర్తి హనుమాన్ జంక్షన్ వ్యవస్థాపకులు రామాంజనేయ స్వామి మాట్లాడుతూ హైందవ సంస్కృతిని హైందవ సాంప్రదాయాన్ని ఆచారాలను ప్రపంచ దేశాల ముందు వివేకానందుడు ఘనంగా తెలియపరచడం జరిగిందని అన్నారు. అమెరికాలోని చికాగోలో జరిగినటువంటి హైందవ సమ్మేలానికి భారతదేశము నుంచి వెళ్లిన వివేకానందుడు హైందవ సంస్కృతిని గురించి ఘనంగా ప్రపంచ దేశాలకు చాటి చెప్పడం జరిగిందని ఇలాంటి సంస్కృతి కలిగిన భారతదేశం పట్ల ప్రతి పౌరుడు దేశభక్తిని కలిగి ఉండాలని అన్నారు. భీమ లింగేశ్వర స్వామి దేవస్థానం అధ్యక్షులు గూడూరు లక్ష్మిరెడ్డి స్వామి మాట్లాడుతూ ప్రజలలో ఆర్భాటముతో కూడినటువంటి భక్తి భావాలు కలిగి ఉన్నాయి, గాని నైతికముతో కూడినటువంటి భక్తి భావాలు అనగారి పోతున్నాయని ప్రజలలో నైతిక భావాలతో కూడినటువంటి భక్తి ప్రవర్తులు పెరగాలని ఆయన అన్నారు. సమాజంలోని పౌరులకు దేశభక్తి ఎప్పుడైతే హైందవ సంస్కృతిలో భారతదేశంలో పెరుగుతుందో అప్పుడే దేశము దృఢంగా నిలబడుతుందని ఆయన అన్నారు. ఆర్ఎస్ఎస్ కర్నూలు జిల్లా ప్రముఖ వెంకట శేషు మాట్లాడుతూ హిందూ నిర్మాణం కోసం హిందువులలో ఆత్మవిశ్వాసాన్ని నింపడం కోసం, ఆర్ఎస్ఎస్ నిరంతరము శ్రమిస్తూ హిందూ సమాజాన్ని జాగృతం చేస్తుందని ఆయన చెప్పారు. దేవనకొండలో హిందూ ధర్మ సమ్మేళనం జరగటం ఎంతో హర్షించదగ్గ విషయమని ఇలాంటి వ్యవస్థలు ప్రతి గ్రామంలోనూ జరగాల్సిన అవసరం ఎంతయిన ఉన్నదని అన్నారు.



దీనికోసం హైందవులందరూ కూడా నడుము కట్టుకొని గ్రామాలలో హైందవ సంస్కృతిని పెంపొందించాలని దేశభక్తి భావాలను, దైవ భక్తి భావాలను భక్తి భావాలను పెంపొందించాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో నెల్లిబండ్ల మల్లికార్జున రెడ్డి అలారదిన్నె మల్లికార్జున గౌడ్, పులికొండ రామాంజనేయులు కొత్తపేట భీమేషు పాలకుర్తి వీరేశు దేవనకొండ వీరయ్య కప్పట్రాళ్ల కౌలుట్ల, నేల తలమర్రి రంగాచారి తలమారి రాముడు, దేవనకొండ నాగేంద్ర, వీరాచారి, రఘునాథ్, సురేంద్ర కౌలుట్ల లింగారెడ్డి రామాంజనేయులు వెలంకూరు రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు

## మల్లి సాలలో పరిశుద్ధ నూతన ప్రార్ధన మందిరం ప్రారంభోత్సవం చేసిన జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్

20 లక్షల రూపాయలతో ప్రార్ధన మందిరం నిర్మించిన టిడిపి సీనియర్ కార్యకర్త ఆకుమర్తి గణేష్





**కాకినాడ జిల్లా జగ్గంపేట డిసెంబర్ 18 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేట మండలం మల్లిశాల గ్రామంలో తెలుగుదేశం సీనియర్ కార్యకర్త ఆకుమర్తి గణేష్ 20 లక్షల రూపాయలతో నిర్మించిన పరిశుద్ధ నూతన ప్రార్ధన మందిరం ప్రారంభోత్సవ కార్యక్రమంలో కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రార్ధనా మందిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈ ప్రార్ధన మందిరం నిర్మాణ కర్త ఆకుమర్తి గణేష్ మాట్లాడుతూ 2021 వ సంవత్సరంలో మా ప్రియతమ నాయకుడు, మా ఆరాధ్య దైవం జ్యోతుల నెహ్రూ కి గుండెపోటు రావడంతో ఆరోజు ప్రభువును ప్రార్ధించి మా నాయకుడికి ఏ అనారోగ్య సమస్య లేకుండా జగ్గంపేట శాసనసభ్యుడిగా విజయం సాధిస్తే మీకు పరిశుద్ధ ప్రార్ధన మందిరం నిర్మిస్తానని ప్రభువుని కోరుకున్నానని ఆయన నా కోరిక నెరవేర్చడంతో 20 లక్షల రూపాయల సొంత నిధులతో ఈరోజు ఈ పరిశుద్ధ నూతన ప్రార్ధన మందిరం మా ప్రియతమ యువనేత కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ చేతులమీదుగా ప్రారంభించుకున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, జీను మణిబాబు, పైడిపాల సూరిబాబు, అత్తులూరి నాగబాబు, ముండ్రు కృష్ణారావు (ఎర్రబాబు) సర్పంచ్ సర్వసిది నూక రత్నం లక్ష్మణరావు, పైడిపాల సత్తిబాబు, పల్లికొండ భద్రం, సియాధుల పెద్దకాపు, తొట్టిపూడి నాగేశ్వరరావు, పాస్టర్స్ ఆకుమర్తి సతీష్, గోరంట్ల కుమార్ పాల్, మిరియాల సత్యనారాయణ, తోగరు యేసు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ను గజమాలతో సత్కరించిన రాష్ట్ర కాపు నేత, రాష్ట్ర టిడిపి కార్యదర్శి వాసిరెడ్డి ఏసుదాసు





**కాకినాడ జిల్లా జగ్గంపేట డిసెంబర్ 18 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా రెండోసారి నియమితులైన ప్రస్తుత అధ్యక్షులు, జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ కుమార్ ని ఘనంగా గజమాలతో సత్కరించి స్వీట్స్ పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలియజేసిన రాష్ట్ర కాపు జేఏసీ నాయకులు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి, మాడుగుల నియోజకవర్గ పరిశీలకులు వాసిరెడ్డి ఏసుదాసు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు భుజాన మోసిన వ్యక్తి జ్యోతుల నవీన్ అని ఆయన నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ జిల్లాలో మొన్న జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో విజయదుంబెబి మోగించిందని మళ్లీ ఆయన నాయకత్వంలో కాకినాడ జిల్లా లో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీని విజయవంతంగా గెలిపించి కాకినాడ జిల్లాలో తెలుగుదేశం పార్టీకి తిరుగు లేదని నిరూపిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## టి రాయవరంలో రైతులకు యూరియా కార్డులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే సత్యప్రభ



**ప్రత్తిపాడు, డిసెంబర్ 18 (అఖండ భూమి న్యూస్):** రైతులకు యూరియా కష్టాలను లేకుండా చేయడానికే యూరియా కార్డు విధానం ప్రభుత్వం తీసుకొచ్చిందని ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ అన్నారు.ప్రత్తిపాడు మండలం టి రాయవరం గ్రామంలో మండల వ్యవసాయ శాఖ అధికారిణి జోకా అమృత ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా ముఖ్యఅతిథిగా హాజరై రైతులకు యూరియా కార్డులను అధికారికంగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ క్రాప్ నమోదు చేయించుకున్న రైతులకు రబీ పంటల సాగు సమయంలో ప్రతి ఎకరానికి 3.5 బస్తాల యూరియా ఈ యూరియా కార్డు ద్వారా అందజేయబడుతుందని ఆమె అన్నారు.రైతులకు అవసరమైన ఎరువులు సమయానికి,సరైన మోతాదులో ఎలాంటి అవకతవకలు లేకుండా అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ యూరియా కార్డు విధానాన్ని అమలు చేస్తోందని ఎమ్మెల్యే వివరించారు.అర్హులైన ప్రతి రైతుకు,వారు సాగు చేస్తున్న ప్రతి ఎకరానికి అవసరమైన యూరియా పూర్తిగా పారదర్శకంగా అందించడమే ఈ పద్ధతి ప్రధాన లక్ష్యం అని ఆమె స్పష్టం చేశారు.ఇప్పటి వరకు యూరియా పంపిణీలో ఎదురవుతున్న సమస్యలను తొలగించి,నకిలీ లేదా అక్రమ విక్రయాలకు అడ్డుకట్ట వేయడానికి ఈ కార్డు విధానం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. రైతులు తమ ఈ క్రాప్ నమోదు తప్పనిసరిగా చేయించుకొని,ప్రభుత్వం కల్పిస్తున్న ఈ సదుపాయాన్ని పూర్తిగా వినియోగించుకోవాలని ఆమె సూచించారు.ఈ కార్యక్రమంలో ఏడిఏ జి శ్రీనివాసరావు,రాష్ట్ర ఖాదీ,గ్రామీణ పరిశ్రమల డైరెక్టర్ కొమ్ముల కన్నబాబు,లంపకలోవ సొసైటీ చైర్మన్ వరుపుల రామకృష్ణ,సుబ్బారెడ్డి సాగర్ చైర్మన్ ఇళ్ల అప్పారావు,కూటమి నాయకులు మేడిశెట్టి బాబీ,తటవర్తి సుబ్బారావు,అడ్డాల త్రిమూర్తులు,కరణం సుబ్రహ్మణ్యం,గాబు సుభాష్ తదితరులు పాల్గొన్నారు..

## కోటి సంతకాల ప్రతులు గవర్నర్ కు అందచేసే కార్యక్రమంలో వైఎస్ జగన్మోహన్రెడ్డితో ముదునూరి



**ప్రత్తిపాడు, డిసెంబర్ 18 (అఖండ భూమి న్యూస్):** మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా వైసిపి అధినేత జగన్మోహన్రెడ్డి ఆదేశాలతో చేపట్టిన సంతకాల సేకరణ కోటి దాటిందని ప్రైవేటీకరణపై ప్రజల అభిప్రాయాలు సంతకాల ద్వారా చెప్పారని ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి నేత,నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు ముదునూరి మురళి కృష్ణం రాజు అన్నారు.తాడేపల్లి వైసీపీ కేంద్రం కార్యాలయం మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ రాష్ట్రంలో కోటి సంతకాల ప్రతులు లోక్ భవన్‌కు పంపించే కార్యక్రమం విజయవంతంగా గవర్నర్ కు అందజేసే కార్యక్రమం అధినేత జగన్మోహన్రెడ్డితో కలిసి పాల్గొనడం జరిగిందని మురళి రాజు తెలిపారు.అనంతరం ఆయన స్థానిక మీడియాతో మాట్లాడుతూ కూటమి తీసుకుంటున్న వ్యతిరేక నిర్ణయాలకు ప్రజలు సంతకాలతో బదులిచ్చారన్నారు.

## దానధర్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

దాని ధర్మ ట్రస్ట్ ప్రతినిధి డివిడిప్రసాద్





**కొయ్యూరు అల్లూరి జిల్లా డిసెంబర్ 18 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా కొయ్యూరు మండలం పరిధి పలు గ్రామాల్లో దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ మరియు దాతల సహకారంతో సుమారు 500 మంది నిరుపేదలకు వృద్ధులకు ట్రస్ట్ ప్రతినిధి డివిడి ప్రసాద్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఏజెన్సీ ప్రాంతంలో అత్యల్ప ఉష్ో?గ్రతలు నమోదు అవుతుండడంతో మహిళలు వృద్ధులు చిన్నపిల్లలు చలికి తాళలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. చలి నుండి కొద్దిపాటి ఉపశమనం కలిగించే చర్యల్లో భాగంగా దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో దుప్పట్లను సేకరించి గిరిజన ప్రాంతాల్లో పంపిణీ చేస్తున్నట్లు ప్రసాద్ తెలిపారు. మారుమూల గ్రామాల్లో ఉన్న వృద్ధులు మహిళల అభ్యర్థన మేర ఆయా ప్రాంతాల్లో పంపిణీకు చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమాలకు దాతలు సహకరించి విరాళాలు అందజేయవలసిందిగా కోరారు.

## మండల విద్యా వైజ్ఞానిక ప్రదర్శన ఆవిష్కరించిన జిల్లా విద్యాశాఖ అధికారి..





**ఐ పోలవరం డిసెంబర్ 18 (అఖండ భూమి న్యూస్):** జడ్పీహెచ్ఎస్ జి. వేమవరం ఐ పోలవరం మండలం నందు మండల స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించబడినది. ఈ కార్యక్రమమునకు జిల్లా విద్యాశాఖ అధికారి పి. నాగేశ్వరావు జిల్లా సైన్స్ అధికారి జి సుబ్రమణ్య, డిసిబి సెక్రెటరీ బి.హనుమంతరావు మండల విద్యాశాఖ అధికారులు నల్లమిల్లి కొండారెడ్డి, వీధి సురేష్ బాబు, జి.వేమవరం గ్రామ సర్పంచ్ నల్ల సుదర్శన్,ఎంపీటీసీ సభ్యులు చోడిశెట్టి జ్యోతి నాయుడు, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ బసవ అప్పారావు మరియు పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులు ప్రధానోపాధ్యాయులు వారణా సుభద్ర లక్ష్మీదేవి, మండల సైన్స్ ఆఫీసర్ వరద శ్రీనివాసరావు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు. ఈ కార్యక్రమమునకు మండలంలోని 11 ఉన్నత పాఠశాలలో రెండు ప్రాథమికోన్నత పాఠశాలల నుండి విద్యార్థులు సుమారుగా 100 ప్రాజెక్టులను ప్రదర్శించడం జరిగినది. ప్రదర్శించిన ప్రాజెక్టులో థీమ్ లవారీగా ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులను అందడం జరిగినది. మండల స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థులందరికీ ప్రశంసా పత్రాలను అందడం జరిగినది. ఈ కార్యక్రమంనకు న్యాయం నేతలుగా వేగిరాజు వెంకట నారాయణ జూనియర్ కాలేజ్ ఐ పోలవరం నందు పనిచేయుచున్న పి వెంకటేశ్వరరావు గారు ధనలక్ష్మి గారు న్యాయం నేతలుగా వ్యవహరించడం జరిగినది.

## స్థానిక సంస్థలపై ప్రత్యేక దృష్టి మండల కన్వీనర్ మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డి



**నందికొట్కూరు, డిసెంబర్ 18 (అఖండ భూమి న్యూస్):** నందికొట్కూరు మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్‌గా బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచే పార్టీ బలోపేతమే తన ప్రధాన లక్ష్యమని మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డి స్పష్టం చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామస్థాయి నుంచి పార్టీని మరింత పటిష్టం చేసి, ఎంపిటిసి, సర్పంచ్ స్థానాల్లో టిడిపి అభ్యర్థుల గెలుపు కోసం నాయకులు, కార్యకర్తలతో కలిసి సమిష్టిగా కృషి చేస్తామని తెలిపారు. అలాగే 2029 సార్వత్రిక ఎన్నికలను లక్ష్యంగా చేసుకుని వ్యూహాత్మక కార్యాచరణ రూపొందించి ముందుకు సాగుతామని ఆయన వెల్లడించారు. తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే, పునాది అన్నారు.వారిని సమన్వయం చేసుకుంటూ ప్రతి గ్రామంలో పార్టీని మరింత బలంగా నిలబెట్టేందుకు నిరంతరం శ్రమిస్తామని మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

## కూటమి పాలనలో పాడిరైతులకు పూర్వవైభవం: మినీ గోకులం షెడ్ల ప్రారంభం..

పశుసంపద అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబాటు: ఎమ్మెల్యే గిత్త జయసూర్య..



**నందికొట్కూరు, డిసెంబర్ 18 (అఖండ భూమి న్యూస్):** మిడ్తూరు మండల పరిధిలోని చౌట్కూర్ గ్రామంలో రూ.2 లక్షల 30 వేల వ్యయంతో నిర్మించిన మినీ గోకులం షెడ్లను నంద్యాల పార్లమెంట్ ఇంచార్జ్ మాండ్ర శివానందరెడ్డి, నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య గురువారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే గిత్త జయసూర్య మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వ పాలనలో గోకులం షెడ్ల పథకాన్ని పూర్తిగా విస్మరించారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పాడిరైతులకు మళ్లీ పూర్వవైభవం తీసుకురావాలనే లక్ష్యంతో పలు చర్యలు చేపడుతోందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పశుపోషణతో పాటు కోళ్ల పెంపకం, గొర్రెలు, మేకల పెంపకానికి అనుకూలమైన వసతులు కల్పిస్తూ పెంపకందారులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. పశువుల నివాసానికి కొద్దిపాటి స్థలం ఉన్న లబ్ధిదారులకు 'మినీ గోకులం' పేరుతో షెడ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు చెప్పారు. అనంతరం నంద్యాల పార్లమెంట్ ఇంచార్జ్ మాండ్ర శివానందరెడ్డి మాట్లాడుతూ పశుసంపద అభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందన్నారు. పశువులు కలిగిన అర్హులైన లబ్ధిదారులకు మినీ గోకులం షెడ్లు నిర్మించి అందజేస్తూ వారి ఆదాయాన్ని పెంచేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, సంబంధిత ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## మండల స్థాయి సైన్స్ వృత్తి నైపుణ్య పోటీలు నిర్వహించిన మండల విద్యాశాఖ అధికారులు ఎం.వెంకట భాస్కర్ ఎం.జే ఇందిరా ప్రసాద్‌లిఎల్







**పుల్లల చెరువు డిసెంబర్ 18 (అఖండ భూమి న్యూస్):** పుల్ల చెరువు మండలంలో మండల స్థాయి సైన్స్ ఫెయిర్ కార్యక్రమం గురువారం నాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పుల్లలచెరువు నందు నిర్వహించబడినదని మండల విద్యాశాఖ అధికారులు ఎం.వెంకట భాస్కర్, ఎం.జే ఇందిరా ప్రసాద్ తెలియజేశారు. మండల స్థాయిలో మొత్తం ఏడు రకాల థీమ్స్ నందు ప్రాజెక్టు లలో విద్యార్థులు పోటీపడతారని వారిలో ప్రథమ స్థానం నిలిచిన పాఠశాలల విద్యార్థులు జిల్లాస్థాయిలో జరిగే సైన్స్ ఫెయిర్ నందు పాల్గొంటారని మండల విద్యాశాఖ అధికారులు తెలియజేశారు. పుల్లలచెరువు అన్ని మండలాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు సైన్స్ వృత్తి నైపుణ్య పోటీలో పాల్గొని విద్యార్థులు చేసినటువంటి సైన్స్ ప్రాజెక్టులను మండల విద్యాశాఖ అధికారులకు వివరించారు. ఈ సైన్స్ ఫెయిర్ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు,మండలంలో ఉన్నటువంటి అన్ని ఉన్నత పాఠశాలల సైన్స్ టీచర్లు మరియు ప్రాజెక్ట్ తయారుచేసిన విద్యార్థులు పాల్గొన్నారు.

## ఐ.పోలవరం గ్రామ పంచాయతీలో 'చెత్త నుంచి సంపద' కేంద్రానికి కొత్త ఊపిరి




**రంపచోడవరం, డిసెంబర్ 18 (అఖండ భూమి న్యూస్):** రి సీతారామరాజు జిల్లా రంపచోడవరం మండలంలోని ఐ. పోలవరం గ్రామ పంచాయతీలో చెత్త నుంచి సంపద తయారు చేసే కేంద్రాన్ని మరింత సమర్థవంతంగా అభివృద్ధి చేయాలని అధికారులు నిర్ణయించారు. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ అదనపు కమిషనర్ ఆదేశాల మేరకు, జిల్లా పంచాయతీ అధికారి కె.పి. చంద్రశేఖర్ సూచనలతో, ప్రస్తుతం ఉన్న స్థానిక శిక్షణ కేంద్రాన్ని సుప్రీమ్ స్థానిక శిక్షణ కేంద్రంగా మార్చేందుకు చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసే ప్రక్రియపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. సేంద్రియ ఎరువు తయారీ విధానాలు, స్వయంచాలక వాయిస్ స్పందన సేవ (వాయిస్ కాల్స్) ద్వారా సమాచార పంపిణీ అంశాలపై ప్రతి ఇంటికి చేరువగా ప్రచారం చేస్తున్నారు. చెత్త నుంచి సంపద కేంద్రం షెడ్‌లో సేంద్రియ ఎరువు తయారీని వేగవంతం చేయడానికి స్థానిక సర్పంచ్ కుంజం వెంకటలక్ష్మి రామకృష్ణ, మండల పరిషత్ అధ్యక్షురాలు బంధం శ్రీదేవి కలిసి వానపాములను వర్మీ గుంతల్లో విడిచారు. దీంతో గ్రామంలో పర్యావరణ పరిరక్షణతో పాటు సేంద్రియ వ్యవసాయానికి దోహదం చేకూరుతుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ వనరుల కేంద్ర వనరుల వ్యక్తి మోహన్, క్షేత్ర సాంకేతిక సమన్వయకర్త సుబ్బారావు, పంచాయతీ కార్యదర్శి మహేష్‌తో పాటు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడమే లక్ష్యంగా ఇలాంటి కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని వారు వెల్లడించారు.

## కామ్రేడ్ వినోద్ మిశ్రా 27వ వర్ధంతి: నందికొట్కూరులో ఘన నివాళులు..



**నందికొట్కూరు డిసెంబర్ 18 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా నందికొట్కూరులో సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ మూడవ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ వినోద్ మిశ్రా 27వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళుల కార్యక్రమం గురువారం నిర్వహించారు. నందికొట్కూరు పట్టణంలోని శ్రీలక్ష్మి ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ గోడౌన్‌లో ఏర్పాటు చేసిన సదస్సులో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ పి. వెంకటేశ్వర్లు, కామ్రేడ్ ఎస్. నాగార్జున ప్రసంగిస్తూ%ూ% కామ్రేడ్ వినోద్ మిశ్రా భారత కమ్యూనిస్టు ఉద్యమానికి విప్లవాత్మక దిశానిర్దేశం చేసిన మహానేత అని కొనియాడారు. ప్రజాస్వామ్య, లౌకిక భారత నిర్మాణానికి మాస్ పోరాటాలే మార్గమని ఆయన ఆలోచనలు నేటికీ ప్రాసంగికమని పేర్కొన్నారు. ప్రస్తుత మోడీ ప్రభుత్వం ఫాసిస్టు విధానాలతో ప్రజాస్వామ్యంపై దాడులు చేస్తోందని విమర్శించారు. ఈ పరిస్థితుల్లో కామ్రేడ్ వినోద్ మిశ్రా చూపిన మార్గంలో పార్టీని బలోపేతం చేస్తూ ప్రజా ఉద్యమాలను మరింత ఉధృతం చేయాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత్త, సామాజిక సేవకుడు గుజ్జుల గౌరీశ్వర్ నాయుడు పాల్గొని, నూతన రాష్ట్ర కమిటీ సభ్యులకు సన్మానం నిర్వహించారు. నందికొట్కూరు, జూపాడుబంగ్లా మండలాల పార్టీ నాయకులు, చెరుకుచర్ల.గాబ్రియల్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మత్స్యకార నాయకుడు మాజీ శాసనసభ్యులు దివంగత రక్ష హరికృష్ణ15 వర్ధంతి.



**యానం డిసెంబర్ 18 (అఖండ భూమి న్యూస్):** యానాం మత్స్యకార నాయకుడు మాజీ శాసనసభ్యులు దివంగత రక్ష హరికృష్ణ 15 వ వర్ధంతి సందర్భంగా ఆయన కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన ప్రాంతీయ పరిపాలన అధికారి అంకిత్ కుమార్ ఐ.ఎ.ఎస్, ఎస్పీ-వరదరాజన్, ఎస్.ఐ లు పునీత్ రాజ్,శేరు నూకరాజు, కుటుంబ సభ్యులు రక్ష హరి, మరియు కొల్లు ప్రసాద్,మట్టపర్తి శ్రీను తదితరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా శేరు నూకరాజు మాట్లాడుతూ రక్ష హరికృష్ణ యానాం రీజెన్సీ కార్మికుల హక్కుల కోసం పోరాడారని,ట్రేడ్ యూనియన్ లు స్థాపించి వాటి నిర్వహణలో చురుకైన పాత్రపోషిస్తూ ప్రజల ఆదరాభిమానాలు పొందారని,1990 శాసనసభ ఎన్నికల్లో డీ.ఎం.కే. పార్టీ తరుపున పోటీచేసి విజయం సాధించారని, హరికృష్ణ తన జీవితాన్ని పదవులకు కాదు ప్రజలకు అంకితం చేసిన మహోన్నత వ్యక్తి...బడుగు-బలహీన వర్గాల కోసం అహర్నిశలు శ్రమించిన వ్యక్తి,ఎంతోమంది పేదలకు ఆయన ఆశ్రయం-ధైర్యం ఆపన్న హస్తంమని ఈ సందర్భంగా నూకరాజు తెలిపారు..

## నందికొట్కూరు శాలివాహన సంఘం నూతన కమిటీ ఎన్నిక



**నందికొట్కూరు డిసెంబర్ 18 (అఖండ భూమి న్యూస్):** నందికొట్కూరు పట్టణంలోని సుంకులమ్మ గుడి ఆవరణలో గురువారం నందికొట్కూరు నియోజకవర్గ శాలివాహన సంఘం నూతన కమిటీ ఎన్నికలు నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షుడు మద్దయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి బలరాం, పరిశీలకుడు నాగేశ్వరరావు హాజరయ్యారు. ఈ ఎన్నికల్లో సంఘ అధ్యక్షుడిగా పకీరయ్య, గౌరవ అధ్యక్షుడిగా సుబ్బరాయుడు, ప్రధాన కార్యదర్శిగా కృష్ణయ్య, కోశాధికారిగా సుగురు శివన్న ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా సుగురు శివుడు, హుస్సేనయ్య, శ్రీనివాసులు, రాము, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పరుశరాముడు, అసోసియేట్ ప్రెసిడెంట్‌గా నరసింహుడు, గౌరవ సలహాదారులుగా రాముడు, పుల్లయ్యలను ఎన్నుకున్నారు.

## శ్రీశైలం ప్రాజెక్టు లో పనిచేసిన ఉద్యోగులు 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పెన్షనర్స్ డే ఘనంగా నిర్వహించుకున్నారు



**శ్రీశైలం డిసెంబర్ 18 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైలం ప్రాజెక్టు లో రిటైర్డ్ ఉద్యోగులు 75 శ్రీశైలం అఖండ భూమి న్యూస్ డిసెంబర్ 18సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వారి కార్యాలయంలో పెన్సనర్సు డే కోటేశ్వరరావు అసోషియేట్ ప్రెసిడెంట్ కె.తిప్పి రెడ్డి, కార్యదర్శి వై.వెంకటేశ్వర్లు కోశాధికారిఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. 75 సం? ల వయస్సు పడిన సర్వీసు పెన్సనర్లు వారి వారి ధర్మపత్ని లు వారికి ఘనంగా సన్మానం నిర్వహించుకున్నారు తదా అనంతరం సన్మానం ఉద్యోగి కృష్ణయ్యకు , ఉప్పర సత్రం ప్రెసిడెంట్ శ్రీశైలం.వారు అసోషియేషన్ కు వికలాంగులైన పెన్సనర్స్ సమావేశమునకు సహా కుటుంబ సమేతంగా సమేతంగా హాజరు ఐ ఫ్రెండ్స్ అన్నలకు ఆయన సహాయంగా వీల్ చైర్ ను విరాళంగా ప్రకటించారు మరియు కొందరు సభ్యులు పెన్సనర్సు డే సందర్భంగా విరాళాలు ప్రకటించారు సిపి . మద్దిలేటి, వైస్ ప్రెసిడెంట్ వందన సమర్పణతో సమావేశం ముగించి అనంతరం పెన్షనర్ల సమావేశానికి హాజరైన ప్రతి ఒక్కరికి అన్న సంతర్పణ ఏర్పాట్లు చేయడం జరిగింది

# సిటీ లో మహిళలకు రక్షణ ఏది? పోలీస్ వ్యవస్థ అసలు ఉందా!

మొన్న ప్రభుత్వ ఆసుపత్రిలో ఒక బాలింత ప్రాణాలు తీసిన ప్రభుత్వ వైద్య సిబ్బంది..

నిన్న ఒక మైనర్ బాలిక పైన అత్యాచారం ....

అంతకుమునుపు తండ్రి కొడుకుల మీద బ్లేడ్ బ్యాచ్ హత్యాయత్నం...

ఇలా సిటీ లో రోజుకొక అసాంఘిక ఘటనలు....

రేపు మంత్రి లోకేష్ వచ్చేది దేని కోసం?

ప్రజల సంక్షేమం, మహిళలకు బాలికలకు రక్షణ ఏది?

పాలనా వ్యవస్త నిర్వీర్యం చేసిన కూటమి ప్రభుత్వం...

వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ సిటీ మహిళా విభాగం పాత్రికేయుల సమావేశం....







**రాజమహేంద్రవరం డిసెంబర్ 18 (అఖండ భూమి న్యూస్):** కూటమి ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు పూర్తి అవుతుంది పాలనా వ్యవస్థ అస్తవ్యస్తం ప్రజల మహిళల ప్రాణ మాన రక్షణ కరువు రోజుకో ఘటన వారంలో రెండు ఘటనలు ఒకటి ప్రభుత్వ ఆసుపత్రిలో 20 సంవత్సరాల బాలింత వైద్యుల నిర్లక్ష్యం వలన ప్రాణం కోల్పోతే నిన్న బీసీ హాస్టల్ మైనర్ బాలికపై అత్యాచారం నిన్నటి ఘటనలో అసలు ప్రభుత్వ బీసీ బాలికల హాస్టల్ నుండి ఆ బాలిక బయటకు ఎలా వెళ్లింది వార్డెన్ మరియు సిబ్బంది ఏమి చేస్తునట్టు! అసలు ప్రభుత్వ ఉద్యోగులు తమ విధులను నిర్వర్తిస్తున్నారా లేక నిద్రపోతున్నారా! రాజమండ్రి సిటీ లో శాంతి భద్రత లు అసలు ఉన్నాయా! లేక యంత్రాంగం చోద్యం చూస్తున్నారా? మహిళల భద్రత కరువయ్యింది ఈ కూటమి ప్రభుత్వ పాలనలో! ప్రతీ రోజూ పేపర్లలో ఏదో ఒక వార్త చైన్ స్నాచింగ్, కిడ్నాప్, మానభంగాలు, హత్యలు ఇది పూర్తిగా ప్రభుత్వ వైఫల్యమే కారణం.. మంత్రి లోకేష్ పర్యటన రేపు రాజమండ్రి సిటీ లో ఉండట దేనికి వస్తున్నట్టు ఇక్కడ రాక్షస పాలన చూడటానికా! అసమర్థ శాసనసభ్యుని పరిపాలన చూడటానికా! మందు మాఫియా, ఇసుక మాఫియా, సెటిల్మెంట్లు, బ్లేడ్ బ్యాచ్లు, గంజాయి బ్యాచ్లు, అసలు పట్టించుకునే నాధుడు లేడు! ప్రశ్నిస్తే కేసులు, అడిగితే అరెస్టులు, నిరంకుశ పరిపాలన అసలు సిటీ శాసన సభ్యుడు పరిపాలన కోసం ఎంత చెప్పినా తక్కువే !! ఈ కార్యక్రమంలో సిటీ పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు శ్రీమతి పోలు విజయలక్ష్మి, రాష్ట్ర ప్రచార విభాగం కార్యదర్శి వట్టికుటి కృష్ణ వేణి, మాజీ గాండ్ల తెలికుల కార్పొరేషన్ చైర్మన్ సంకీస భవానీ ప్రియ, వైయస్ జగన్మోహన్ రెడ్డి గారి స్టార్ కంపెనీరూ వాలంటరీవింగ్ అధ్యక్షురాలు అనంత లక్ష్మి, కోర్నని అను, మాజీ కార్పొరేటర్ కాటం ప్రియాంక, కుమారి, విజయ కుమారి పాల్గొన్నారు.

# క్రిస్మస్ వేడుకల్లో పేదలకు అండగా నిలిచిన కంబాల శ్రీనివాసరావు




**గోకవరం, డిసెంబర్ 18 (అఖండ భూమి న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం పరిధిలో దళితులు, పేదల సంక్షేమమే తన జీవిత లక్ష్యమని, వారికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని భారతీయ జనతా పార్టీ నాయకుడు కంబాల శ్రీనివాసరావు స్పష్టం చేశారు. క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని బీజేపీ దళిత యువత ఆధ్వర్యంలో గోకవరం మండలం సంజీవ్ నగర్ కాలనీలో ఘనంగా నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా తొలుత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. అనంతరం కాలనీ ప్రజలు బాణసంచా కాల్పులతో, అడుగడుగునా పూలు జల్లుతూ కంబాల శ్రీనివాసరావుకు ఘన స్వాగతం పలికారు. మహిళలు హారతులు పట్టగా, నాయకులు శాలువాలు కప్పి పూలమాలలతో సత్కరించారు. క్రిస్మస్ వేడుకలలో భాగంగా గర్భిణీ మహిళలకు సీమంతాలు నిర్వహించగా, అనంతరం 600 మంది క్రైస్తవ మహిళలకు ఉచితంగా పట్టు చీరలను కంబాల శ్రీనివాసరావు పంపిణీ చేశారు. ఈ సేవా కార్యక్రమం కాలనీ ప్రజల్లో విశేష ఆదరణ పొందింది. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ, కులమతాలకు, రాజకీయాలకు అతీతంగా దళితులు, పేదలకు నిరంతరం సేవ చేయడమే తన సంకల్పమని తెలిపారు. "ముందుగా మనమందరం మనుషులమే, ఆ తర్వాతే కులాలు, మతాలు. అందరం అన్నదమ్ముల్లా కలిసి జీవించాలి" అని పిలుపునిచ్చారు. తాను చేపడుతున్న సేవా కార్యక్రమాలు ప్రధానంగా దళితులు, పేదల సంక్షేమానికే అంకితమని వివరించారు. భారతీయ జనతా పార్టీ అంటే కేవలం ఒక మతానికి చెందిన పార్టీ కాదని, దేశంలోని అన్ని వర్గాలు, అన్ని మతాలు, అన్ని కులాలకు చెందిన భారతీయుల పార్టీ అని ఆయన పేర్కొన్నారు. తన దృష్టిలో అందరూ సమానమేనని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు వరసాల ప్రసాద్, దాసరి ధర్మరాజు, బత్తుల నానాజీ, పెద్దాడ వెంకన్న దొర, కరిబండి వెంకటేశ్వరరావు, కంబాల యువసేన అధ్యక్షుడు ఉంగరాల మణిరత్నం, దేశాల నరేష్, నాగ రమేష్, వీరాంజలి, ఆనం చల్లారావు, కర్రి మణికంఠ, తాటికొండ సురేష్, విజ్జు రాజు, మండే గౌతమ్, వేగు చంద్రరావు, మచ్చ మోహన్, అంబటి శ్రీను, నందూరి దుర్గారావు, దార శ్రీను, మందపాటి సతీష్, అభిలాష్, రవి, పిల్లి హర్ష, కేబుల్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్ వారి సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



టిడిపి ఇన్చార్జ్ గూడూరు ఎరిక్షన్ బాబు విద్యార్థులను ప్రోత్సహించారు





**పుల్లల చెరువు డిసెంబర్ 18 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం నియోజకవర్గం పుల్లలచెరువు మండల పట్టణంలో అసంపూర్తిగా ఉన్న శక్తి భవనం, కస్తూర్బా గాంధీ బాలికల జూనియర్ కళాశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వసతి గృహాలను యర్రగొండపాలెం టీడీపీ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ హాస్టల్‌లలోని వసతులు, మౌలిక సదుపాయాలను సమీక్షిస్తూ, విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు అందేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని, పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేసి భవనాలను ప్రారంభించాలని అధికారులకు సూచించారు.అలాగే విద్యార్థులతో మాట్లాడి మౌలిక సదుపాయాల గురించి తెలుసుకున్నారు. చదివే లక్ష్యంగా ఉంచుకొని చదవాలని విద్యార్థులకి సూచించారు. పిల్లల చదువు కేజీబీవీ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో నాణ్యమైన విద్యనందిస్తున్నారని, నాణ్యతమైన భోజనాన్ని, నాణ్యమైన స్నాక్స్ ,గుడ్డు రాగి జావా, బూస్ట్ పాలు, చిక్కీలు, ఇవన్నీ క్రమం తప్పకుండా విద్యార్థులకి అందించాలని ప్రధానం ఉపాధ్యాయులకు సూచించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినాక విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రైవేట్ స్కూల్లో లాగా విద్యార్థుల సదుపాయాలన్నీ ప్రభుత్వ పాఠశాలలకు కూడా అందించాలని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చేసిన అభివృద్ధి పేద విద్యార్థులకు కూడా నాణ్యమైన విద్యను అందించాలని విద్యార్థులకు నోట్ బుక్స్, మంచి యూనిఫామ్, బెల్ట్, టై, షూస్, బ్యాగులు, ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు ఉచితంగా అందించారు. ఇలాంటివి సౌకర్యాలు లేక పేద ప్రజలకి విద్య అందటం లేదన్న భావంతో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పేద విద్యార్థులకు కూడా ఇలాంటి సౌకర్యాలు అందాలని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అందించడం జరుగుతుంది . క్రమశిక్షణ పద్ధతిలో ఉన్నత పాఠశాలలో చదువుకొని పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో పుల్లలచెరువు కేజీబీవీ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ప్రిన్సిపల్ లీల్లీ ప్రకాష్ వాణి , ఉపాధ్యాయులు,విద్యార్థులు సంబంధిత అధికారులు, టీడీపీ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్నికల ముందు ఒక మాట ఎన్నికల తర్వాత ఒక బాట.

ఇది చంద్రబాబుకు వెన్నతో పెట్టిన విద్య

మెడికల్ కళాశాలలో పిపిపి రద్దు చేసే వరకు సీపీఐ ఉద్యమం ఆగదు

అప్పులు ప్రజలకా? సంపద కార్పొరేట్ వ్యక్తులకా

మెడికల్ కళాశాలలో ప్రైవేటీకరణ వ్యతిరేకిస్తూ కాకినాడలో

సీపీఐ ధర్నా




**తూర్పుగోదావరి జిల్లా డిసెంబర్ 18 (అఖండ భూమి న్యూస్):** ఎన్నికల ముందు చంద్రబాబు, లోకేష్ బాబు మెడికల్ కాలేజీ సీట్లు పై అనేక మాటలు చెప్పారని జగన్ మెడికల్ సీట్లు అమ్ముకుంటున్నారని లోకేష్ బాబు ఆరోపించారని నేడు అధికారం లోకి రాగానే మొత్తం మెడికల్ కాలేజీలు ను అమ్మి వేస్తున్నారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తాటిపాక మధు విమర్శించారు గురువారం మధ్యాహ్నం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి వద్ద మెడికల్ కళాశాల ల ప్రవేటు కరణ ను నిరసిస్తూ సీపీఐ కాకినాడ జిల్లా సమితి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు ఈ ధర్నాను ఉద్దేశించి తాటిపాక మధు మాట్లాడుతూ రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటుచేసే మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ యత్నాలను రాష్ట్ర ప్రభుత్వం విరమించుకోవాలని ప్రభుత్వ వైద్య విద్య కళాశాలలను పబ్లిక్-ప్రైవేట్ పార్టనర్షిప్ (పిపిపి) విధానంలో ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెం: 590 తక్షణమే ఉపసంహరించుకోవాలని కోరారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని మెడికల్ కళాశాలలు మార్కాపురం, మదనపల్లి, ఆదోని, పులివెందుల, పెనుగొండ, పాలకొల్లు, అమలాపురం, నర్సీపట్నం, బాపట్ల, పార్వతీపురం ప్రాంతాలలోని 10 నూతన ప్రభుత్వ వైద్య కళాశాలలను పబ్లిక్-ప్రైవేట్ పార్టనర్షిప్ (పిపిపి) విధానంలో రాష్ట్రంలో విద్య, వైద్య రంగాలను ప్రైవేటీకరణ ఆపాలి వైద్య విద్య కళాశాలలను పిపిపి విధానంలో ఏర్పాటు చేయడం ద్వారా రూ.3,700 కోట్ల అభివృద్ధి ఖర్చు, ఏటా రూ.500 కోట్ల నిర్వహణావ్యయం ఆదా అవుతుందంటూ ప్రభుత్వం చెబుతున్నప్పటికీ వాస్తవానికి ఈ విధానం దీర్ఘకాలికంగా రాష్ట్రానికి నష్టం కలిగిస్తుంది. సుమారు 60 ఏళ్లపాటు ప్రభుత్వ భూమి,వనరులు ప్రైవేటు సంస్థల చేతుల్లోకి వెళ్లి, వారికి ఆదాయవనరులుగా మారతాయి. వైద్య విద్య పూర్తిగా వ్యాపారపరమవుతుంది. మేనేజ్మెంట్ కోటా ద్వారా ఇచ్చే 25% సీట్లు (375) ఒక్కో సీటుకు దాదాపు రూ.50 నుండి 60 లక్షల వరకు వసూలు చేసే అవకాశం ఉంది. ఈ అధిక ఫీజు కారణంగా పేద, సామాన్య, మధ్యతరగతి విద్యార్థులు వైద్య విద్యకు పూర్తిగా దూరమవుతారు. ప్రైవేటు సంస్థల లాభాపేక్ష వల్ల వైద్య సేవల్లో నాణ్యత తగ్గడంతోపాటు, పేదవారికి ఉచిత వైద్య సేవలు అందని ద్రాక్షగా మారతాయి. పిపిపి విధానం కారణంగా రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బిసి, ఈడబ్ల్యు ఎస్ వర్గాలు సుమారు 55% వైద్య విద్య సీట్లను కోల్పోవడమే కాకుండా రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బిసి వర్గాలకు చెందిన నిరుద్యోగ యువతకు రిజర్వేషన్ వర్తించేటువంటి 3,675 ప్రభుత్వ ఉద్యోగాలను కోల్పోయే పరిస్థితి ఎదురవుతుంది.నాబార్డ్ నిధులను వినియోగించి నిర్మించే వైద్య విద్య కళాశాలలను పిపిపి విధానంలో కార్పొరేట్ శక్తులకు లాభం చేకూర్చే విధంగా కట్టబెట్టడంనీ ఉపసంహరించుకోవాలి. విద్య, వైద్యం అనేవి ప్రభుత్వ ఆధీనంలో కొనసాగితేనే ప్రజలకు మేలు జరుగుతుంది, పేదల ఆరోగ్య సంరక్షణపట్ల ప్రభుత్వం బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరుతున్నాం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ఇప్పటికైనా స్పందించి తక్షణమే జీవో నెం. 590 రద్దు చేయాలి. ప్రభుత్వ మెడికల్ కళాశాలలను పబ్లిక్-ప్రైవేట్-పార్టనర్షిప్ పేరుతో కార్పొరేట్ శక్తులకు అప్పనంగా అప్పగించే ప్రక్రియను రద్దు చేయాలి. రాష్ట్రంలోని పేద, సామాన్య, మధ్యతరగతి వర్గాల విద్యార్థులకు మేలుచేకూర్చేలా 10 నూతన మెడికల్ కాలేజీలను పూర్తిగా ప్రభుత్వ ఆధీనంలోనే నిర్మించి, నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమ%శీ% లో సీపీఐ జిల్లా కార్యదర్శి కె బోడకొండ, సహాయ కార్యదర్శి తోకల ప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు సాక రామకృష్ణ , ఏఐటీయూసీ నాయకులు రామయ్య, అనిల్, మధు కాట్ రాజు, కిషోర్ శ్రీను ఆనందరావు మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు పద్మ అక్క, ఏఐవైఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి వై బాబీ, జిల్లా సమితి సభ్యులు పీఎస్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైల దేవస్థానంలో సాంస్కృతిక కార్యక్రమాలు






**శ్రీశైలం డిసెంబర్ 18 (అఖండ భూమి న్యూస్):** దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా అక్షయ సోషల్ కల్చరర్ అసోసియేషన్, హైదరాబాద్ వారిచే సంప్రదాయ నృత్య ప్రదర్శన ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ సంప్రదాయ నృత్య ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమములో మహాగణపతిం, శంభో...శివశంభో, శివతాండవం, భో...శంభో, శివస్తుతి తదితర గీతాలకు అక్షయ, మోక్షిత, శ్రావణి తదితరులు నృత్యప్రదర్శన చేయనున్నారు. కాగా ఈ నిత్య కళారాధనలో ఆయా రోజులలో హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాధన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.

## పౌర సరఫరాల శాఖ ఎం ఎల్ ఎస్ పాయింట్ గోదామును ఆకస్మికంగా తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్







**కర్నూలు, డిసెంబర్ 18 (అఖండ భూమి న్యూస్):** జిల్లాలో ప్రజలకు సరఫరా అవుతున్న నిత్యావసర వస్తువుల నిల్వలు సక్రమంగా ఉండేలా అధికారులు క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ చేయాలని జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ పేర్కొన్నారు.. గురువారం కర్నూలు నగరంలోని చాణిక్యపురి కాలనీలోని పౌరసరఫరాల ఎం ఎల్ ఎస్ పాయింట్ గోదామును జాయింట్ కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ స్టాక్ రిజిస్టర్లు, నిల్వల లెక్కలను క్షుణ్ణంగా పరిశీలించారు. గోదాములో నిల్వ ఉన్న ధాన్యం/నిత్యావసర సరుకుల భద్రత, నాణ్యత, నిల్వ విధానాలపై గోడౌన్ ఇన్‌చార్జితో చర్చించారు. గోడౌన్ ఆవరణ పరిశుభ్రత, శానిటేషన్ పరిస్థితులు మరింత మెరుగుపరచాల్సిన అవసరం ఉందని సూచించారు. గోదాములోని చిన్న చిన్న మరమ్మతులు తక్షణమే చేపట్టాలని సూచించారు.. అదేవిధంగా స్టాక్ రిజిస్టర్లు రోజువారీగా అప్డేట్ చేయాలని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం సరుకుల నిల్వలు, పంపిణీ పూర్తిగా పారదర్శకంగా ఉండాలని సూచించారు. ఎటువంటి లోపాలు, వ్యత్యాసాలు తలెత్తకుండా బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని గోడౌన్ సిబ్బందికి ఆదేశించారు. కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖ అసిస్టెంట్ మేనేజర్ నాగమణి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ పల్లకీలు మోయడం ఆపండి.. రాజ్యాధికారమే లక్ష్యంగా కదలండి!

గ్రామీణ వైద్యులపై నిర్లక్ష్యం ఇక సాగదు.

ఎన్నికల హామీలు ఇచ్చి మోసం చేస్తున్న నాయకులకు బుద్ధి చెప్పాలి.

గ్రామీణ వైద్యుల జాతీయ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు కొండిశెట్టి సురేష్ బాబు ధ్వజం.



**విజయవాడ డిసెంబర్ 18 (అఖండ భూమి న్యూస్) :** తరతరాలుగా ప్రజలకు ప్రాథమిక చికిత్స అందిస్తూ, ప్రాణదాతలుగా నిలుస్తున్న గ్రామీణ వైద్యులు (ఆర్ఎంపీ/పిఎంపి) కేవలం రాజకీయ నాయకులను పల్లకీల్లో మోసే బానిసలుగా మిగిలిపోవద్దని, అధికారం దిశగా అడుగులు వేయాలని గ్రామీణ వైద్యుల జాతీయ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు కొండిశెట్టి సురేష్ బాబు పిలుపునిచ్చారు. గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ, గ్రామీణ వైద్యుల దుస్థితిపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.

**మోసపూరిత రాజకీయాలకు చరమగీతం పాడాలి:** "ఎన్నికల సమయంలో గ్రామీణ వైద్యుల ఓట్ల కోసం అబద్ధపు హామీలు ఇచ్చి, గెలిచిన తర్వాత కనీసం అపాయింట్‌మెంట్ కూడా ఇవ్వని నాయకుల వల్ల మనకు ఎలాంటి ఉపయోగం లేదు. అభివృద్ధి చెందుతున్న దేశంలో ఇంకా మనం అడుక్కునే పరిస్థితిలో ఉండటం మనందరికీ అవమానకరం. మనం పెట్టుకున్న సభలకు రాజకీయ నాయకులను ముఖ్య అతిథులుగా పిలిచి, వారి నుంచి కేవలం హామీలు వినడమేనా మన పని? ఒక్కసారి వెనక్కి తిరిగి ఆలోచించుకోండి" అని సురేష్ బాబు మిత్రులను కోరారు.

**లక్ష్యం - శాశ్వత పరిష్కారం:** తన పోరాటం వ్యక్తిగత స్వార్థం కోసం కాదని, రాబోయే తరాల భవిష్యత్తు కోసం, గ్రామీణ వైద్యుల సమస్యల శాశ్వత పరిష్కారం కోసమేనని ఆయన స్పష్టం చేశారు. పేదలకు ఉచిత విద్య, వైద్యం అందాలనే ఆశయంతోనే ఈ యుద్ధం మొదలుపెట్టానని, గెలుపైనా ఓటమైనా సిద్ధమని ప్రకటించారు.

**రాజ్యాంగబద్ధంగానే మా ప్రస్థానం:** తమ అసోసియేషన్ లేదా ఫెడరేషన్ కార్యకలాపాలపై వస్తున్న విమర్శలను ఆయన తోసిపుచ్చారు. "నేను చేస్తున్న ప్రతి పని రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి, రాజ్యాంగబద్ధంగా, చట్టప్రకారం చేస్తున్నాను. నా రాజీనామా కోరే హక్కు ఎవరికీ లేదు. పల్లకీలు మోయడం అలవాటైన వారికి నా మాటలు చేదుగా ఉండవచ్చు, కానీ మార్పు కోసం యుద్ధం తప్పదు" అని ఆయన హెచ్చరించారు. గ్రామీణ వైద్యులందరూ ఏకమై, తమ ఆత్మగౌరవాన్ని కాపాడుకోవాలని, హక్కుల సాధన కోసం రాజకీయ శక్తిగా ఎదగాలని కొండిశెట్టి సురేష్ బాబు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

## మిషన్ శక్తి అవేర్నెస్ ప్రోగ్రాం

శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ సుభద్ర దేవి





**కర్నూలు డిసెంబర్ 18 (అఖండ భూమి న్యూస్) :** కర్నూల్ నగరంలోని ఎన్ ఏపీ క్యాంప్ నందు మహిళా శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ ఆధ్వర్యంలో మిషన్ శక్తి అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ సుభద్ర దేవి మాట్లాడుతూ విద్యార్థులు స్కూలుకు వచ్చే టైంలో కానీ ఎవరైనా అరేంజ్మెంట్ చేసిన వన్ స్టాప్ సెంటర్ సర్వీస్ హెల్ప్ లైన్ నెంబర్ కి ఫిర్యాదు చేయవచ్చని పలు సూచనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ వెంకట్ రెడ్డి , ఏఎస్ఐ లలిత, పారా మెడికల్ రేష్మ తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన రెండు రోజుల 5వ కలెక్టర్ల కాన్ఫరెన్స్






**డిసెంబర్ 18 (అఖండ భూమి న్యూస్):** రెండు రోజుల పాటు జరిగిన కలెక్టర్ల కాన్ఫరెన్సులో వివిధ అంశాలపై అర్థవంతమైన చర్చలు. స్పీడ్ ఆఫ్ డెవలిరింగ్ గవర్నెన్స్ విధానానికి శ్రీకారం చుట్టిన ప్రభుత్వం. నెంబర్లు నమ్మను... ఆకస్మిక తనిఖీలకు వెళ్తానని కలెక్టర్ల కాన్ఫరెన్సులో స్పష్టం చేసిన చంద్రబాబు. ప్రజల సంతృప్తే అధికారుల పనితీరుకు కొలమానమన్న ముఖ్యమంత్రి. ఏప్రిల్ నుంచి సంక్షేమ క్యాలెండర్ అమలు చేయాలని నిర్ణయం. కేంద్ర నిధులను ఖర్చు చేయడంతోపాటు... అదనంగా రూ. 5 వేల కోట్లు రాబట్టేలా ఫోకస్ చేయాలని సీఎం సూచన. ఉత్తమ పద్దతులు అవలంభించిన ఆరు జిల్లాల కలెక్టర్లతో తొలి సారిగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్. ఆరు ఉత్తమ పద్దతులను రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయాలని ఆదేశం. 22ఏ భూముల పరిష్కారానికి టార్గెట్ పెట్టుకుని పని చేయాలని కలెక్టర్లకు ఆదేశం. 22ఏ భూములను అడ్డం పెట్టుకుని వివాదాలు సృష్టించే వాళ్లపై పీడీ యాక్ట్ పెట్టాలని సీఎం స్పష్టీకరణ. ఏపీఐఐసీకి చెందిన 82 వేల ఎకరాల భూములకు 22ఏ నుంచి విముక్తి కలిగించేలా చర్యలు తీసుకోవాలన్న సీఎం చంద్రబాబు. విశాఖ పరిసర ప్రాంతాల్లోని కొంత మంది రాజకీయ నేతలు భూవివాదాల్లో జోక్యం చేసుకుంటున్నారని సీఎం దృష్టికి తెచ్చిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్. భూ వివాదాల్లో రాజకీయ జోక్యాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించవద్దని జిలా కలెక్టర్లు, ఎస్పీలకు సీఎం ఆదేశం. పట్టాదారు పాస్ పుస్తకాలు, రిజిస్ట్రేషన్ల డాక్యుమెంట్లను ఇకపై కొరియర్ ద్వారానే యాజమానులకు చేర్చాలని ముఖ్యమంత్రి ఆదేశం. ఉగాది నాటికి ఫ్యామిలీ కార్డ్ జారీ, పాపులేషన్ మేనేజ్మెంట్ పాలసీ. జీరో సూసైడ్స్ లక్ష్యంగా రైతులు, విద్యార్థులు, ఒత్తిడిలో ఉన్న కుటుంబాలకు కౌన్సిలింగ్ ఇప్పించాలని సూచన. ఈ నెల 28వ తేదీ నుంచి అన్ని పాఠశాలల్లో ముస్తాబు కార్యక్రమం అమలు చేయాలని సీఎం ఆదేశం. రాష్ట్రంలో కాంట్రాక్ట్ పనులు చేస్తూ... ఇతర రాష్ట్రాల నుంచి పెట్రోల్, డిజీల్ సహా ఇతర పరికరాలను కొనుగోలు చేయకుండా చూసేలా చర్యలు తీసుకోవాలని స్పష్టీకరణ. ఈ మేరకు అన్ని ప్రభుత్వ శాఖలు అత్యవసరంగా గైడ్ లైన్స్ ఇవ్వాలని ఆదేశించిన చంద్రబాబు. శాంతి భద్రతల సమీక్షలో సీఎం చంద్రబాబు సంచలన ఆదేశాలు. నోటోరియస్ రౌడీలను రాష్ట్ర బహిష్కరణ చేయాలని పోలీస్ శాఖకు ఆదేశం. అసంబద్ధంగా చలానాలు వేసి ప్రజలను ఇబ్బందులు పెట్టొద్దని పోలీసులకు సీఎం సూచన. సోషల్ మీడియాలో జరిగే ఫేక్ ప్రచారాలు, వ్యక్తిత్వ హననాలపై చర్యలు తీసుకోవాలన్న ముఖ్యమంత్రి. ఈ మేరకు మంత్రివర్గ ఉప సంఘంతోపాటు... పోలీసులు, నిపుణులతో కూడిన బృందం ఏర్పాటు చేయాలని సూచన. కన్విక్షన్ రేటు పెరగాలి... క్రైమ్ రేటు తగ్గాలని చంద్రబాబు సూచన. తీర భద్రతకు తక్షణం బోట్లు కొనుగోలు చేయాలని ఆదేశం. వచ్చే సమావేశం నాటికి జిల్లాలోని టాప్-3 నేరాలను ఏ విధంగా కట్టడి చేశారనే అంశంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వాలన్న ముఖ్యమంత్రి. ముఖ్యమంత్రికి బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ద ఇయర్ అవార్డును ఎకనమిక్ టైమ్స్ ప్రకటించడంపై అభినందనలు తెలిపిన కలెక్టర్లు, హెచ్ఓడీలు, మంత్రులు

# అధికారులకు నాయకులకు మధ్య చిచ్చు పెడుతున్న నకిలీ యూట్యూబర్

నకిలీ యూట్యూబర్ పై చర్యలు తీసుకోండి : మండల ప్రజలు

వెల్దుర్తి మండలానికి చెడ్డ పేరు తేస్తున్నారని

ఆగ్రహం వ్యక్తం చేస్తున్న మండల ప్రజలు

గతంలో అప్పులో ఊబిలో చిక్కుకొని ఐపికి సిద్ధంగా ఉన్న యూట్యూబర్

అనంతరం విలేకరి అవతారం ఎత్తిన యూట్యూబర్

బ్లాక్మెయిలింగ్ తందాకు పాల్పడుతున్న యూట్యూబర్




**వెల్దుర్తి డిసెంబర్ 18 (అఖండ భూమి న్యూస్) :** వెల్దుర్తి మండలంలోని అధికారులకు మరియు రాజకీయ నాయకుల మధ్య నకిలీ యూట్యూబర్లు చిచ్చు పెడుతూ పైశాచిక ఆనందం పొందుతున్నారు. మండలంలో పని చేస్తున్న అధికారులకు మంచి పేరు ఉంది. అధికారులకు ప్రతి నెల మామూలు ఇవ్వాల్సిందేనని హుకుం జారీ చేశారు. అలాగే మేము చెప్పిన వారికే సీటు కేటాయించాలని అడగడంతో అధికారులు మాత్రం మామూలు ఇచ్చేది లేదని, సీటు కేటాయించడం వీలు కాదని ఖారాకండిగా చెప్పేశారు. అప్పటినుండి అధికారుల మీద కక్ష పెట్టుకొని ఎలాగైనా మండలంలో అధికారులకు చెడ్డ పేరు తేవాలని వారిపై బురద చల్లాలని కంకణం కట్టుకొన్న నకలి యూట్యూబర్ అధికారులు ఎప్పుడు వస్తున్నారో ...ఎప్పుడు బయటకు పోతున్నారో తెలుసుకుంటూ... వారిని భయపెడుతూ పైశాచిగా ఆనందం పొందుతున్నారు. గతంలో ఇదే అధికారులు యూట్యూబర్లలో ప్రతి కార్యక్రమంలో పాల్గొనే విధంగా వాళ్లకి సమాచారం ఇస్తూ ... వాళ్లని ఈ అధికారులే ప్రోత్సహించారు. ప్రతి కార్యక్రమంలో మండల అధికారులు పత్రికా విలేకరుల కన్నా ముందు యూట్యూబర్లకు కార్యక్రమం యొక్క సమాచారం అందజేస్తూ వచ్చారు. పత్రిక విలేకరులు అధికారులను ప్రశ్నించగా యూట్యూబర్లు వీడియోలు తీసి పది నిమిషాల్లో వీడియోలు అందజేస్తున్నారని మీ పత్రిక న్యూస్ మరుసటి రోజు వస్తుంది కాబట్టి మాకు ఐదు నిమిషాల్లో వీడియో పెడుతున్నారని సమాధానం ఇచ్చారు. ఇప్పుడు అదే అధికారులు యూట్యూబర్ జిల్లా ఉన్నతాధికారులకు కంప్లైంట్ ఇస్తున్నారు. గతంలో ఈ యూట్యూబర్లపై ఎన్నో కంప్లైంట్లు ఉన్న పోలీసులు చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు అంటున్నారు. అలాగే పత్రిక సీనియర్ విలేకరులు వారిని వెంటబెట్టుకొని ప్రతి కార్యక్రమంలో పాల్గొని ఎక్కడెక్కడ ముడుపులు అందుతాయో అన్ని యూట్యూబ్ లకు తెలియజేసి... వాళ్లకు సపోర్ట్ చేస్తూ వచ్చారు. ఆ యూట్యూబర్ పై బియ్యం వ్యాపారులు పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ ఇచ్చిన సమాచారం తెలుసుకున్న సీనియర్ విలేకరులే యూట్యూబర్ ను కాపాడుతూ వచ్చారు.. గతంలో అఖండ భూమి పత్రికలో యూట్యూబర్ ల గురించి ఎన్నిసార్లు వార్త రాసిన చర్యలు తీసుకోవడానికి వెనకడుగు వేస్తున్న పోలీసు అధికారులు.. మందలించి పంపిస్తున్నారు గాని చర్యలు శూన్యమని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు. ఐదు నిమిషాల్లో వీడియో వస్తుందని సంతోషపడ్డ మండలాధికారులు ఇప్పటికైనా మేల్కొని యూట్యూబర్ల మోజులో పడకుండా జాగ్రత్త పడడం మంచిది... అలాగే మండలానికి చెందిన సీనియర్ టిడిపి నాయకులను మచ్చిక చేసుకొని ప్రతి కార్యక్రమంలో ఆయనతోపాటు వెంట తిరుగుతూ వీడియోలు తీసి అప్లోడ్ చేసి గ్రూపుల్లో పెడుతూ మచ్చిక చేసుకున్నాడు .. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు తాను కూడా వైకాపా చెందిన వాడినని చెబుతూ .... వాళ్ల దగ్గర ముడుపులు అందుకున్న ఘనుడు ఈ యూట్యూబర్... మళ్లీ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడంతో ప్లేటు ఫిరాయించి తాను తెలుగుదేశం మనిషిని చెప్పుకుంటూ మళ్లీ వాళ్ల దగ్గర డబ్బులు దండుకుంటున్నాడు.. కానీ ఆ మండల నాయకులకు వైకాపా నుండి వచ్చిన రెబల్ యూట్యూబర్ అని తెలుసుకోలేకపోయారు. మండలంలో జరిగే ప్రతి విషయాలలో పాల్గొంటూ నెగిటివ్ విషయాలను వైకాపా నాయకులకు అందజేస్తున్నాడు. అలాగే వెల్దుర్తి టిడిపి మండల నాయకుల ప్రతిష్టను భంగం చేసే దిశలో వైకాపా యూట్యూబర్ ఉన్నాడని మొన్న జరిగిన సంఘటననే ఒక ఉదాహరణ.... మండల నాయకుల ప్రతిష్టను దెబ్బతీస్తూ అధికారుల మధ్య మండల నాయకుల మధ్య చిచ్చు పెడుతూ టిడిపి ప్రతిష్టను దెబ్బతీస్తున్నాడు. కాబట్టి ఇప్పుడే మండల నాయకులు మేల్కొని జాగ్రత్త పడాలి.. గతంలో బియ్యం వ్యాపారస్తులను భయపెడుతూ తనకు పోలీసు అధికారులు మండల అధికారులు తెలుసునని మీకు ఎవరైనా పట్టుకుంటే వెంటనే విడిపిస్తామని డబ్బులు తీసుకున్నారు..అలా బియ్యం వ్యాపారస్తులను భయపెడుతూ డబ్బులు దండుకుంటూ వచ్చారు యూట్యూబర్.. మరికొంతమంది బియ్యం వ్యాపారస్తులను పెద్ద ఛానల్ పేరు చెప్పి భయపెట్టడంతో వారు ఏకంగా పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ ఇచ్చారు. అలాగే వ్యాపారస్తులు ప్రముఖ పెద్ద ఛానల్ కు సమాచారం అందజేశారు. చానల్ ప్రతినిధి వెంటనే పోలీస్ కంప్లైంట్ ఇవ్వడానికి సిద్ధమయ్యారు విషయం తెలుసుకున్న యూట్యూబ్ పత్రిక విలేకరులను వెంటబెట్టుకొని పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ చేయకుండా చేశాడు. వెంటనే కర్నూల్ లో ఉన్న ప్రముఖ ఛానల్ ప్రతినిధిని కలవడానికి ఒక పత్రిక విలేకరులని వెంటబెట్టుకొని ప్రతినిధి వద్దకు వెళ్లి కాళ్లు పట్టుకొని తనను క్షమించాలని కోరారు. మళ్లీ ఎప్పుడు తప్పు చేయనని ప్రతినిధికి చెప్పి కేసు లేకుండా చేసుకున్నాడు. అలా చాలా సంఘటనలు జరిగాయి కానీ చర్యలు మాత్రం శూన్యం. అతనిపై చర్యలు తీసుకోవడానికి అధికారులు ఎందుకు వెనుకడుగు వేస్తున్నారో అర్థం కావడం లేదని ప్రజలు వాపోతున్నారు.. వెల్దుర్తి మండలానికి మంచి పేరు ఉంది..మా మండలానికి చెడ్డ పేరు తెస్తున్న ఒక యూట్యూబర్ ను వెంటనే చర్యలు తీసుకొని జిల్లా బహిష్కరణ చేయాలని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ముస్లింలో ముస్లింలకు గొడవలు పెట్టిన ఘనుడు. ఈ యూట్యూబర్ పై జిల్లా ఉన్నతాధికారులు, జిల్లా ఉన్నత పోలీస్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.

## పి పి పి విధానంతో వైద్య విద్య వ్యాపారమవుతోంది ప్రభుత్వ రంగంలోనే మెడికల్ కాలేజీలు కొనసాగించాలి ... సిపిఐ





**కర్నూలు, డిసెంబర్ 18 (అఖండ భూమి న్యూస్) :** పి పి పి (పబ్లిక్ ప్రైవేట్ పార్ట్నర్‌షిప్) విధానం ద్వారా వైద్య విద్యను వ్యాపారంగా మార్చే ప్రయత్నాలను తక్షణమే నిలిపివేయాలని, ప్రభుత్వ రంగంలోనే మెడికల్ కాలేజీలు కొనసాగించాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సిపిఐ ఆధ్వర్యంలో కర్నూలు కలెక్టరేట్ ఎదుట బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ వెల్దుర్తి మండల కార్యదర్శి కృష్ణ, పట్టణ సహాయ కార్యదర్శి చిన్నమాదులు మాట్లాడుతూ, వైద్య విద్యను పూర్తిగా ప్రభుత్వ నియంత్రణలో ఉంచినప్పుడే పేద, మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన వైద్య విద్య అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు. పి పి పి విధానం వల్ల ఫీజులు పెరిగి, వైద్య విద్య సామాన్యులకు దూరమయ్యే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, ప్రభుత్వ ఆసుపత్రులు, మెడికల్ కాలేజీలను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని, ప్రైవేటీకరణ ద్వారా ప్రజారోగ్య వ్యవస్థ బలహీనపడుతుందని అన్నారు. బోయినపల్లె సిపిఐ నాయకులు రాముడు, నరసాపురం గ్రామ నాయకులు ఆంజనేయులు, సూదేపల్లె నాయకులు మాదన్న రాజు తదితరులు కూడా ధర్నాలో పాల్గొని ప్రభుత్వ నిర్ణయాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు, పి పి పి విధానాన్ని ఉపసంహరించుకొని ప్రభుత్వ రంగంలో మెడికల్ కాలేజీలను కొనసాగించాలని, ప్రజారోగ్యానికి ముప్పుగా మారే విధానాలను తక్షణమే సవరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## సామాన్య భక్తుడే కేంద్రబిందువు..

ఘన మద్దిలేటి స్వామి ముక్కోటి ఏర్పాట్లపై ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి స్పష్టమైన దిశానిర్దేశం





**నంద్యాల జిల్లా, బేతంచెర్ల డిసెంబర్ 18 (అఖండ భూమి న్యూస్) :** బేతంచెర్ల మండలంలోని ఆర్.ఎస్. రంగాపురం గ్రామ శివారులో కొలువైన ప్రసిద్ధ వైష్ణవ పుణ్యక్షేత్రం శ్రీ ఘన మద్దిలేటి స్వామి దేవస్థానంలో నిర్వహించనున్న ముక్కోటి ఏకాదశి మహోత్సవాల ఏర్పాట్లపై అధికారులతో సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి డోన్ నియోజకవర్గ శాసనసభ్యులు కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి హాజరై ఉత్సవాల నిర్వహణపై కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాష్ట్రం నలుమూలల నుండి లక్షలాదిగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో, భక్తులకు ఏ చిన్న అసౌకర్యం కూడా కలగకుండా అన్ని ఏర్పాట్లు అత్యంత పటిష్టంగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఆలయ ప్రాంగణం నుండి పరిసర ప్రాంతాల వరకు భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని, శుద్ధమైన త్రాగునీటి సరఫరా, పరిశుభ్రమైన పారిశుద్ధ్య నిర్వహణ, నిరంతర విద్యుత్ సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ప్రత్యేకంగా విఐపి సంస్కృతికి తావులేకుండా సామాన్య భక్తుడికే ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టమైన హెచ్చరిక జారీ చేస్తూ, ప్రతి భక్తుడు ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో స్వామివారి దర్శనం చేసుకునే విధంగా అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ముక్కోటి ఏకాదశి ఉత్సవాలు ఆధ్యాత్మిక శోభతో పాటు సుసంపన్నంగా, సాఫీగా నిర్వహించబడేలా జిల్లా యంత్రాంగం బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఎమ్మెల్యే సూచించారు. భక్తుల నమ్మకాన్ని నిలబెట్టేలా, దేవాలయ మహోత్సవాలు ఆదర్శవంతంగా నిర్వహించాల్సిన అవసరం ఉందని పేర్కొంటూ, ఘన మద్దిలేటి స్వామి ఆశీస్సులతో ఉత్సవాలు విజయవంతమవుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.